
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-1-2019 శుక్రవారం సంపుటి : 24 సంచిక : 343 పేజీలు :16 వెల : 6.50

'సుప్రీం'లో కోటా బిల్లు

పిల్ వేసిన యూత్ ఫర్ ఈక్విటీ

2లో





వెల్‌కమ్‌గ్యాలరీ శంకుస్థాపన సందర్భంగా అదాని గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

వెల్‌కమ్ గ్యాలరీ

1,690 ఎకరాల్లో అభివృద్ధి

అదాని గ్రూప్ బిగ్ డేటా సెంటర్

అమరావతి,జనవరి10,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి పరిధిలోని లింగాయపల్లె గ్రామ సమీపంలో స్టార్టప్ ఏరియాలో వెల్‌కమ్ గ్యాలరీని గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ సమాచార,కమ్యూనికేషన్ శాఖ మంత్రి ఈశ్వరన్‌లు శంకుస్థాపన చేశారు.అమరావతిలోని 1691ఎకరాలను స్టార్టప్ ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సింగపూర్‌కు చెందిన అసెండాస్-సింగ్ బ్రిడ్జి,సెంట్‌కార్క్ సంస్థల కాన్‌స్టేరియంను రాష్ట్ర ప్రభుత్వం స్విస్ చాలెంజ్ విధానంలో ప్రధాన లబ్దిదారుల ఎంపిక చేసింది. సింగపూర్ సంస్థల కాన్‌స్టేరియం, రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలోని అమరావతి అభివృద్ధి సంస్థ కలసి ఈస్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేయనున్నారు.సింగపూర్,అమరావతి అభివృద్ధి సంస్థలు కలసి సంయుక్త భాగస్వామ్యంలో అభివృద్ధికి రెండు ప్రభుత్వాలు ఒప్పందం కుదుర్చుకున్నారు. స్టార్టప్ ఏరియాలో వెల్‌కమ్ గ్యాలరీ 5ఎకరాల విస్తీర్ణంలో రూ.44కోట్లు వ్యయంతో ఆరు నెలల్లో పూర్తిచేసారు.ఉత్ప్రేరక అభివృద్ధిగా ≫2

నెల్లిమర్ల జూట్‌మిల్లు

లాకౌట్!

అర్థరాత్రి నోటీసు అంటించిన యాజమాన్యం

ఆందోళనలో కార్మికవర్గం



జూట్‌మిల్లు ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు

నెల్లిమర్ల, జనవరి 10 ప్రభాతవార్త : విజయనగరం జిల్లా నెల్లిమర్ల జూట్‌మిల్లుకు యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం అర్థరాత్రి మిల్లు ప్రదానగేటుకు లాకౌట్ నోటీసు అంటించి గేట్లకు తాళం వేసింది. యధావిధిగా సోమవారం ఉదయం 6 గంటలకు మిల్లుకు విధులకు చేరుకున్న ఎ షిఫ్ట్ కార్మికులు ఈ నోటీసుచూసి హతాశులయ్యారు. ఈవిషయం కార్మిక గ్రామంలో దావానలంలా వ్యాపించడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ప్రస్తుతం నెల్లిమర్ల జూట్‌మిల్లులో వెయ్యి మంది పర్మినెంట్ కార్మికులతో పాటు మరో రెండు వేల మంది అప్రంటీస్, బదిలీ కార్మికులు పని చేస్తున్నారు. ≫2

కత్తులు నూరుతున్న

కోడిపుంజులు



బరిలో దింపే ముందు కోడిపుంజు కాలుకు కత్తిని కడుతున్న దృశ్యం (ఫైల్)

సాంప్రదాయం ముసుగులో కోడి పందాలకు ఏర్పాట్లు

పోలీస్ హెచ్చరికలు ఖాతరు చేయని పందాల రాయుళ్లు

లాడ్జిలన్నీ ఫుల్లు...నెల రోజులు ముందే బుకింగ్

'పశ్చిమ'లో చేతులు మారనున్న 100 నుంచి 150 కోట్లు

గజపతి ప్రసాద్/ఏలూరు ప్రతినిధి

తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతికి కోడి పుంజులు కత్తులు నూరుతున్నాయి. పండుగ మూడు రోజులు కోడి పందాలు యధేచ్ఛగా జరిగిపోవడం రివాజుగా వస్తోంది. కోడి పందాలు నిర్వహించకూడదని పోలీసులు హెచ్చరికలు చేయడం...కాదు నిర్వహించి తీరతాం...అంటూ పందాలరాయుళ్లు సవాల్ విసరడం ఆనవాయితీగా మారింది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పెద్ద పండుగ మూడురోజులు కోడిపందాలు జరిగిపోవడం షరా మామూలే. ≫2

అలోక్‌వర్మ ఔట్

సిబిఐ డైరెక్టర్‌ను తొలగించిన హైపర్ కమిటీ

శ్రీవారి కొండకు జగన్

సామాన్య భక్తుడిలా దర్శనం

2లో

సంప్రదాయ దుస్తుల్లో సామాన్యభక్తుడిలా

జగన్ శ్రీవారి దర్శనం



గురువారం సంప్రదాయ దుస్తుల్లో సామాన్యభక్తుల క్యూలైన్ల శ్రీవారిదర్శనానికి వెళుతున్న జగన్

తిరుమల,జనవరి 10(ప్రభాతవార్తప్రతినిధి: సంప్రదాయదుస్తుల్లో సామాన్యభక్తుడిలా వైస్సార్సీపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం రాత్రి కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామాల నడుమ తిరుమలలో జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి,పెంచలయ్యతో పాటు మరికొందరు నాయకులు ఏటిసి వద్ద సర్వదర్శనం కాంప్లెక్స్ నుంచి ప్రవేశించి సామాన్యభక్తుల్లా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు జగన్ గురువారం మధ్యాహ్నం 2.10గంటల ప్రాంతంలో తిరుపతి అలిపిరి నుంచి మెట్లమార్గంలోకాలినడకన పార్టీనాయకులతో,సుమారు వేలాదిమంది కార్యకర్తలతో కాలినడకన గోవిందనామాల నడుమ తిరుమలకు చేరుకున్నారు. నడకమార్గంలో మధ్యమధ్యన భక్తులతో మమేకమై వారిని పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రాత్రి నైవేద్య విరామసమయంలో సామాన్యభక్తుల్లా వైఎస్ జగన్‌కూడా స్వామివారిని దర్శించుకోవడం విశేషం. అనంతరం నేరుగా తిరుమలలోని గోగర్భండ్యామ్‌వద్దవున్న విశాఖశారదాపీఠంకు చేరుకుని అక్కడ పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి ఆశీస్సులందుకున్నారు. దాదాపు నలభైనిమిషాలపైగా మఠంలో స్వామివారితో జగన్ మోహన్‌రెడ్డి ఏకాంతంగా చర్చలు జరిపారు. సుదీర్ఘ ప్రజాసంకల్పయాత్ర తరువాత తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకోవడంతో ఒకింత ఆనందంగా వున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శ్రీవారిని దర్శించుకున్న తరువాత విశాఖ శారదాపీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్రస్వామి ఆశీస్సులందుకుని రాత్రికి తిరుమలలోనే శ్రీకృష్ణ అతిథిగృహంలో బసచేస్తారు. శుక్రవారం ఉదయం 6గంటలకు తిరుమల నుంచి బయటలేరి ఇడుపులపాయ వెళతారు.

'సుప్రీం'లో కోటా బిల్లు

న్యూఢిల్లీ: అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్ బిల్లు సుప్రీంకోర్టుకు చేరింది. జనరల్ కేటగిరిలో పేదలకు రిజర్వేషన్ ఇస్తూ పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయడాన్ని సవాల్ చేస్తూ ఈ పిటిషన్ దాఖలైంది.రిజర్వేషన్లకు ఆర్థిక ప్రమాణాలే ఏకైక ఆధారం కారని, పార్లమెంట్ ఆమోదించిన బిల్లును కొట్టివేయాలంటూ యూత్ ఫర్ ఈక్వలిటీ అనే సంస్థ, కౌషల్ కాంత్ మిశ్రాలు పిల్ పిటిషన్ దాఖలు చేశారు.కేంద్రం ప్రవేశ పెట్టిన అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ బిల్లుకు న్యాయపరమైన అడ్డంకులు తప్పవని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ పిల్ దాఖలవడం విశేషం. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి పదిశాతం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రం తీసుకువచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన విషయం తెలిసిందే. దశాబ్దాలుగా ఉన్న డిమాండ్‌కు తలొగ్గుతూ అగ్రకులాల్లోని పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈనెల 7న ఆమోదం తెలపగా...8న లోక్‌సభ, 9న రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై ఉభయ సభల్లో వాడివేడీ చర్చ జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి సంతకం పెడితే ఈ బిల్లు చట్టరూపం దాల్చుతుంది. ఇలాంటి సమయంలో ఈ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ బిల్లు వల్ల దేశంలో రిజర్వేషన్లు 50శాతం దాటుతాయని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్లో పేర్కొన్నారు. కాగా, విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశించిన 124 రాజ్యాంగ సవరణ బిల్లుకు రెండు రోజుల్లో పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించాయి. లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందిన ఈబిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని కొందరు అభిప్రాయపడినా చివరకు ఓటింగ్ దగ్గరకు వచ్చేసరికి అందరూ అనుకూలంగా ఓటు వేశారు. ఈ రిజర్వేషన్ బిల్లు వల్ల బ్రాహ్మణులు, రాజ్‌పుత్‌లు, జాట్లు, మరాఠాలు, భూమిహార్‌లు, వైశ్య, కమ్మ, కాపు, రెడ్డి, క్షత్రియ వంటి సామాజిక వర్గాల ప్రజలు లబ్ధి పొందనున్నారు. ప్రస్తుతం ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన వర్గాలకున్న 49.5శాతం రిజర్వేషన్లకు ఇది అదనం. దీంతో దేశంలో రిజర్వేషన్లు 59.5శాతం అవుతాయి. అయితే రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు గతంలో తీర్పు చెప్పింది. ప్రస్తుతం బిల్లు ఈతీర్పుకు వ్యతిరేకంగా ఉండటంతో న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.

ఆరుగురు డియస్పీలకు బదిలీలు

ప్రభాతవార్త, జనవరి 10, విశాఖపట్నం: రాష్ట్రంలో ఆరుగురు డియస్పీలకు బదిలీ చేస్తూ గురువారం డీజీపి ఆర్‌పి ఠాగూర్ ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న ఎ.పురుషోత్తంను అసిస్టెంట్ కమాండెంట్ ఏపీఎస్‌పి విశాఖపట్నంకు బదిలీ చేశారు. అలాగే వెయిటింగ్‌లో ఉన్న కె. బాబా ఫకారుద్దీన్‌ను ఏపీఎస్‌పి కర్నూల్ అసిస్టెంట్ కమాండెంట్‌గా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న టిపి. విఠలేశ్వర్‌ను పిసిఎస్ ఎడిసికు బదిలీ చేశారు. అదేవిధంగా వెయిటింగ్‌లో ఉన్న రామకృష్ణరాజును విశాఖ సిటీ క్రైమ్స్ డియస్పీగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న నాగేంద్రుడును సిఐడీ డియస్పీగా, పి శ్రీకాంత్‌ను కడప ట్రాఫిక్ డియస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వారం - వర్జ్యం

11-1-2019 శుక్రవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, పుష్యమాసం, శుక్లపక్షం, శ్రీ పూర్వాషాఢ

పంచమి ఉ. 7.54

పూర్వాభాద్ర పూర్తి

వ. మ. 1.04-2.51వ

రా. ఉ. 10.30-12.00

యమ మ. 3.00-4.30

వార్తాఫలం

మేషం: గురుబలం వల్ల ఆనందం, కష్టములు ఉన్నను దైవబలం తోడుగా ఉంటుంది.

వృషభం: ఈ రోజు అన్ని రంగాల వారి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

మిథునం: ధనయోగం తగ్గును. నిలకడగా పనులు పూర్తిచేస్తారు. సామాన్య సంతోషములు.

కర్కాటకం: గురుబలం వల్ల సంపూర్ణ ఆనందం, కష్టాలు ఉన్నను దైవబలం తోడుగా యుండును.

సింహం: భూ సంబంధ వ్యవహారాలు పరిష్కారమవుతాయి. బుద్ధిమాంద్యం ఉంటుంది.

కన్య: గురుబలం వల్ల సంపూర్ణ ఆనందం, కష్టాలు ఉన్నను దైవబలం తోడుగా యుండును.

తుల: కొంతవరకు శుభములు రాహువు ఇచ్చుటచే శనిబాధలు తట్టుకొనుటకు వీలగును.

వృశ్చికం: గురుబలం వల్ల సంపూర్ణ ఆనందము, కష్టములు ఉన్నను దైవబలం తోడుగా ఉంటుంది.

ధనుస్సు: కొంతవరకు శుభములు రాహువు ఇచ్చుటచే శనిబాధలు తట్టుకొనుటకు వీలగును.

మకరం: గురుబలం వల్ల సంపూర్ణ ఆనందం, కష్టాలు ఉన్నను దైవబలం తోడుగా యుండును.

కుంభం: కొంతవరకు శుభములు రాహువు ఇచ్చుటచే శనిబాధలు తట్టుకొనుటకు వీలగును.

మీనం: స్థల మార్పుల ఆలోచనలు పెరుగుతాయి. శాశ్వత పరిష్కారం ఉంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY : Draw No:187 DrawDate on:10/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 788210
2nd Prize Rs.7,000/- 60806
3rd Prize Rs.3,500/-
04485 16033 22861 28696 29265
31330 43976 79043 80592 98504
4th Prize Rs.200/-
1812 3873 5393 5793 6374 6516 6598
6792 8965 9631
5th Prize Rs.100/-
0356 1459 1926 2948 3391 4986 6366
7399 8927 9789
6th Prize Rs.50/-
0118 1407 2907 4655 6156 7967 9343
0154 1569 2911 4678 6670 7976 9346
0258 1663 3027 4783 6709 7979 9380
0285 1672 3187 4840 6815 8157 9392
0388 1696 3235 4857 6881 8164 9412
0392 1770 3245 5157 6944 8297 9593
0394 1892 3255 5173 6991 8360 9731
0499 2027 3470 5214 7088 8455 9818
0526 2134 3579 5403 7181 8475 9951
0601 2257 3736 5418 7280 8656 9991
0813 2416 3871 5472 7479 8699
0906 2539 4100 5695 7526 8784
1030 2604 4191 5834 7759 8911
1292 2628 4411 5953 7781 9050
1377 2645 4461 6046 7917 9233

KUIL SERIES
1st Prize Rs.50,000/- 618009
2nd Prize Rs.7,000/- 76457
3rd Prize Rs.3,500/-
05487 26495 28123 28410 32338
33193 35855 62594 67099 72475
4th Prize Rs.200/-
0171 1321 1747 3870 4764 5602 5995
6348 6835 8048
5th Prize Rs.100/-
0372 1346 1842 4791 5276 7367 7648
8146 9017 9298
6th Prize Rs.50/-
0007 1476 3333 5121 6107 7734 9234
0240 1760 3343 5314 6120 7817 9320
0424 1809 3362 5322 6335 7865 9344
0454 1973 3760 5400 6751 7925 9347
0467 2139 3948 5423 6820 8021 9438
0575 2245 3963 5559 6826 8054 9443
0579 2506 3997 5654 6862 8136 9495
0784 2534 4018 5690 6985 8395 9615
0791 2748 4046 5844 7006 8402 9670
1153 2803 4377 5966 7047 8459 9790
1220 2869 4492 5976 7126 8473
1376 2884 4757 6005 7223 8717
1443 3139 4889 6078 7517 8863
1452 3218 5099 6083 7565 9022
1464 3320 5117 6099 7590 9040

ROSA DEER PLATINUM THURSDAY : Draw No:187 DrawDate on:10/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 984173
2nd Prize Rs.7,000/- 16847
3rd Prize Rs.3,500/-
03452 06107 11341 27707 42207
51226 56102 59610 73906 81598
4th Prize Rs.200/-
3436 3547 4685 5259 5306 5348 6871
8285 8496 9815
5th Prize Rs.100/-
0869 0880 2476 3499 3557 3591 5162
6549 9457 9620
6th Prize Rs.50/-
0018 2301 3542 4962 6962 8195 9433
0141 2304 3652 4978 7050 8211 9449
0315 2434 3723 5504 7184 8364 9472
0366 2581 3818 5531 7334 8399 9512
0539 2582 3847 5542 7335 8422 9531
0668 2663 3867 5658 7384 8454 9613
0783 2711 3958 5784 7501 8534 9717
0803 2840 4055 5987 7542 8663 9910
0876 2881 4071 6084 7625 8765 9921
0938 2945 4113 6115 7714 8909 9956
1185 2963 4172 6207 7811 9025
1564 3184 4288 6377 7821 9059
1579 3332 4388 6463 7969 9078
1605 3414 4679 6530 8074 9129
1725 3420 4863 6610 8179 9248

DEER SERIES
1st Prize Rs.50,000/- 461673
2nd Prize Rs.7,000/- 43186
3rd Prize Rs.3,500/-
04164 05741 38077 43508 45156
51279 58435 59008 64606 88469
4th Prize Rs.200/-
0218 0261 0450 0832 1724 1921 3663
6554 6556 9520
5th Prize Rs.100/-
0203 1055 3163 4330 4798 5174 5290
6126 7732 8058
6th Prize Rs.50/-
0073 1363 3099 4387 5781 7345 8992
0235 1429 3178 4443 6242 7470 9075
0314 1448 3197 4893 6322 7591 9167
0586 1817 3471 4950 6346 7647 9369
0609 2016 3538 5020 6509 7819 9390
0703 2124 3676 5137 6540 7890 9430
0764 2129 3844 5218 6785 8014 9496
0814 2163 3878 5268 6844 8115 9516
0842 2170 4053 5299 6908 8141 9863
0851 2276 4095 5328 6959 8156 9906
0877 2318 4166 5334 7033 8196
0923 2333 4232 5371 7072 8323
1169 2461 4339 5447 7291 8361
1214 2873 4370 5582 7302 8466
1302 2922 4380 5739 7331 8774

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:187 DrawDate on:10/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 583144
2nd Prize Rs.7,000/- 42719
3rd Prize Rs.3,500/-
04207 11956 13253 20709 38242
47368 59056 71649 72777 77758
4th Prize Rs.200/-
1702 3329 3836 4799 5232 7260 7548
7975 8267 8706
5th Prize Rs.100/-
0559 0747 1385 2060 2880 2933 4285
6037 6684 9931
6th Prize Rs.50/-
0008 2343 3947 4887 6352 8343 9545
0057 2452 4047 4924 6511 8524 9577
0493 2564 4178 5165 6533 8733 9617
0510 2566 4366 5333 6859 8761 9625
0532 2749 4379 5402 6877 8829 9752
0597 2841 4409 5475 7039 8849 9756
0886 2876 4424 5534 7215 8942 9856
0898 2895 4438 5575 7251 9013 9862
0922 2931 4516 5742 7549 9066 9899
1275 2973 4627 5791 8043 9080 9998
1419 3024 4646 5821 8076 9092
1516 3166 4790 5859 8148 9116
1552 3277 4802 5923 8263 9345
1567 3307 4878 5931 8265 9350
2267 3626 4885 6023 8286 9447

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 635722
2nd Prize Rs.7,000/- 56156
3rd Prize Rs.3,500/-
01056 25706 32057 41230 56847
57987 85959 89269 89953 99289
4th Prize Rs.200/-
0470 1726 3612 5395 5614 6012 6480
7145 7190 8548
5th Prize Rs.100/-
0165 0604 0698 1731 2674 4088 5081
5119 5357 9900
6th Prize Rs.50/-
0136 1247 2763 3940 5059 7394 9194
0138 1414 2829 3985 5281 7604 9250
0167 1653 2879 4359 5374 7963 9273
0309 1668 2913 4414 5630 8020 9305
0342 1669 2938 4494 5852 8069 9310
0501 1929 3083 4518 5948 8235 9633
0636 2040 3396 4566 6000 8236 9647
0692 2085 3403 4637 6194 8679 9719
0733 2136 3524 4647 6332 8728 9794
0913 2349 3607 4670 6573 8741 9888
1002 2364 3685 4697 6606 8746
1010 2517 3705 4706 6618 8749
1106 2546 3751 4768 6830 8793
1217 2689 3858 4777 7221 8834
1231 2732 3868 4850 7224 8917

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:187 DrawDate on:10/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 798151
2nd Prize Rs.7,000/- 28616
3rd Prize Rs.3,500/-
04737 25072 25164 27235 30919
33702 53522 59644 79340 99792
4th Prize Rs.200/-
1638 3464 3766 5003 5656 5897 5998
6081 7076 7883
5th Prize Rs.100/-
0435 1723 1733 2899 4156 5410 5451
6157 8296 9596
6th Prize Rs.50/-
0048 1946 3123 4462 6011 7427 9400
0050 2052 3215 4475 6428 7431 9408
0112 2067 3298 4699 6454 7433 9518
0179 2071 3302 4981 6663 7728 9540
0238 2086 3453 4987 6703 7795 9673
0241 2329 3500 5045 6728 8007 9738
0350 2404 3704 5224 6734 8116 9829
0615 2447 3853 5254 6853 8291 9876
0660 2451 3913 5329 6994 8308 9929
0739 2735 3919 5481 7086 8490 9955
1276 2806 3996 5556 7194 8558
1307 2836 4174 5825 7218 8584
1417 2893 4180 5835 7284 8963
1546 2930 4187 5901 7332 9041
1597 2940 4358 5952 7405 9155

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 667722
2nd Prize Rs.7,000/- 06927
3rd Prize Rs.3,500/-
03384 11534 15529 18923 35784
38846 50696 75653 78844 87212
4th Prize Rs.200/-
1682 1790 3132 3476 3862 4936 5920
7737 9331 9415
5th Prize Rs.100/-
0014 2998 3054 3592 4412 5221 6158
6311 7244 8768
6th Prize Rs.50/-
0268 2985 4395 5425 7247 8245 9319
0742 3134 4529 5726 7378 8284 9354
0822 3243 4555 5851 7410 8300 9373
0839 3376 4661 5958 7454 8354 9505
0966 3392 4721 6231 7486 8393 9686
0999 3443 4774 6343 7675 8411 9703
1155 3473 4782 6389 7681 8428 9728
1340 3478 4897 6411 7806 8586 9787
1353 3539 4917 6481 7856 8642 9915
1559 3586 5044 6485 7909 8779 9984
1928 3701 5075 6531 8012 8810
2039 3811 5112 7078 8036 8938
2468 3926 5199 7094 8102 9115
2550 4128 5206 7182 8143 9195
2952 4255 5414 7237 8230 9199

SWARNALAXMI SILVER THURSDAY
Draw No:187 DrawDate on:10/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 678279
2nd Prize Rs.7,000/- 72996
3rd Prize Rs.3,500/-
13114 38597 47422 47614 53804
62106 62469 71826 85588 94176
4th Prize Rs.200/-
0767 1173 2969 6542 6823
8376 8674 8967 9614 9712
5th Prize Rs.100/-
1262 1623 1695 2290 6750
7325 7587 9128 9306 9521
6th Prize Rs.50/-
0029 1261 1765 2392 2892 3543 4268 4610 5035 5900 6719 7404 7777 8743 9683
0102 1286 1782 2569 3070 3601 4349 4724 5074 6044 6774 7424 7823 8830 9870
0313 1357 1785 2616 3128 3627 4354 4729 5273 6183 6807 7464 7894 8882
0504 1511 1807 2625 3299 3708 4389 4781 5429 6209 6963 7469 8061 8984
0948 1530 2111 2726 3440 3824 4436 4808 5618 6417 7020 7652 8413 9049
1017 1587 2185 2821 3454 3887 4453 4820 5628 6470 7115 7659 8609 9393
1143 1655 2213 2860 3503 3931 4543 4902 5893 6696 7295 7721 8715 9513

అలోక్‌వర్మ ఔట్

సిబిఐ డైరెక్టర్‌ను తొలగించిన హైపవర్ కమిటీ

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మను తొలగించింది. అత్యున్నతస్థాయి హైపవర్ కమిటీ గురువారం సమావేశం అయి సిబిఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను తొలగించింది. అంతకుముందురోజే సుప్రీంకోర్టు ఉత్తర్వులను అనుసరించి డైరెక్టర్ అలోక్‌వర్మ బాధ్యతలు స్వీకరించారు. కమిటీలోని ముగ్గురిలో ఇద్దరు మెజార్టీ అభిప్రాయం మేరకు ఆయన్ను తొలగించాలనినిర్ణయించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాత్రం ఆయను తొలగించడానికి అభ్యంతరం తెలిపారు. ప్రధానిమోడీతోపాటు చీఫ్‌జస్టిస్ తరపున నామినీ ఎకెసిక్రీలు ఇద్దరూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ఇచ్చిన నివేదికలో అలోక్ వర్మపై అభియోగాలకు ఆధారాలున్నాయని నిర్ధారించారు. అలోక్‌వర్మను ఝశెలవుపై వెళ్లాలని కేంద్రం గతంలో ఆదేశించడానికి ప్రధానఆధారం సివిసి నివేదికేనన్నది తెలిసిందే. నెలన్నరరోజులక్రితమే సిబిఐ డైరెక్టర్‌గా అలోక్ వర్మను మార్చాలని సివిసి నివేదిక ఇచ్చింది. రెండోసారి సమావేశం అయిన ఈ హైపవర్‌కమిటీ సుప్రీంకోర్టు నిర్ణయంతర్వాత బుధవారమే చర్చలు జరిపింది. సమావేశంలో ప్రతిపక్ష నేత ఖర్గే మాట్లాడుతూ సివిసి విచారణ నివేదికతోపాటు, మరికొన్నిదస్త్రాలుఅవసరం అవుతాయనికోరారు. ప్రభుత్వం నుంచి తాను కొన్ని దస్త్రాలను కోరానని, వాటిలో సివిసి నివేదికను కూడా అడిగినట్లు ఖర్గే గురువారం వెల్లడించారు. అంతేకాకుండా సిబిఐ డైరెక్టర్‌కు కమిటీ ముందు హాజరయ్యేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. వాస్తవానికి వర్మ పదవీకాలం ఈనెల 31వ తేదీతోముగుస్తున్నది. ఈలోపే సుప్రీంకోర్టు ఉత్తర్వులను అనుసరించి డైరెక్టర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించడం, ప్రధాని అధ్యక్షతన జరిగిన హైపవర్ కమిటీ ఆయన్ను తొలగించాలని నిర్ణయించడం చకచకా జరిగిపోయాయి. అలాగేవర్మ ఆరోపించిన సిబిఐ ప్రత్యేక డైరెక్టర్ ఆస్తానా కూడా ఢిల్లీహైకోర్టును ఆశ్రయించారు. తనపై రిజిష్టరు అయిన ఎఫ్‌ఐఆర్‌ను ఒద్దుచేయించాలనికోరారు. వర్మ ఒత్తిడిమేరకు మాత్రమే తనపై కేసు నమోదుచేసారని అవినీతికి పాల్పడినట్లు వచ్చిన అభియోగాలు అవాస్తవమని కోర్టులో వాదించారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌పై నిర్ణయం పెండింగ్‌లో ఉంచింది.

సిబిఐ డైరెక్టర్ అలోక్‌కుమార్‌వర్మను తప్పించేందుకు ప్రధాని నరేంద్రమోడీ తహతహలాడుతున్నారని,రాఫెల్ డీల్‌పై దర్యాప్తునకు వర్మ కృషిచేస్తున్నందువల్లనే ఆయన్ను తక్షణమే సాగనంపేందుకు కుట్రలుచేస్తున్నారని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. బుధవారమే మోడీ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ వర్మను కొనసాగించాలా వద్దా అన్న అంశంపైసమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ప్రభుత్వంవర్మను శెలవుపై పంపించాలన్న ఉత్తర్వులను రద్దుచేసి తిరిగి ఆయన్నే సిబిఐ డైరెక్టర్‌గా కొనసాగించాలని ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో వర్మ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే వర్మ కీలకవిధాన నిర్ణయాలు తీసుకోకూడదని ఆంక్షలువిధించింది. సిబిఐలోనే ఆయన డిప్యూటీ రాకేష్ ఆస్తానాకు వర్మకు మధ్య చెలరేగిన అంతర్యుద్ధంపై ఇరువురూ పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకున్న సంగతి తెలిసిందే. సిబిఐ డైరెక్టర్‌ను తొలగించాలని ప్రధాని మోడీకి ఎందుకు అంత తొందరి అని ఆయన ట్విట్టర్‌లోప్రశ్నించారు. సెలక్షన్ కమిటీ ముందుకు సిబిఐ డైరెక్టర్‌ను తన కేసు వివరాలనువినిపించేందుకు ఎందుకు అనుమతించడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం రాఫెల్‌కుంభకోణంపై డైరెక్టర్‌వర్మ దర్యాప్తునకు ఆసక్తి చూపించినందువల్లనేనని రాహుల్ విమర్శించారు. హైపవర్ కమిటీ ఆయన్ను కొనసాగించే అంశంపై నిర్ణయం ప్రకటించేం తవరకూ ఎలాంటి కీలక నిర్ణయాలుతీసుకోవద్దని సుప్రీంసూచించిన నేపథ్యంలో ఇపుడు సెలక్షన్ కమిటీ నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. కమిటీ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి నియమించిన ప్రతినిధి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేలు సభ్యులుగా ఉంటారు. రాఫెల్‌డీల్‌లో రూ.30వేల కోట్ల రూపాయలమేర ప్రజాధనాన్ని ఆయన మిత్రుడు అనిల్ అంబానికి లబ్దిచేకూర్చేందుకు నిర్ణయించడమేనని రాహుల్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. రాఫెల్‌డీల్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీపైనేగురిపెట్టి విమర్శలుచేస్తున్నసంగతి తెలిసిందే. ఎయిర్‌క్రాఫ్ట్ ధర రూ.526 కోట్లనుంచి ఎందుకు పెంచారని, గత యుపిఎ ప్రభుత్వం 526 కోట్లు నిర్ణయిస్తే రూ.1600 కోట్లకుపెంచారని, ఈ కాంట్రాక్టువల్ల అనిల్‌అంబాని ప్రభుత్వానికి రూ.30వేల కోట్లు లబ్ధిచేకూరిందని వెల్లడించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖా మంత్రి శిద్దా



సింగన్నపాలెం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

ముండ్లమూరు, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖా మంత్రి శిద్దా రాఘవరావుఅన్నారు. మండలంలోని సింగన్నపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మంత్రి శిద్దారాఘవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దే శించి మాట్లాడుతూ రాష్ట్రం లోటబడ్జెట్‌లో ఉన్నప్పటికీ రైతులకు రుణమాఫీ, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీఅమలుచేసి వారిని ఆధుకుందన్నారు. పోల వరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేవిధంగా మన ముఖ్య మంత్రి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని వివరించారు. నదుల అనుసంధానం ద్వారా గోదావరి, పెన్నాలను అనుసందానం చేయడం ద్వారా ముండ్లమూరు మండలానికి ఎక్కువ లబ్ది చేకూరుతుందన్నారు. మన జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి తాగు, సాగునీరు సమస్య నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా నిరుద్యోగ భృతి, చంద్రన్న బీమా అమలు చేస్తున్నామని తెలిపారు.

లాకౌట్!

≫ దేశంలో వివిధ కార్మికసంఘాలు ఈ నెల 8,9 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె ప్రకటించడంతో నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికులు ఆ సమ్మెలో పాల్గొని శని,ఆదివారాలు విధులకు హాజరు కాలేదు. ఇదేఅదునుగా బావించిన మిల్లు యాజమాన్యం ఆదివారం అర్ధరాత్రి లాకౌట్ ప్రకటించింది. 1989 నుంచి 2010 వరకు తరచుగా లాకౌట్లకు గురైన ఈ మిల్లు గత పదేళ్ళుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా సక్రమంగా నడిచింది. పదేళ్ళతరువాత మిల్లు మళ్ళీ మూతకు గురికావడంతో కార్మికులు శరఘాతానికి గురయ్యారు. ఉత్పత్తితగ్గిపోయినందువలనే లాకౌట్‌ను ప్రకటించాల్సివచ్చిందని యాజమాన్యం ఆ నోటీసులో పేర్కొంది. 120 మెట్రిక్‌టన్నుల ఉత్పత్తి కెపాసిటీ కలిగిన ఈ మిల్లులో పలు కారణాల రీత్య ప్రస్తుతం కేవలం రోజుకు 28 మెట్రిక్‌టన్నులఉత్పత్తి మాత్రమే వస్తున్నదని యాజమాన్యం పేర్కొంది. కార్మికులు బాధ్యతార హితంగా పని చేయడం, ఎక్కువగా విధులకు గైర్హాజరు కావడం, శెలవులు అధికంగా వినియోగించడం మూలంగా ఉత్పత్తి తగ్గిపోయిందని యాజమాన్యం తెలిపింది.

వెల్‌కమ్ గ్యాలరీ

≫ 50ఎకరాల్లో అమరావతి అభివృద్ధి సంస్థ వెల్‌కమ్ ప్రాజెక్టును చేపట్టనున్నది.తొలుత స్టార్టప్ ప్రాంతంలో అభివృద్ధి ఒప్పందాలు చేసుకున్న సమయంలో వెల్‌కమ్ గ్యాలరీ లేదు.స్టార్టప్ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టడంలో పనులు జాప్యంగా జరగకుండా మొదట ఐదు ఎకరాల్లో సీజ్ జీవో పేరుతో ప్రాజెక్టులు చేపట్టడానికి సింగపూర్ కాన్‌స్టేరియం ప్రతిపాదించగా దాన్ని వెల్‌కమ్ గ్యాలరీగా మార్చి అభివృద్ధి చేసేందుకు భవిష్యత్ అవసరాల కోసం 75వేల చదరపు అడుగుల నిర్మితప్రాంతం గల భవనాన్ని నిర్మించనున్నారు. అమరావతిలో గత వైభవానికి వర్తమానానికి భవిష్యత్‌కు అద్దం పట్టేలాగా వెల్‌కమ్ గ్యాలరీని అమరావతి అభివృద్ధి సంస్థ నిర్మించనున్నది.ఈ గ్యాలరీలో ఒక సిటి గ్యాలరీ,వాణిజ్య ప్రదర్శన కేంద్రం, కన్వెన్షన్ హాల్,కో-వర్కింగ్ ప్రాంతాలుంటాయి.ఈ వెల్‌కమ్ గ్యాలరీ అభివృద్ధి నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌మంత్రి ఈశ్వరన్ నేతృత్వంలో అధికారులు సమావేశమై జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్‌కమిటీ ఏర్పాటు చేసి సచివాలయంలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు ఏపి ప్రభుత్వ ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ ప్రణాళికను రూపొందించారు.ఇక ఏపి ప్రభుత్వంచే అమలవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ పరిపాలన వ్యవహారాల్లో సింగపూర్ సహకారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామని సింగపూర్ మంత్రి ఈశ్వరన్ ప్రకటించారు. సింగపూర్ దేశం తరహాలోనే ఏపిలో చేపడుతున్న సంక్షేమ పథకాల్లో రూపకల్పన ,నైపుణ్యాలలో సహకరిస్తామని ఆ తరహాలో మాస్టార్ ప్లాన్ రూపొందిస్తామని మంత్రి ఈశ్వరన్ హామీ ఇచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని సింగపూర్ దేశం రూపకల్పన,నైపుణ్యంలో సహకరిస్తున్నాయని మాస్టర్‌ప్లాన్ లతో సింగపూర్ సహకరిస్తుందని బాబు పేర్కొన్నారు.ఈ ప్రగతి,ఆర్టీజిఎస్ ద్వారా మంచి పాలన అందిస్తున్నామని ఇప్పటివరకు ఈ గవర్నెన్స్ ద్వారా ఆర్టీజిఎస్ ద్వారా కోటిన్నర ఫిర్యాదుల స్వీకరించామని వాటిని చాలా వరకు పరిష్కరించినట్లు బాబుస్పష్టంచేశారు.

బిగ్ డేటా సెంటర్‌ను ఏపిలో అదాని గ్రూప్ ఏర్పాటుచేస్తుందని అందుబాటులో విస్తారమైన వనరులు నీటిలభ్యత ఉందని బాబు పేర్కొన్నారు. రాజధానిలో పరిపాలన భవన నిర్మాణంలో భాగంగా ట్రంప్ ఇన్‌ఫ్రా అందుబాటులోకి వచ్చిందన్నారు.ప్రపంచ రాజధానిలో ఒక రాజధానిగా అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంతో జరుగుతుందని సింగపూర్ సేవలు మరవరానివని బాబు పేర్కొన్నారు.సింగపూర్ మంత్రి ఈశ్వరన్ కూడా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న రాజధాని నిర్మాణ పనులు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు.

జిఎస్‌టి పన్నుమినహాయింపు పరిమితిపెంపు

న్యూఢిల్లీ, జనవరి 10: సూక్ష్మచిన్నమధ్యతరహా పరిశ్రమలకు ఊరటనిచ్చే విధంగా జిఎస్‌టి పన్నుచెల్లింపులపరిమితిని కోటి రూపాయలనుంచి కోటి 50లక్షలకు పెంచారు. గురువారం ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన జరిగిన జిఎస్‌టి మండలిసమావేశంలో రెండు కీలక నిర్ణయాలుతీసుకున్నారు. అంతేకాకుండా కేరళలో సంభవించిన ప్రకృతివైపరీత్యాలనుంచి అధిగమించేందుకు చేపట్టేఅభివృద్ధికోసం జిఎస్‌టిపై ఒకటిశాతం సెస్ వసూలుచేసుకునేందుకుసైతం మండలి అనుమతించింది. ఈశాన్యరాష్ట్రాలకు రూ.20 లక్షలకు పెంచిన జిఎస్‌టి మినహాయింపులు ఇతర రాష్ట్రాలకు 40 లక్షలవరకూ ఇతర రాష్ట్రాలకు నిర్ణయించిందని ఆర్థిక మంత్రి జైట్లీ అన్నారు.

మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి మృతి

కడప, జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి : రాయచోటి మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నారాయణరెడ్డి (64) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు ఇటీవల ఆనారోగ్యం కారణంగా చెన్నై ఆపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఈయన 1993-1994 సంవత్సరాల్లో రాయచోటి ఎమ్మెల్యేగా పని చేశారు. నారాయణ రెడ్డి పిన తండ్రి నాగిరెడ్డి ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో 1993లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఈయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. తిరిగి 1994లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మరోసారి శాసన సభ్యునిగా గెలుపొందాడు.

కోడిపుంజులు

≫ భోగి రోజు ఉదయం పదకొండు గంటల వరకు అనధికారిక అనుమతులు కోసం పందాలరాయుళ్లు ఎదురు చూడడం, రాజకీయ ఒత్తిళ్లతో చివరి క్షణంలో పోలీసులు చేతులెత్తేయడంతో కోడి పుంజులు బరిల్లోకి దిగుతాయి. ప్రతీ ఏటా భోగి,సంక్రాంతి,కనుమ పండుగలు ఈ మూడు రోజుల్లో పశ్చిమగోదావరి జిల్లాలో కోడి పందాలు ద్వారా కనీసం వంద నుంచి గరిష్టంగా నూట యాభై కోట్ల రూపాయలు చేతులు మారతాయనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. సాంప్రదాయం ముసుగులో ఇంత పెద్ద ఎత్తున పందాలు జరుగుతున్నప్పటికీ ఎవరికీ పట్టదు. పందాల్లో డబ్బు పోగొట్టుకున్నోళ్లకు సంక్రాంతి పండుగ విచారాన్నిమిగిలిస్తే డబ్బులు గడించిన వారికి సంతోషాన్ని నింపుతుంది. కత్తి కట్టకుండా డింకీ పందాలు వేసుకునే అవకాశంఉంది. పోలీసులు కూడా ఇదే చెబుతారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే ఈ కోడి పందాలువెనుక ఉన్నవారు చాలా పెద్ద మనుషులు. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు ఈకోడి పందాల నిర్వహణలో భాగస్వాములే. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులే ఈపందాలు నిర్వహించడంలో కీలకభూమిక పోషిస్తున్నారు. దీంతోపోలీసులు కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిని ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా ఈఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో కోడిపందాలు మరింత జోరుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్టీల కతీతంగా అన్నిపార్టీలవారు ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ పందాలను తిలకించేందుకు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక,ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, బీహార్ ఇలా పలు రాష్ట్రాల నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే కోడి పందాలకు తరలివస్తున్నారు.

కోడి పందాలు జరిగేది ఎక్కడెక్కడ..

జిల్లాలో అనేకచోట్ల కోడి పందాలు జరుగుతాయి. ముఖ్యంగా డెల్టా ప్రాంతంలోని భీమవరం, నరసాపురం, పాలకొల్లు, ఉండిలతో పాటు ఇటు మెట్టలోని జంగారెడ్డిగూడెం, చింతలపూడి, లింగపాలెం, దెందులూరు, జిల్లా కేంద్రమైన ఏలూరు, జిల్లాకు నడిబొడ్డున ఉన్న తాడేపల్లిగూడెం, పారిశ్రామిక పట్టణంగా భాసిల్లుతున్న తణుకు, గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలోని కొవ్వూరు, నిడదవోలు, పోలవరం.. ఇలా ఇంచుమించు అన్ని ప్రాంతాల్లోను కోడి పందాలు జరుగుతాయి. ముఖ్యంగా భీమవరం పరిసర ప్రాంతాలు కోడి పందాలకు పెట్టింది పేరు.

పందెం పుంజులు రెడీ...

ఈ సంక్రాంతి పండుగకు పందాలకు కోడి పుంజులు రెడీ అవుతున్నాయి. పందాల కోసం ఏడాది పొడవునా కోడి పుంజులను ప్రత్యేకంగా తోటల్లో ఉంచి బలవర్ధకమైన పోషకాహారం ఇచ్చి పుంజులను మేపుతుంటారు. కొందరు దీనిని వృత్తిగా చేసుకుని పందెం కోడి పుంజులను పెంచి అధిక ధరకు విక్రయిస్తుంటారు. ముఖ్యంగా కోడి పందాల నిర్వాహకులు కొందరు కోడి పుంజులను మేపి పందాలకు వచ్చేవారికి వాటిని విక్రయించి సొమ్ములు చేసుకుంటున్నారు. పుంజులు విక్రయం ద్వారాను, పందాలు నిర్వహణ ద్వారాను కొందరు లక్షల్లో ఆర్జిస్తున్నారు.

నేడు జగన్ కడపకు రాక

◆ జగన్ రాకతో మారనున్న రాజకీయ సమీకరణాలు
◆ నూతన ఉత్సాహంలో వైఎస్సార్సీ శ్రేణులు

కడప, జనవరి 10, ప్రభాతవార్త: వైఎస్సార్సీ అధినేత, ఎపి ప్రతిపక్ష నాయకుడు జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర బుధవారం ముగిసిన విషయం తెలిసిందే. కడప ఇడుపులపాయ నుంచి 2017 నవంబరు 6న ప్రారంభమైన ప్రారంభయాత్ర 3648 కి.మీ. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగిసింది. 13 జిల్లాలు, 134 నియోజక వర్గాలు, 2516 గ్రామాలమీదుగా పాదయాత్ర సాగింది. అక్కడి నుంచి రైలులో తిరుపతికి చేరుకున్నారు. ఉదయం అలిపిరి నుంచి కాలి నడకన తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి సర్వదర్శనంద్వారా శ్రీవారిని దర్శించుకుని అనంతరం విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామి ఆశీస్సులను తీసుకుని రాత్రికి తిరుమలలో బస చేశారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయల్దేరి కడప-చిత్తూరు సరిహద్దు కుక్కలదొడ్డికి తెల్లవారు జామున 6 గంటలకు చేరుకుంటారు. కడప జిల్లాలో అడుగుపెడుతున్న జగన్‌కి భారీఎత్తున స్వాగత ఏర్పాట్లు పూర్తిచేశారు. నూతన ఉత్సాహంతో వైఎస్సార్సీ శ్రేణులు, జగన్ అభిమానులు భారీ సంఖ్యలో కుక్కలదొడ్డి చేరుకోనున్నారు. జగన్ సమక్షంలో సుమారు 300ల మంది పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అక్కడి నుంచి భారీ అభిమానుల మధ్య రైల్వేకోడూరు పట్టణానికి 7 గంటలకు చేరనున్నారు. అప్పటికే జిల్లా సరిహద్దు నుంచి పులివెందుల వరకు రోడ్డు ఇరుపక్కల భారీ స్వాగత కటౌట్లు ఏర్పాటు చేశారు. రైల్వేకోడూరు శాసనసభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీగా స్వాగత ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. రైల్వేకోడూరు నుంచి ఓబులవారిపల్లి మండలం మంగంపేట వద్ద సుమారు 2 వేల మంది పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరానున్నారు. అగ్రహారం గ్రామంతోపాటు డైంజర్‌జోన్ గ్రామస్తులు ఎపిఎండిసి కార్మికులు జగన్‌ను కలిసి తమ బాధలను వివరించనున్నారు. అక్కడి నుంచి రెడ్డిపల్లి చెరువు నుంచి పుల్లంపేట మండలంకు చెందిన ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలించివచ్చి ఘనస్వాగతం పలకనున్నారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జగన్‌కి భారీ జన సమూహాలతో స్వాగత ఏర్పాట్లు చేశారు. రాజంపేట నియోజక వర్గంలో జగన్ రాకతో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. జగన్ సమక్షంలో ఆ పార్టీలో చేరడానికి భారీఎత్తున గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర పార్టీ కార్యకర్తలు చేరనున్నట్లు సమాచారం. నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలంకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు జగన్ రాక సందర్భంగా స్వాగత ఏర్పాట్లు పూర్తి చేశారు. కడప శివారులలో ఉన్న జెఎంజె కాలేజీ వద్ద కడప శాసన సభ్యుడు ఎస్.బి. అంజద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు భారీ సంఖ్యలో జెఎంజె కాలేజీకి చేరుకుని జగన్‌కి స్వాగతం పలకనున్నారు. అక్కడి నుండి జగన్‌కడప నగరంలోని అమీర్‌పీర్ (పెద్దదర్గా) చేరుకుని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొననున్నారు. అక్కడి నుంచి పులివెందులకు బయల్దేరనున్నారు. కడప నగరం రామరాజుపల్లి బైపాస్ సర్కిల్‌లో కడప మాజీ ఎంపి వైఎస్. అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజక వర్గానికి చెందిన ఆ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ స్వాగత సుమాంజలలు పలకనున్నారు. జగన్ రాకతో ఆ పార్టీశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు నూతన ఉత్సాహం నెలకొంది. పులివెందుల పట్టణంలోనే చర్చి ప్రార్థనలు చేయనున్నారు. అక్కడి నుంచి బయల్దేరి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుని సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. అనంతరం ఇడుపులపాయలో బసచేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే జిల్లాలోనే మాజీ సర్పంచ్, జడ్పీటిసి, ఎంపిటిసిలు, ఇతర నాయకులు పులివెందులకు చేరుతున్నట్లు సమాచారం. జగన్ రాకతో జిల్లాలో రాజకీయ సమీకరణలు భారీగా జరగవచ్చునని వినికిడి. ఇప్పటికే రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలానికి చెందిన ఉపేంద్రరెడ్డి వైఎస్సార్సీలో చేరారు. ఆయనతోపాటు జిల్లాలోని పలు నియోజక వర్గాల్లోని ఇతర పార్టీలకు చెందిన వారు వైఎస్సార్సీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీవర్గాలు పేర్కొన్నాయి.

బోరు బావిలో పడిన చిన్నారిని 20 నిముషాల్లో కాపాడే పరికరం



విశాఖవాసి అద్భుత ఆవిష్కరణ

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త: ఒక ఐడియా జీవితాన్ని మార్చేస్తుంది అని విన్నాం. అలాగే ఒక ఒక ఆలోచన ప్రాణాన్ని కాపాడుతోంది. ఈ నగ్న సత్యాన్ని విశాఖ వాసి మరోసారి నిరూపించారు. గత ఏడాది కరీం నగర్ జిల్లాలో జరిగిన దుర్ఘటన ఆయన్ను మరింత ఆలోచనలో నెట్టింది. ఆ ఆలోచన ఏడాది తర్వాత ఒక సైంటిఫిక్ ఎక్యూప్ మెంట్‌ను కనుగున్నారు. ఆ ఎక్యూప్ మెంట్‌ను ఇంతవరకూ దేశంలో ఎవరూ కనుగొన లేదు. పూర్తి వివరాల్లోకి వెళితే అసలు విషయం తెలుస్తోంది. విశాఖపట్నం గాజువాక ప్రాంతానికి చెందిన సానావాడ హేమంత్‌రాజా ఈ అద్భుత పరికరాన్ని కనుగొన్నారు. గత ఏడాది రంగారెడ్డి జిల్లాలో చెవెళ్ల ప్రాంతంలో బోరు బావిలో ఓ చాన్నరి పడిపోయింది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగ ఎంత శ్రమించినా ప్రయోజనం శూన్యం. చివరికి చిన్నారిని కాపాడే ప్రయత్నంలో అధికారులు చెపట్టిన చర్యలు విఫలం కావడంతో ఆ చిన్నారి ప్రాణం కోల్పోయింది. ఆ చిన్నారి మృత దేహం ఛిద్రం కావడం పలువురు కలిచివేసింది. ఆ దుర్ఘటన హేమంత్ రాజ్‌ను మరింత కలచి వేసింది. బోరు బావిలో పడే చిన్నారిని కాపాడటం కోసం ఇంత పెద్ద భారత దేశంలో మేథావులో కరవయ్యారన్న ఆవేదన దిగులు హేమంత్ రాజాలో మరింత కసిని పెంచింది. పెద్దగా హేమంత్ రాజా ఉన్నత చదువులు చదువుకోక పోయినప్పటికీ గతంలో పాశ్చాత్య దేశాలలో ఇంజనీరింగ్ వింగ్‌లో ఉన్న కొద్దిపాటి అనుభాన్ని రంగరించి ఒక నూతన ఆవిష్కరణకు తెర తీశారు. చివరికి బోరు బావిలో పడిపోయిన పిల్లలను ఎటువంటి ప్రాణహాని కలుగకుండా కొద్ది నిముషాల్లోనే బయటకు తీయ్యవచ్చని నిరూపించారు. ఈ ప్రదర్శనను గురువారం నగరంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ నిర్వహించిన వివిధ రకాల రెస్క్యూ ఆపరేషన్స్ ప్రదర్శనలో హేమంత్ రాజా తన ప్రదర్శనను మీడియా ముందు ప్రదర్శించారు. హేమంత్ రాజా తన ఆవిష్కరణకు ఓ నామకరణం చేశారు. హై-టెక్ మెరైన్, బిఆర్‌ఎస్‌ఎమ్‌ఇ (బోర్ వెల్ రెస్క్యూ సేవింగ్ మెకానికల్ ఎక్యూప్‌మెంట్. ఈ ఎక్యూప్ మెంట్ సాంకేతిక వివరాలు ఇలా ఉన్నాయి. బిఆర్‌ఎస్‌ఎంఇ అన్నది ఒక మెకానికల్ గేర్ మిషన్. ఇది ఎలక్ట్రికల్ గేర్ మోటార్ సహాయంతో పని చేస్తోంది. మొత్తం తొమ్మిది గేర్ వీల్స్‌తో పనిచేస్తోంది. ముఖ్యంగా ఐదు డ్రై గేర్స్‌ను అమర్చారు. ఈ గ్రాబర్స్ ఒకే డైరక్షన్‌లో దేనికదే తిరుగుతూ బోరు బావిలో చిన్నారిన ధరించిన దుస్తులను పట్టుకొని లాక్ చేసి చిన్నారిని సురక్షింతంగా పైకి చేరుస్తోంది. ఈ మిషన్‌తో పాటు అమర్చబడిన లాంగ్ స్పాట్ లైట్, కెమెరా చిన్నారి పరిస్థితిని మిషన్ పనితీరును మోనిటర్ ద్వారా సమీక్షిస్తూ ప్రారంభించిన 20 నిముషాల్లో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయవచ్చు. ఈ మిషన్ మోటారు, లైట్‌కి పంపే ఎలక్ట్రికల్ సప్లయి వల్ల చిన్నారికి ఎటువంటి ప్రమాదం ఉండదు. ఎసి పవర్‌ని డిసిగా కన్వర్ట్ చేసే 10 ఎంపిఎస్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రత్యేకంగా తయారు చేయబడింది. గేర్ మోటార్ స్పీడ్ కంట్రోల్స్ 12 స్టేజెస్‌లో స్పీడ్ అండ్ స్లో చేయవచ్చు. ఫార్వర్డ్ అండ్ రివర్స్ చేయవచ్చు. దీనికి సంబంధించిన అన్ని కంట్రోల్స్‌కి ఒక ఎలక్ట్రికల్ కంట్రోల్ పేనల్ బాక్స్ తాయరు చేశారు. వీటితో పాటు స్పెషల్ లాంగ్ స్పాట్ టార్చ్‌లైట్‌ని కూడా సిద్ధం చేశారు. బోరుబావిలో పడిన చిన్నారికి సరిపడా ఆక్సిజన్ అందే విధంగా ఆక్సిజన్ పైపు కూడా మిషన్‌కి అమర్చారు. బోరు బావి సైజ్ ఏదైనా రే అందులో ఇమిడిపోయే విధంగా గ్రాబర్ పాకెట్స్‌ని అడ్జస్ట్ చేసుకొనే విధంగా డిజైన్ చేశారు. ఇలాంటి ఘటననలో దుస్తులు ధరించని చిన్నారుల పరిస్థితి ఏంటని సందేహం రావచ్చు. ఈ సందేహానికి కూడా సమాధానం రెడీ చేశారు. ఆ మిషనరీకి ఎక్యూప్‌మెంట్‌తో పాటు లాంగ్ స్టడ్‌బార్ సహాయంతో సేవింగ్ హ్యాండ్ అనే స్పెషల్ టూల్‌ను ప్రత్యేకంగా తయారు చేయబడింది. ఆ సేవింగ్ హ్యాండ్ చిన్నారి కాళ్ల కింద భాగానికి చేరుకొని దాని స్ప్రింగ్ లోడును రిలీజ్ చేసిన వెంటనే ఆరు లివర్లు ఒక చెయ్యి వలె వచ్చి చిన్నారిని తన మీదుకు తీసుకొని సుక్షితంగా పైకి చేరుస్తుంది. ఈ మిషన్ ఎలక్ట్రికల్ రిమోట్ కంట్రోల్ గేర్ వించ్ ద్వారా బోరు బావి ఎంత లోతులో ఉన్నా ఈ మిషన్‌ను లోపలికి పంపవచ్చు. చిన్నారి మాటలను పైకి వినిపించే విధంగా పై నుంచి మాట్లాడే మాటలను కిందకు చేరే విధంగా మైక్ స్పీకర్లను అమర్చారు. అంతకు మందు అగ్నిమాపక శాఖ వివిధ రకాల విపత్తులు సంభవిస్తే ఎలా అదుపు చేయవచ్చో సిబ్బంది ప్రాక్టికల్‌గా విద్యార్థుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విశాఖ రీజనల్ ఫైర్ ఆపీసర్ జి. శ్రీనవాసరావు మాట్లాడుతూ ఈ ఎక్యూప్ మెంట్‌తో విజయనగరంలో ఎక్స్‌ఫర్ మెంట్ చేశామన్నారు. ఈ ఎక్స్‌ఫర్‌మెంట్ విజయ వంతం అయ్యిందన్నారు. ఈ ఆవిష్కరణ దేశంలోనే తొలి సారి అని. ప్రమోగ ఆవిష్కర్త హేమంతరాజాను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఫైర్ ఆఫీసర్స్ బి.వి. రామ్ ప్రకాష్, సి.హెచ్. కృపావర్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎన్. సురేంద్ర, ఎస్సై జి.వి.సత్తిరాజు, ఉత్తరాంధ్ర జిల్లాల ఫైర్ సిబ్బంది, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎజిఎం సురేష్, ప్రిన్సిపాల్ భాను ప్రకాష్, హేమంత్‌రాజా కుటుంబ సభ్యులు, బంధువులు, హైటెక్ మెరైన్ బిఆర్‌ఎస్ ఎంఇ సపోర్టింగ్ స్టాప్ గిరిధర్, సోమేష్, శ్రీనివాస్, సతీష్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కరివేపాకు కాలం మారింది.. పదవికాదు పవర్ ముఖ్యం

నమ్మితే 'కాపు' కాస్తాం.. నట్టేట ముంచితే కాటువేస్తాం: మురళీరాయల్

గోరంట్ల, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాపు, బలిజలు ఏ పార్టీని నమ్మినా అండగా నిలిచి గెలుపు కోసం కాపు కాస్తామని అవసరం తీరాక నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తే అదును చూసి కాటు వేసేందుకు సైతం వెనుకాడమని గల్ఫ్‌సేవాసంఘం అధ్యక్షులు జిలకర మురళీరాయల్ రాజకీయ పార్టీలకు గాటుగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఒకప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర విడిపోయాక 13 జిల్లాల్లో అత్యధిక జనాభాతో కాపు, బలిజలు నిలిచారని ప్రస్తుతం అధికారపార్టీ గెలుపులో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. అయితే టిడిపిలో కాపులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నా ఇచ్చిన పదవులకు పవర్ లేని విధంగా మా కాపులు ఆ పదవుల్లో కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవులు ముఖ్యమే అయినా పవర్ వుంటేనే దానికి సార్ధకతని తెలిపారు. అవసరం తీరాక కాపు, బలిజలను రాజకీయ పార్టీలు అణగదొక్కేందుకు ప్రయత్నిస్తే మా కన్నెర్రకు గురికావాల్సి వుంటుందని మీ అడ్రస్సులు గల్లంతు చేసే స్థాయి మాకు వుందని వీటిని గుర్తించాలని సూచించారు. స్వతంత్రం కాలం నాటి నుండే రాష్ట్రంలో బలిజలు, కాపులు బిసి రిజర్వేషన్‌లో వుండేవారని స్వరాజ్యం వచ్చాక స్వార్థ రాజకీయ నాయకులు మా ఎదుగుదలను అణగదొక్కేందుకు రిజర్వేషన్ రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ చేస్తున్న రిజర్వేషన్ ఇది మాజాతి హక్కు అని ఎవరైతే రిజర్వేషన్‌కు అండగా నిలుస్తారో ఆ పార్టీలకు మా మద్దతువుంటుందని వారికి అండగా వుంటామని తెలిపారు. రాష్ట్రంలో నేటి ప్రభుత్వం ఏడాదికి కాపు కార్పోరేషన్ ద్వారా కాపు, బలిజ కులాల అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల నిధులు అంటూ ఎర చూపి మసి పూసి మారేడుకాయలాగా చూపించి అన్ని విధాలుగా మోసగిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 28 శాలం వున్న మా సామాజిక వర్గాన్ని తక్కువ అంచనా వేయవద్దని జనాభా ప్రాతిపదికన ప్రతి జిల్లాలో 10 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎపి కిసాన్ కాంగ్రెస్ చైర్మన్‌గా గురున్నాధరావు

జంగారెడ్డిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త: ఎపి కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా జెట్టి గురున్నాదరావును ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ నియమించారు. ఈ మేరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి అశోక్ గెహ్లాట్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. గురునాధరావు పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం కాంగ్రెస్‌నాయకులు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా గతంలో సోనియాగాంధీ చే మొట్టమొదటి సారిగా నియమించబడ్డారు. రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షులు ఎన్నికైన అనంతరం రెండోసారి గురునాధరావు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా రెండో పర్యాయం నియమింపబడ్డారు. ఈయన 1985లో కాంగ్రెస్ పార్టీలో చేరి, పశ్చిమగోదావరి జిల్లాలోని పోలవరం, గోపాల పురం, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా, డిసిసి జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా , డిసిసి, పిసిసి సోఎక్స్ పర్సన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

వార్త

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.

-ఠాగూర్

చరిత్రాత్మక బిల్లుకు చట్టసభల ఆమోదం!

దశాబ్దాలతరబడి అగ్రవర్ణపేదలు ఆశిస్తున్న చట్టపరమైన ప్రయోజనాలు సమకూరుతున్నాయి. అగ్రవర్ణాల పేదలకు ఉద్యోగాలు, ఉన్నతవిద్యలో పదిశాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజకీయపరంగా పలు ప్రకంపనలు సృష్టించినా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మధ్యతరగతి అగ్రవర్ణాలకు శుభోదయం కలిగిందనే చెప్పాలి. సాలీనా ఎనిమిది లక్షల రూపాయల ఆదాయానికి లోపుఉన్న కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఐదెకరాలలోపు భూమి ఉన్న కుటుంబాలకు ఈ సదుపాయం అమలులోనికి వస్తోంది. లోక్‌సభలో అత్యధిక మెజార్టీతో ఆమోదించిన ఈ బిల్లు రాజ్యసభలో సైతం విస్తృతచర్చకు తావిచ్చినప్పటికీ ఆమోదించకతప్పలేదు. మొత్తం 165 మంది సభ్యుల ఆమోదంతో ఈ బిల్లు ఇప్పుడు రాష్ట్రపతికి వెళుతున్నది. ఎన్నికల నోటిఫికేషన్‌కు లోపే అమలులోనికి తీసుకురావాలన్న మోడీ ప్రభుత్వ లక్ష్యం సాకారం అవుతున్నది. లోక్‌సభలో సైతం సుదీర్ఘ తర్జనభర్జనలు జరిగిన తర్వాత అత్యధిక మెజార్టీ అంటే 326 మంది సభ్యులు హాజరయితే 323 మంది సభ్యులు బిల్లుకు మద్దతుపలికారు. నేరుగా రిజర్వేషన్ బిల్లుకాకపోయినా 124 రాజ్యాంగ సవరణ జరిగితేనే ఈ బిల్లు ఆమోదం పొందేందుకు వీలవుతుంది. నాలుగున్నరేళ్ల తర్వాత హఠాత్తుగా బిల్లును ఎందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చిందన్న ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని భావిస్తున్న అధికారపక్షం మొత్తం మీద అగ్రవర్ణాల ఓటుబ్యాంకుపైనే ఎక్కువ గురిపెట్టిందని స్పష్టంగా తెలుస్తోంది. రాజకీయంగా అయినా లేక పార్టీపరమైన ప్రయోజనాలకోసం అయినా ముందు అగ్రవర్ణపేదలకు ఈ బిల్లు ఆమోదం పొంది చట్టరూపంలోనికి వస్తే ఎంతో మేలు చేసినట్లవుతుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఈ తరహా రిజర్వేషన్ల బిల్లుప్రవేశపెట్టిన ఘనత ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికే దక్కుతుంది. చట్టసభల్లో అగ్రవర్ణాలకు న్యాయం చేస్తాం, రైతులకు న్యాయం చేస్తాం అంటూ పదేపదే హామీలు గుప్పించే ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఇపుడు ఈ బిల్లును తక్షణమే చట్టరూపంలోనికి తెచ్చేందుకు విధిగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 1991లో ఆనాటి ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు ఈ తరహా రిజర్వేషన్లను తెచ్చారు. అయితే సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యంతో ఈ బిల్లు అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలేవీ కూడా వీటిపై దృష్టిపెట్టలేదు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కూడా ఈ బిల్లును సమర్థించింది. ఒక్క మజ్లిస్, వామపక్ష భావజాలం ఉన్న సభ్యులు మినహా మిగిలిన అందరూ ముక్తకంఠంతో మద్దతు పలికారు. ఈ బిల్లుపరంగా ఎస్‌సి, ఎస్టీలకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని ప్రధాని మోడీ స్వయంగా హామీ ఇవ్వడంతో ప్రతిపక్షాలుసైతం మాట్లాడేందుకు అవకాశం లేకపోయింది. లోక్‌సభలో ఎఐఎడిఎంకె సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనకుండా బయటకు వెళ్లిపోతే రాజ్యసభలో డిఎంకె మాత్రం సెలెక్ట్ కమిటీకి పంపించాలని ప్రతిపాదించింది. ఆమ్ ఆద్మీపార్టీ, ఆర్‌జెడి, టిడిపి, జెడిఎస్ వంటి పార్టీలు ఇందుకు మద్దతు తెలిపాయి. పదిశాతం కోటా బిల్లు కులాలపరంగా కాదని, రాజ్యాంగ పీఠికలోనే సామాజిక అసమానతలు కాకుండా ఆర్థిక అసమానతల రూపంలో కల్పించేందుకు వెసులుబాటు ఉందని అధికారపార్టీ ముందుగానే తెలిపింది. అందులోనూ ఈ బిల్లును రాష్ట్రాలుసైతం ఆమోదించాల్సిన అవసరం లేదని, కేంద్రం ఆమోదించిన తర్వాత నేరుగా రాష్ట్రపతికి పంపించే అవకాశం ఉందని ఎన్‌డిఎ ప్రభుత్వం వెల్లడించింది. కేవలం పదిశాతం రిజర్వేషన్ల బిల్లుకోసమే రాజ్యసభను ఎప్పుడూ లేనివిధంగా ఒకరోజు పొడిగించడాన్ని, నాలుగున్నరేళ్ల తర్వాత అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం ఇపుడే తెరపైకి వచ్చిందా అన్న ప్రశ్నలతో వాడివేడి చర్చలు, వాగ్వాదాలు జరిగినప్పటికీ రాజ్యసభలో సైతం ఈ బిల్లును ఆమోదించాల్సిన అనివార్య పరిస్థితులు రాజకీయ పార్టీలకు ఏర్పడ్డాయి. ఇటీవలి ఐదురాష్ట్రాల్లో ఎన్‌డిఎ మిత్రపక్షాల ఘోరపరాజయం కూడా అటు రైతాంగానికి బాసటగాను, అగ్రవర్ణపేదలకు ప్రభుత్వ పరమైన మద్దతును పెంచాలన్న లక్ష్యాలు అధికారపార్టీకి హఠాత్తుగా గుర్తుకు వచ్చాయి. . ఉత్తరాదిలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉద్యోగావకాశాలు, విద్యావకాశాలు అందిపుచ్చుకోలేకపోతున్న సామాన్య మధ్యతరగతి అగ్రవర్ణాల కుటుంబాలకు ఈ రిజర్వేషన్ ఆశలు మొలకెత్తిస్తోంది. ఎస్‌సి, ఎస్టీలు, బిసిల రిజర్వేషన్లకు భంగం వాటిల్లకుండా అగ్రవర్ణపేదలకు రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో ఉన్న ఎన్‌డిఎప్రభుత్వం ఈ బిల్లును చట్టరూపంలోనికి తెస్తే మళ్లీ కోర్టు సవాళ్లు ఎదుర్కొనాల్సి ఉంటుంది. దళిత క్రైస్తవులు, ముస్లింలకు రిజర్వేషన్లు తరిస్కరిస్తున్న ప్రభుత్వం ఇప్పటికిప్పుడు అగ్రవర్ణాల పేదలపై అంతప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో తమకు తెలుసని, కేవలం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంకు ప్రయోజనాలకోసమే నాలుగున్నరేళ్ల తర్వాత హఠాత్తుగా రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడుతున్నదని ప్రతిపక్షాల విమర్శలను కొట్టివేయలేం.. ఇపుడు వివిధ రాష్ట్రాల్లో కూడా కులపరమైన రిజర్వేషన్లకు పోరాటలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో మరట్వాడాలు, ధంగార్ రిజర్వేషన్లు, గుజరాత్‌లో పటీదార్ల రిజర్వేషన్లు, హర్యానాలో జాఠ్‌కులస్తులకు రిజర్వేషన్లు ఇలా ఎవరికి వారు తమకు రిజర్వేషన్లు కల్పించాలంటూ రోడ్డుకెక్కిన సంగతి తెలిసిందే. ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న ఎన్‌డిఎ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కోసం ఈ పదిశాతం కోటాను అమలు చేస్తే ఆ వర్గాల మనస్సుల్లో గూడుకట్టుకొని ఉంటారనడంలో సందేహం లేదు.

ప్రభుత్వ శాఖలు విద్యుత్ వాహనాలు సమీకరించాలన్న విధానంతో ఆ వాహనాల తయారీకి, ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహం అందడంతోపాటు కాలుష్యం కూడా అదుపులోకి వస్తుంది.



అరుణ్‌జైట్లీ
ఆర్థిక మంత్రి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంట బీమా పథకం రాఫెల్ లాంటి పెద్ద కుంభకోణమే.



ఉద్ధవ్ ఠాక్రే
శివసేన అధినేత

ప్రజావాక్కు



పడకేసిన ఆయుష్మాన్ పథకం

ప్రపంచంలోని అతిపెద్ద సంక్షేమపథకంగా పేరుగాంచినఆయుష్మాన్‌భవ పథకం ప్రారంభమై ఆరు నెలలు గడిచినా ఒక అంగుళం కూడా ముందుకు కదలలేదు. దేశ జనావళిలో 50 కోట్లమందికి మెరుగైన సదుపాయాలు లభ్యమవుతాయనితొలుతపథకం ఘనంగా ప్రకటించింది.అయితే అరకొర రుసుములు తమకు అక్కరలేదని దేశంలోని ప్రధాన ఆస్పత్రులు అన్ని ముఖం చాటేసాయి.సరైన సిబ్బంది, సదుపాయాలు లేని చిన్న చిన్న ఆస్పత్రులు మాత్రమే ముందుకు వస్తున్నాయి. వీటివలన సంక్లిష్టమైన రోగాలతో బాధపడేవారికి ఎలాంటి ఉపశమనం లభించదు. అంతకంటే దశాబ్దాలుగా పడకేసిన దేశంలోని నాలుగు లక్షల ప్రాథమిక ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులను ఇదే నిధులతో పునరుజ్జీవింపచేస్తే మంచి ఫలితం ఉంటుంది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆరోగ్య బీమా పథకాలు కార్పొరేట్ ఆస్పత్రులకు కాసులు కురిపించేవిగా తయారయ్యాయన్న నిజాన్ని ప్రభుత్వం గుర్తించాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

విద్యాశాఖలో తనిఖీలు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణప్రాంతాలలో ప్రభుత్వపాఠశాలలో కొందరు టీచర్లు పదేళ్లపాటు ఒకప్రాంతంలో పాతుకుపోయి పనిచేస్తున్నారు. మిగతా టీచర్లకు నాలుగేళ్లకు బదిలీలు అవుతున్నా వారు తమ పలుకుబడి ఉపయోగించి అక్కడే పనిచేస్తున్నారు. పాఠశాలనిధులను దుర్వినియోగపరచడం,జూనియర్ టీచర్లపై పెత్తనంచెలాయించడం,పాఠాలను చెప్పకుండాబడి బయోమెట్రిక్ విధానం సరిగ్గా పనిచేయకపోవడం వలన రోజులపాటు స్కూలుకు రాకుండా ఉంటున్నారు. జిల్లా విద్యాశాఖ స్కూళ్లలో తనిఖీలను సక్రమంగా నిర్వహించనందున వీరి ఆటలు చెల్లుతున్నాయి. ఇకనైనా బదిలీల విధానం ఉపాధ్యాయులు అందరికీ ఒకేలా వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

రైల్వేస్టేషన్లను అభివృద్ధిపరచాలి

దేశంలో పలు నగరాలలోని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు, సదుపాయాలు మెరుగుపరిచేందుకు రైల్వేశాఖ ఈ ఆర్థిక సంవత్సరాలు రెండువేల కోట్ల రూపాయలు కేటాయించింది. అయితే దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత రైల్వేస్టేషన్ల అభివృద్ధిపై రైల్వేశాఖ దృష్టి సారించడం లేదు. కేవలం ఆదాయం ఎక్కువగా వచ్చే పర్యాటక ప్రాంతం రైల్వే స్టేషన్లపైనే దృష్టి కేంద్రీకరించి, మిగతా రైల్వేస్టేషన్లను పట్టించుకోవడం లేదు.

- ఎన్.సురేష్‌కుమార్, హైదరాబాద్

నిర్లక్ష్యం నీడలో గురుకుల విద్యాలయాలు

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోగల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో శుచిశుభ్రత లేకపోవడం మూలానవిద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు.తాజాగా చిట్యాల మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సుమారు 25 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా విద్యార్థినులకు కుళ్లిపోయిన కూరగాయలతో వండిన కూరలను ఇవ్వడం వల్లనే వారు అనారోగ్యానికి గురైనట్లు ప్రాథమిక విచారణలోతేలింది. ప్రభుత్వం నుండి లక్షలాది రూపాయలు విద్యార్థుల భోజనానికి మంజూరు అవుతున్నా పౌష్టికాహారం అందచేయకుండా కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యతలేని పదార్థాలను కొనుగోలుచేసి విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ హాస్టళ్ల అన్నింటిపై కలెక్టర్ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

సంకల్పయాత్ర చారిత్రాత్మకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయకుల పాదయాత్రలకు, ప్రజాయాత్రలకు కొత్త అర్థాన్నిచ్చింది. గతంలో ఎన్నడో మహాత్మాగాంధీ తర్వాత వినోభాబావే, చంద్రశేఖర్ చేపట్టిన పాదయాత్రల్ని ఆధునిక కాలానికి పరిచయం చేసింది కీ.శే.రాజశేఖర్‌రెడ్డి. తర్వాత చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా ఆ సంప్రదాయాన్నే కొనసాగించారు. తద్వారా ప్రజాస్వామ్యంలో ప్రభువులైన ప్రజల వద్దకే వెళ్లడం, రోజుల తరబడీ నెలల తరబడీ వారితో నడవడం ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకోవడం మన రాష్ట్రానికి వన్నె తెచ్చింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

తీర్పులు ఎలా ఉండాలి?

రాజకీయం కపటమైనది. ప్రభుత్వాలను ఏర్పాటు చేయగల శక్తివంతమైన వ్యవస్థ అది. అది చట్టాలు చేస్తుంది. దానికి చిల్లులు పెడుతుంది. న్యాయాన్ని అందిస్తుంది. దానికి అన్యాయం చేయడానికి సిద్ధపడుతుంది. అనుకూలమైన తీర్పులకు హారతులు పడుతుంది. ప్రతికూలమైన పగలు చిందిస్తుంది. శబరిమల ఆలయంలో నేడు పుట్టుకు వచ్చిన కల్లోలం అటువంటిదే. ఆలయంలో స్త్రీల ప్రవేశాన్ని ఉన్నత న్యాయస్థానం అనుమతిస్తే అనేక శక్తులు ఆ తీర్పును వ్యతిరేకంగా అలజడులు సృష్టించాయి. అయితే అవేశక్తులు అయోధ్య కేసులో న్యాయస్థానం తీర్పుకై ఎదురుచూస్తున్నాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల తీరుతెన్నులు

ఎన్ని రుగ్మతులున్నా కూడా ఆ గ్రామాన్ని పాలించే వ్యక్తి దృక్పథం ఆలోచనా విధానం మీద వారి బతుకులు ఆధారపడి ఉంటాయి. 1993, 1994లో పంచాయతీ రాజ్‌చట్టాల ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగేవి. అప్పుడే ఊర్లకు కేంద్రం నుండి లక్ష రూపాయలు, ఫైనాన్స్ కమిషన్ నిధులు వస్తాయి. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముందస్తు ఎన్నికలు జరిపి వెంటనే పంచాయతీ ఎన్నికలు జరపాల్సిన అగత్యం ఏర్పడింది. ఎందుకంటే 93,94 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీ నిధులు రాబట్టుకోవాలంటే పంచాయతీ ఎన్నికలు జరపాలి. అదేవిధగా ఆచట్టం నిర్దేశించిన విధంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ,ఎస్టీలకు, మహిళలకు, ఒ.బి.సిలకు కూడా రిజర్వేషన్లు కల్పించబడ్డాయి.

డాక్టర్ ఆసయ్య,ఐఐఎస్

భారతదేశ ప్రజాస్వామ్యం విజయవంతమైనందుకు పంచాయతీ ఎన్నికలే ప్రామాణికత. ఈ ఎన్నికల తీరు ఎన్నుకోబడిన ప్రతినిధులను బట్టి ఆ రాష్ట్ర పాలకుల అభిష్టాలు వ్యక్తమవుతాయి. అదేవిధంగా అభివృద్ధికి కూడా గీటురాయిగా ఉంటాయి. ఎన్ని రుగ్మతులున్నా కూడా ఆ గ్రామాన్ని పాలించే వ్యక్తి దృక్పథం ఆలోచనా విధానం మీద వారి బతుకులు ఆధారపడి ఉంటాయి. 1993, 1994లో పంచాయతీ రాజ్‌చట్టాల ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగేవి. అప్పుడే ఊర్లకు కేంద్రం నుండి లక్ష రూపాయలు, ఫైనాన్స్ కమిషన్ నిధులు వస్తాయి. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముందస్తు ఎన్నికలు జరిపి వెంటనే పంచాయతీ ఎన్నికలు జరపాల్సిన అగత్యం ఏర్పడింది. ఎందుకంటే 93,94 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీ నిధులు రాబట్టుకోవాలంటే పంచాయతీ ఎన్నికలు జరపాలి. అదేవిధగా ఆచట్టం నిర్దేశించిన విధంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ,ఎస్టీలకు, మహిళలకు, ఒ.బి.సిలకు కూడా రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. రాష్ట్రజనాభా మొత్తం మూడు కోట్ల 59 లక్షల, 60వేలుకాగా ఇంకా ఇంచుమించు 69 శాతం మంది గ్రామాలలోనే జీవనం సాగిస్తూ వ్యవసాయం మీద ఆధారపడ్డారు. గ్రామీణుల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీలే కీలకం. గ్రామాల్లో జనాభా బడుగు, బలహీనవర్గాలతో కూడి ఉంటుంది. కనుక వారి జనాభా ప్రాతిపదికన ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించింది. తెలంగాణ రాష్ట్రంలో 12,571 గ్రామపంచాయతీలున్నాయి. వీటికి శివారు గ్రామాలు, జనం లేని గ్రామాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు గిరిజన తండాలను ఇటీవల పంచాయతీలుగా ప్రకటించిన అనంతరం మొత్తం 8,798 గ్రామపంచాయతీలున్నాయి. గతంలో వీటి సంఖ్య 12,751.వీటిలో సగం మహిళలకు రిజర్వేషన్లు 50శాతం కనుక 6378గ్రామపంచాతీయలు కేటాయించారు. మిగిలిన 6278 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా 1281 గ్రామపంచాయతీలు ఎస్టీలకు కేటాయించారు. వీటిలో 641 మహిళలకు చెందుతాయి. వందశాతం ఎస్టీలున్న గ్రామాలలో 1177 గ్రామపంచాయతీలున్నాయి. అందులో కూడా మహిళలకు 589 గ్రామపంచాయతీలను కేటాయించారు. అంటే తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డు ఏరియాలో ఉన్న 2458 గ్రామపంచాయతీలు ఎస్టీలకే కేటాయించారు. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో 10,293 గ్రామపంచాయతీలలో ఎస్సీలకు కేటాయించాలి. వీటిలో సగం మహిళలకు పోగా మిగిలిన 5,147 గ్రామపంచాయతీలు.ఇందులో ఎస్టీలకు 688కాగా ఇందులో సగం మహిళలకు 244 గ్రామపంచాయతీలను కేటాయించారు. అలాగే ఎస్సీలకు 2,113 గ్రామపంచాయతీలను కేటాయించారు.ఇందులో మహిళలకు 1057 గ్రామపంచాయతీలు , బి.సిలకు 1173 గ్రామపంచాయతీ సర్పంచులను రిజర్వు చేశారు. రిజర్వుడుకాని గ్రామపంచాయతీల సంఖ్య 5,147. వీటిలో మహిళలకు 2574 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులున్నాయి. అంటే మహిళలకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవుల్లో పెద్దపీటవేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ ఎన్నికలను బ్యాలెట్ పద్ధతి ప్రకారమే నిర్వహిస్తారు. ఎన్నికల నిర్వహణఖు 1,13,190 పోలింగ్ బూతులను ఏర్పాటు చేస్తారు. ఇందులో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 7270 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పంచా యతీల ఎన్నికలనంతరం జాతీయ ఎన్నికలు ఏప్రిల్-మే 2019న జరగనున్నాయి. కనుక రాష్ట్రమంతట ఏడాదిలో సగం ఎన్నికలకే కేటాయించినట్లు అవుతుంది. ఈ పంచాయతీ ఎన్నికలపై చాలా రాద్ధాంతం జరిగింది. చివరకు కొందరు రిజర్వేషన్లు బి.సిలకు జనాభా ప్రాతిపదికన కేటాయించలేదని హైకోర్టును ఆశ్రయించారు. కాని ఎన్నికల తేదీలు ప్రకటించి అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధం చేసుకొన్నాక వాయిదా వేయడంకానీ, రద్దు చేయడం కానీ జరగదని రాష్ట్రహైకోర్టు స్పష్టం చేసింది. కావున గ్రామీణ ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలంటే పదవులే అవసరం లేదు. పదవులుంటే మరింత అభివృద్ధికి చేరువ చేయవచ్చు. కులాల వారీగా ఏర్పడిన గూడేలు, తండాలను అభివృద్ధి చేయడానికి ఈ ఎన్నికలు ఒక మార్గనిర్దేశనం. ●




మాలిన్యమెరుగని మహనీయుడు!



మునిగంటి శత్రుఘ్నచారి

వారణాసిలోని రామ్‌నగర్‌లో శారదాప్రసాద్ శ్రీవాస్తవ, రాందులారి దంపతులకు అమ్మమ్మ గారింట్లో రెండవ సంతానంగా లాల్‌బహదూర్ శ్రీవాస్తవ జన్మించాడు. లాల్‌బహదూర్‌కు రెండు సంవత్సరాల వయసు వచ్చేటప్పటికి తండ్రికి డిప్యూటి తహసిల్‌దార్‌గా పదోన్నతి లభించింది. కానీ అప్పుడే దురదృష్టం వారినావరించింది. ప్లేగు వ్యాధి సోకి శారదాప్రసాద్ మరణించడం, అప్పుడు గర్భిణిగా ఉన్న భార్యకు మూడో సంతానంగా అమ్మాయి పుట్టడంతో ఆ కుటుంబం మరింత బీద స్థితికి చేరింది. లాల్‌బహదూర్ మొగల్‌సరాయిలో హరిష్‌చంద్ర హైస్కూల్‌లో ఏడవ తరగతిలో చేరాడు. ప్రతిరోజు గంగానది దాటాలి. పడవలో దాటడానికి అర్ధణా చార్జి. కానీ అత్యంత బీదరికం. తుండుగుడ్డ కట్టుకొని, బట్టల్ని మూటగా కట్టి, వాటి మధ్యలో పుస్తకాలు పెట్టుకొని తలపై పెట్టి, ప్రాణాలకు సైతం తెగించి ఆవలి వైపునకు దాటేవాడు. తోటి విద్యార్థులు, తలా ఒకరోజు చార్జి పెట్టుకుంటామన్నా వినేవాడు కాదు. అప్పటినుండే నిరాడంబరత అలవాటైంది. 1925లో బెనారస్‌లోని ఉన్నత విద్యాసంస్థ, కాశీ విద్యాపీఠ్ నుండి మొదటి బ్యాచ్‌లో తత్వశాస్త్రం, నీతి శాస్త్రాల నుండి ప్రథమ శ్రేణిలో డిగ్రీ పాసయ్యాడు. అందుకే అతనికి "శాస్త్రి' (పండితుడు) అనే బిరుదునిచ్చారు. ఆ రోజు నుండి లాల్‌బహదూర్ శాస్త్రి అయ్యాడు. శాస్త్రి కుటుంబానికి ఏవిధమైన స్వాతంత్ర్యోద్యమ నేపథ్యం లేనప్పటికీ అతనికి విద్య బోధించే ఉపాధ్యాయుడు ప్రసాద్ మిశ్ర ద్వారా దేశభక్తి నాటుకుంది. తరువాత బాలగంగాధర తిలక్, స్వామి వివేకానంద, గాంధీ, అనిబిసెంటు, మాలవ్య లాంటి వ్యక్తుల చరిత్ర, వారు దేశ స్వాతంత్ర ం గురించి చేస్తున్నటువంటి శ్రమ అధ్యయనం చేసాడు శాస్త్రి. గాంధీజీ పిలుపుకు ప్రేరణ పొంది, తరగతులు బహిష్కరించి సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు మొదటిసారిగా అరెస్టు అయ్యాడు. కానీ మైనరు అయినందున వెంటనే విడుదల చేసారు. శాస్త్రి లాలాలజపతిరాయ్ స్థాపించిన "సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్స్ సొసైటి" (లోక్‌సేవక్ మండల్)లో జీవిత కాలపు సభ్యత్వం తీసుకున్నాడు. గాంధీజీ ఆధ్వర్యంలో ముజఫర్‌పూర్ హరిజన వాడలో వారితో కలసి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నాడు. ఆ తరువాత ఆ సొసైటికి అధ్యక్షుడైనాడు. 1928 నాటికే స్వాతంత్ర్య ఉద్యమంలో, కాంగ్రెసులో చురుకైన నాయకుడిగా ఎదిగాడు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు రెండున్నర ఏళ్లు జైలుశిక్ష అనుభవించాడు. 1940లో స్వాతంత్ర్య ఉద్యమానికి మద్దతుగా వ్యక్తిగత సత్యాగ్రహం నిర్వహించినందుకు ఒక సంవత్సరం జైల్లో ఉన్నాడు. 1942 ఆగస్టు 8న దేశ వ్యాప్తంగా ఆంగ్లేయులు భారత్‌ను విడిచిపోవాలని క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు ఒక సంవత్సరం జైలు జీవితం గడిపాడు. అలహాబాదులో నెహ్రూ గృహమైన ఆనంద్ భవన్‌లో స్వాతంత్ర్య ఉద్యమకారులకు సూచనలు, సలహాలు ఇస్తూవారం రోజులు ఉపన్యాసాలు ఇచ్చినందుకు 1946 వరకు జైల్లో బంధించబడ్డాడు. ఈ విధంగా శాస్త్రి తన యవ్వనాన్ని 9 సంవత్సరాలు జైల్లో గడిపిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు. శాస్త్రిగారి మూడో రంగం రాజకీయం.స్వాతంత్ర్యం ప్రకటించగానే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ తన మంత్రివర్గంలో పోలీసు, రవాణా శాఖలను శాస్త్రికి ఇచ్చాడు. కానీ కేంద్ర మంత్రి వర్గంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న రఫీ అహ్మద్ నిష్క్రమణతో నెహ్రూ శాస్త్రిని పిలిపించుకొని ఆ స్థానంలో నియమించాడు. శాస్త్రి హయాంలోనే మొట్టమొదటిసారిగా మహిళా కండక్టర్లు నియమించబడ్డారు. 1950లో అదనంగా పోలీసు శాఖను చేపట్టాడు శాస్త్రి. జన సమూహాలను, అల్లర్లను చెదరగొట్టేందుకు లాఠీచార్జికి బదులుగా వాటర్ జెట్‌లను ప్రవేశపెట్టారు శాస్త్రిగారు. 1951లో నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు శాస్త్రిని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటికి కార్యదర్శిగా నియమించాడు. ఎన్నికల ప్రచారం, కార్యకలాపాలు, అభ్యర్థుల ఎంపిక బాధ్యతలు వహించి 1952, 1957, 1962 ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి శాస్త్రి కృషి ఎంతో దోహదపడింది. 1956లో తమిళనాడులో 26.11.1956 నాడు అరియాలూరులో రూలు దుర్ఘటన జరిగింది. దానికి బాధ్యత వహిస్తూ శాస్త్రి 27.11.1956 నాడు రాష్ట్రపతికి, రైల్వే మంత్రి పదవికి రాజీనామా సమర్పించి రాష్ట్రపతి భవన్ నుండి బయటకు వచ్చారు. తన అధికార వాహన డ్రైవర్ చూసి, కారు డోర్ తెరిచి నిలబడ్డాడు. కానీ శాస్త్రి కార్లో కూర్చోకుండా ప్రైవేట్ ఆటోలో ఇంటికి వెళ్లిపోయారు. ఓ దుర్ఘటన జరిగినప్పుడు సంబంధిత మంత్రి రాజీనామా చేయడం బహుశ భారత రాజకీయ చరిత్రలో ఇదే ప్రథమం, చివరిది అనుకుంటా.1964లో అప్పటి ప్రధాని నెహ్రూ అకాల మరణం తరువాత ప్రధాని పదవికి శాస్త్రి, మొరార్జి ఇద్దరు ఉన్నారు. కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కామరాజ్ సోషలిస్టు భావాలున్న శాస్త్రికే మద్దతు పలికి, జూన్ 9, 1964 రోజున శాస్త్రిని ప్రధానిగా చేసారు. కానీ అప్పటికే దేశంలో తీవ్రమైన ఆహార సమస్య వుంది. తాత్కాలికంగా పరిష్కరించడానికి విదేశాల నుండి ఆహారాన్ని దిగుమతి చేసుకొని, దీర్ఘకాలిక పరిష్కారానికి దేశంలో వ్యవసాయ విప్లవానికి (గ్రీన్ రెవల్యూషన్)కు బాటలుపరిచారు. నెహ్రూ మంత్రివర్గంలోని మంత్రులందరికి స్థానం కల్పించి, ఎవరికీ అసంతృప్తి లేకుండా చేసాడు. టి.టి.క్రిష్ణమాచారికి ఆర్థిక శాఖ, చవాన్‌కు రక్షణశాఖ, స్వరన్‌సింగ్‌కు విదేశీ శాఖ, నందాకు హోంశాఖ, ఇందిరకు సమాచార పౌర సంబంధాల శాఖలను కేటాయించాడు. 1965లో మరో విపత్తు వచ్చింది. అక్టోబరు 19న పాకిస్థాన్‌తో యుద్ధం మొదలైంది. 1962లో మనం చైనాతో జరిగిన యుద్ధంలో సైనిక, రక్షణ రంగ పరంగ చాలా నష్టపోయాం. ఇది అదనుగా చూసుకొని పాకిస్థాన్ తక్కువ అంచనా వేసింది. కానీ శాస్త్రి సారథ్యంలో మన సైన్యం ఎంతో దీటుగా, ధాటిగా, వీరోచితంగా ఎదుర్కొని పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమికొట్టింది. ఆహార సమస్య తీరినందుకు, పాక్‌ను ఓడించినందుకు శాస్త్రి "జై జవాన్ జై కిసాన్" అనే నినాదాన్ని అందించారు. రష్యా ముందడుగుతో తాష్కంటులో శాస్త్రికి పాక్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌ల ఒడంబడికను ఏర్పాటు చేసింది. 10-1-1966 రోజున ఇద్దరు సంతకాలు చేసారు. కానీ 11న శాస్త్రి అక్కడే అకాల మృత్యువాత పడ్డారు. ఆయనమృత్యువుపై ఇప్పటికీ మన భారతీయులకు అనుమానం ఉంది. కానీ శాస్త్రి చనిపోయినప్పుడు భారతీయులే కాక ప్రపంచ నాయకులు అనుకున్నది ఒక్కటే మాట "18 సంవత్సరాలు పరిపాలించిన నెహ్రూ కంటే 18 నెలలు పరిపాలించిన నెహ్రూ బెటర్" అని. అక్టోబరు 2 అనగానే గాంధీ జయంతి అనుకుంటారుగానీ, కానీ అదే రోజు శాస్త్రి జయంతి అని చాలా మందికి తెలియదు. కనీసం 2-10-2004న ఆయన శత జయంతిని కూడా భారీగా జరపలేదు. జనవరి 11ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను తలచుకొని నీరాజనాలు అర్పించడం మన కనీస కర్తవ్యం. ●



నేడు లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతి

ఆదివాసుల ఆత్మపరిశోధకుడు డార్ఫ్



గుమ్మడి లక్ష్మీనారాయణ

మనదేశంలో ఆదిమ జాతులపై నిరంతర పరిశోధనలు జరిపిన భారత తొలి మానవ పరిణామశాస్త్రవేత్త హైమండార్ఫ్. ఆదిమ గిరిజనులైన చెంచులు, గోండులు, కోలాం, కోయలపై అవిశ్రాంతంగా పరిశోధనలు జరుపుతూ, ఆదివాసుల అభ్యున్నతికి కృషి చేసిన మానవీయుడు హైమండార్ఫ్. ఆయన విస్తృత పరిశోధనల్లో భాగంగా క్షేత్ర పర్యనటకు తోడుగా సతీమణి బెట్టి ఎలిజబెత్ సహకారం ఆయన విజయానికి తోడ్పడింది. ఆదివాసీలపై సిద్ధం చేసిన అధ్యయన నివేదికలను హైదరాబాద్‌లోని నిజాం ప్రభువుకు సమర్పించే సందర్భంలో ఎలిజబెత్ అకాల మరణం చెందారు. ఆమె కోరిక మేరకు నాటి ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయిలోగిరిజన సాంప్రదాయంగా ఖననం చేసి, సమాధి నిర్మించారు. డార్ఫ్ కూడా తన చివరి కోరికగా బతికుండగానే బెట్టి సమాధి పక్కనే తానూ సమాధి నిర్మించుకున్నాడు. డార్ఫ్ లండన్‌లో (1995)లో మరణించిన 17ఏళ్ల తర్వాత తండ్రి చివరికోరిక తీర్చేందుకు 2012 ఫిబ్రవరి 20 రోజున కొడుకు నికోలస్, కోడలు సారా, మనవడు హైమండార్ఫ్, మిత్రుడు ఫ్రేసన్‌తో కలిసి తల్లి సమాధి పక్కనే కర్మకాండ నిర్వహించారు. ఇది డార్ఫ్‌కు గోండులతో పెనవేసుకున్నఆత్మీయబంధానికి నిదర్శనం. ఆస్ట్రియా రాచరిక వంశంలో 1909, జూన్ 15న పుట్టిన ఆగర్భశ్రీమంతుడు క్రిస్టాఫ్‌ఫాన్ ఫ్యూరర్ హైమండార్ఫ్ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు చదివి భారత్‌పై మక్కువ పెంచుకున్నాడు. మొదట ఆగ్నేయాసియా గిరిజనులపై అధ్యయనానికి గెల్డర్న్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాడు. 1936లో మానవ పరిణామశాస్త్ర అధ్యయనానికి ఈశాన్య భారతంలోని నాగా (గిరిజను)లను మొదట ఎంచుకున్న డార్ఫ్ అనుబంధం జీవితాంతం ఆదివాసులతో కొనసాగింది. జీవితాంతం ఆదివాసులతోనే కొనసాగింది.రెండవ ప్రపంచ యుద్ధం నాటికి నాజీ జర్మనీ పాస్‌పోర్ట్‌తో దేశంలో ఉన్న నేరానికి బ్రిటిష్ ప్రభుత్వం ఆయన్ను అరెస్టు చేసి, నిజాం సంస్థానానికి పంపించింది. నిజాం దార్ఫ్‌ను గిరిజన వ్యవహారాలపై ప్రత్యేక సలహాదారునిగా నియమించాడు. అలా హైమండార్ఫ్‌కు పడ్డ శిక్ష మన ఆదివాసులకు వరమైందనే చెప్పవచ్చు. భార్య బెట్టి ఎలిజబెత్‌తో కలిసి భారత ఆదివాసుల సామాజిక జీవిత అధ్యయనాన్ని, బలహీనవర్గాల ప్రజలకు మేలు చేయడానికి జీవిత లక్ష్యంగా ఎంచుకున్న విలక్షణ పరిశోధకుడు డార్ఫ్. 1938-39 మధ్య నల్లమల అడవుల్లోని చెంచులు, కొండరెడ్లపై డార్ఫ్ అధ్యయనం చేపట్టారు. ఆ తదుపరి ఆయన కార్యక్షేత్రం ఆదిలాబాద్ గోండు గూడేలకు మారింది. నిత్యం చెంచుపెంటలు, గోండుగూడేల ఆవాసాలే తమ నివాసాలుగా, వారి సంస్కృతీ, సాంప్రదాయాలు, గిరిజన జీవనంలో లీనమవుతూ బెట్టి-దార్ఫ్‌ల క్షేత్రపర్యటనలు కొనసాగడం విశేషం. జల్-జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీ వీరుడు కొమరంభీం చేసిన తిరుగుబాటు (1938-40) నిజాం ప్రభుత్వాన్ని కుదిపివేసింది. దీనికి కారణం మైదాన ప్రాంత పట్టేదార్లు, షావుకార్లు, అధికారులేనని తేలింది. వారి దోపిడీని నిర్మూలించనిదే ఆదివాసులకు బతుకులేదని డార్ఫ్ గ్రహించాడు. నిజాం సర్కార్‌కు ప్రత్యేక సలహాదారునిగా ఉంటూనే స్వయంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు. వీటిలో ముఖ్యమైనవి భూపంపిణీ, గిరిజనులకు భూమి, అటవీ వనరులే జీవనాధారాలు కనుక పోడు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి సాధించాడు. 1944-48 మధ్యకాలంలో ఆదిలాబాద్ జిల్లా జైనూరు ప్రాంతంలో 47వేల ఎకరాల అడవిని నరికించి మొత్తంగా 1,60,000 ఎకరాల భూమిని పదివేల గిరిజన కుటుంబాలకు పంచిపెట్టారు. 1948-54 మధ్యకాలంలో డార్ఫ్‌కృషి వల్లనే గోండు పటేళ్లు వందల ఎకరాల భూమిని పొందగలిగారు. నిజాం ప్రత్యేక సలహాదారు హోదాను ఉపయోగించి డార్ఫ్ గిరిజనుల రక్షణ కోసం, విద్య కోసం పలు సంస్కరణలకు పూనుకున్నాడు. డార్ఫ్ కృషి మూలంగా 100 దాకా గిరిజన పాఠశాలలు ఏర్పడ్డాయి. జిల్లావ్యాప్తంగా ఏర్పడ్డ ఈ పాఠశాలల్లో గోండి భాషలోనే విద్యాబోధనకు శ్రీకారం చుట్టారు. గిరిజన ప్రాంతాల్లో అటవీ హక్కులను రక్షించే విధంగా బ్రిటిష్ పాలకులు భూబదలాయింపుల చట్టం 1915ను ప్రవేశపెట్టగా దానికి బదులుగా నైజాం 1947లో 'దస్తూర్-ఉల్- అమాల్' (1356పస్లీ) జారీ చేశాడు. ఇది డార్ఫ్ పర్యవేక్షణలో సంస్కరించబడి భూబదలాయింపు చట్టం 1959 వచ్చింది. ఇప్పుడు 1/70 చట్టంగా మారింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నోటిఫైడ్ గ్రామాలు మొత్తం 5948 షెడ్యూల్డ్ ఏజెన్సీ గ్రామాలుగా మారాయి. అయినప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్షరజ్ఞానం కొరవడిన ఆదివాసీలు భూరక్షణ చట్టాలు, వారి హక్కులను అంత సులభంగా అర్థం చేసుకొని అభివృద్ధి చెందడం సాధ్యమా?అని డార్ఫ్ ఆవేదన కూడా వెలిబుచ్చారు. ఇప్పటికీ డార్ఫ్ కలలు, ఆదివాసుల పోరాట ఫలితాలు అడియాశలుగా మిగిలాయి.డార్ఫ్ తన పదవీకాలంలో, పదవీ విరమణ అనంతరం ఆదివాసులపై ఐదు పరిశోధన గ్రంథాలు రచించారు. అవి ప్రధానంగా చెంచులు, గోండులు, కోయలపై రాసిన పరిశోధక గ్రంథాలు. ఆదవాసీల జీవితాల్లో మెరుగైన అభ్యున్నతిని కాంక్షించిన వారి తొలి ఆత్మబంధువు డార్ఫ్. తన జీవిత చరమాంకం వారితోనే గడిపిన హైమండార్ఫ్ లండన్‌లో 1995, జనవరి 11న తుదిశ్వాస విడిచారు. అతని చివరి కోరిక నెరవేరడానికి 2012లో డార్ఫ్ అస్థికలను మార్లవాయిలోనే ప్రతిష్టించడం గోండుల ఆత్మీయతకు ప్రతీక. ●



నేడు హైమండార్ఫ్ వర్ధంతి

పట్టు సింగారాలు






ఫ్యాషన్

సంక్రాంతి పండగ వచ్చేసింది. ఇది పెద్ద పండగ కాబట్టి అల్లుళ్లు, ఆడపిల్లలతో ప్రతి ఇళ్లు కలకలలాడుతుంటుంది. మహిళలు మిగతా పండగలకు మామూలు చీరలు కొనుక్కున్నా ఈ పండగకి పట్టుచీరలు కొనడానికే మక్కువ చూపుతారు. మరి అందర్నీ ఆకట్టుకునే పట్టుచీర మీది కావాలంటే నాలుగు షాపులు తిరిగి సెలక్ట్ చేసుకోవాలి. మరి ఆలస్యమెందుకిక. మీకు నచ్చిన పట్టుచీరను కొని మీ ఇంటిని సంక్రాతి శోభతో నింపండి.



సౌందర్య ప్రియ కలబంద



ప్రకృతి మనకు ప్రసాదించిన అమూల్యమైన మూలిక కలబంద. సాధారణంగా దీనిని గార్డెన్‌లో అందంకోసమే పెంచుతుంటారు చాలామంది. కొంతమంది కొత్తగా కట్టిన ఇళ్లకు, భవంతులకు కూడా దీన్ని దృష్టి దోషనివారణ కోసం కడుతుంటారు. ఒక చిన్న మొక్కను తెచ్చి మీ పెరటిలో నాటి అప్పుడప్పుడూ నీళ్లు పోసినా ఏపుగా ఎదుగుతుంది. ఇంత సులువుగా పెరిగే మొక్కతో మనకెన్ని ప్రయోజనాలున్నాయో తెలుసుకుందామా!

కలబంద శరీర ఆరోగ్యానికీ, గాయాలు మాన్పడానికి, చర్మరోగాలు నివారించడానికి, చర్మసౌందర్యాన్ని వృద్ధిచేయడానికి ఉపయోగ పడుతుంది. కీళ్లనొప్పులు, మధుమేహవ్యాధి, గుండెపోటు, రక్తపోటు, కిడ్నీ సమస్యలు, కాలేయ సమస్యలు నివారించడానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది.

◆ కలబంద మట్టని చీల్చితే గుజ్జు వంటి పదార్థం వస్తుంది. దానిని రోజూ ముఖానికి రాసుకుంటే ముఖం మీది మచ్చలూ, గంట్లూ పోయి ముఖం నాజూకుగా తయారవుతుంది.

◆ రోజూ 10మి.లీ. కలబంద రసాన్ని తాగితే చర్మవ్యాధులు దరికి చేరవు. చర్మం ప్రకాశ వంతంగా ఉంటుంది.

◆ దీని గుజ్జును రాసుకొంటుంటే వయస్సు ద్వారా శరీరానికి వచ్చిన ముడతలు తగ్గుతాయి.

◆ దీనితో ముఖం మీది మొటిమలు పూర్తిగా తగ్గిపోతాయి. వాటి తాలూకూ మచ్చల్ని కూడా కలబందతో పోగొట్టవచ్చు.

◆ పసుపుతో కలిపి నూరిన ముద్దను ఎండకు నల్లబడిన చర్మంపై రాస్తే తెల్లబడుతుంది. శరీరంపై ఉండే జిడ్డుతనాన్ని కూడా తగ్గిస్తుంది.

◆ పెరుగుతో కలిపి తలకు పట్టించి ఒక అరగంట తర్వాత స్నానం చేస్తుంటే జుట్టు వత్తుగానూ, అందంగాను పెరుగుతుంది. జిడ్డుగా ఉండే జుట్టు కలవారు పైన చెప్పిన మిశ్రమంలో పుల్లర్స్ ఎర్త్‌ను కూడా కలుపుకోవాలి.

◆ ఒక కలబంద మట్టకు ఆముదం రాసి మీ ఇంట్లో ట్యూబ్‌లైట్‌కు దగ్గరగా వ్రేలాడకట్టండి. దోమలు మొదలైన కీటకాలు వాటికి అంటుకుని చనిపోతాయి.

◆ శరీరం కాలినప్పుడు కలబంద ఆకురసాన్ని వ్రాస్తే అది పుండును తగ్గించడమే కాక మచ్చ పడకుండా చేస్తుంది.

◆ లంగోటాల వల్ల ఒరుసుకొనిపోయి తొడలపై పుండు ఏర్పడితే కలబంద రసంలో బాదం నూనెను కలిపి గాయాలకు రాయాలి. బాధ తగ్గి పుండ్లు త్వరగా మానిపోతాయి.

◆ చెప్పులు కరిచినప్పుడు, పురుగులు కరిచి నప్పుడు ఏర్పడ్డ గాయాలకి కలబంద రసం రాస్తే నొప్పి, గాయం కూడా తగ్గుతాయి.

◆ చిన్నదెబ్బలకి, తెగినప్పుడూ, చర్మం కొట్టుకొనిపోయినప్పుడు దీనిని రాస్తే ఇన్‌ఫెక్షన్ రాకుండా అరికడుతుంది.

పరీక్ష

కలబందకు ఏ దుర్గుణాలూ లేవు కనుక అందరూ వాడవచ్చు. అయినా ప్రతీవారూ ఒక చిన్న పరీక్ష చేసుకోవాలి. మీ శరీరం పై ఎక్కడో ఒక చిన్న ప్రదేశంలో కలబందను కొంచెం వ్రాసి పదినిమిషాలు చూడాలి. దానివల్ల ఎలర్జీ రాకపోతే నిరభ్యంతరంగా దీనిని వాడవచ్చు. ❒



పోషకాహారంతోనే శిశువు ఆరోగ్యం

గర్భిణిగా ఉన్నప్పుడు ఇద్దరికి సరిపోయే ఆహారాన్ని తీసుకోవాలి కాబట్టి ఆకలి అధికంగానే ఉంటుంది. అయితే గర్భంలోని శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆహారపదార్థాలు తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారపదార్థాల ప్రభావం తల్లిమీదకంటే గర్భస్థ శిశువు మీదనే అధికంగా ఉంటుందంటున్నారు గైనకాలజిస్టులు. ఈ సమయంలో ఎలాంటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలో కొన్ని వివరాలు చెబుతున్నారు. అవి...

◆ సరిగా ఉడకని, సగం ఉడికిన మాంసాహారం మంచిదికాదు. ఇలాంటి ఆహారపదార్థంలో ఉండే క్రిములు తల్లిమీదకంటే కడుపులోని శిశువుమీద ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి.

◆ చేపలు, రొయ్యలులాంటి జలచర ఆహారానికీ దూరంగా ఉండాలి.

◆ సరిగా కడగని లేదా అసలు కడగని పండ్లు తినకూడదు. పచ్చికూర గాయలకూ దూరంగానే ఉండండి. లేకపోతే వీటిమీద ఉండే పురుగుల మందుల అవశేషాలు కడుపులోని లేతప్రాణం మీద విపరీత ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది.

సరిగా కడగని, ఉడికించని ఆహార పదార్థాలమీద ఉండే పురుగుగుడ్లు ఇన్ఫెక్షన్లకు, రక్తలేమికి దారితీస్తాయి.

◆ అలాగే సరిగా మూతపెట్టని, నిలువ ఆహార పదార్థాలను తీసుకోకపోవడమే ఉత్తమం. పండ్లరసాలను కూడా వీలయినంత వరకు ఎప్పటి కప్పుడు తాజాగా ఇంట్లో చేసుకుని తాగాలి. తయారుచేసిన తరువాత ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా తాగడం ఉత్తమం.

◆ పండ్లు రసం తీసుకుని తాగడం కంటే పండుగానే తినడం వల్ల దాంట్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియ ఇతర జీవక్రియలు సక్రమంగా జరగడానికి దోహదపడుతుంది.



◆ పాలుకానీ, జున్నుకానీ ఎక్కువసేపు మరిగించిన తరువాతే తీసుకోవాలి.

సరిగా మరిగించని పాలు, జున్నుల్లో ఉండే బ్యాక్టీరియా వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

◆ తాగే నీటి విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వచ్ఛమైన నీటిని తీసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. ❒

ముత్యాల ముగ్గులు




టి.యమ్.దమయంతి,
సనత్‌నగర్, హైదరాబాద్

21 చుక్కలు
10 వరకు
సరిచుక్కలు



కట్టమూరి సుభాషిణి,
బాడీపేట
గుంటూరు

19 చుక్కలు
19 వరుసలు



కె. నిర్మలాబాయి,
మధురానగర్ కాలని,
రామంతపూర్, హైదరాబాద్

13 చుక్కలు,
7 వచ్చేవరకు
మధ్యచుక్కలు

27వ పాశురం

**కూడారై వెల్లుమ్‌శీర్ గోవిన్దా! ఉందన్నై
ప్పాడి పఱైకొణ్డు యామ్ పెఱు శమ్మానమ్
నాడుపుకళుమ్ పరిశినాల్ నన్డాక,
శూడగమే యెన్డనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడైయుడుప్పోమ్ అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్‌తు ముళంగ్గై వళివార
కూడియిరున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్॥**

ఇరవై ఏడవ పాట

**క్రూరుడైనను నినుకూడి సేవింపకోరు
గోపాల నీ గొప్ప మహిమ చేత
గోవింద నిను కొలచి గొప్ప వరములపొంది
లోకమంతట ఖ్యాతిగాంచినాము
చేతగాజులు తొడిగి, చెవులకమ్మలు తొడిగి**



తిరుప్పావై

**అరవంకీలు తొడిగి, హారముల తొడిగి
కాలగజ్జెలు తొడిగి కడియముల తొడిగి
పట్టు వస్త్రము కట్టి ఆపైన పాల అన్నము వండి
నెయ్యి మోచేయి కారునట్లు ఆరగించి ఆడిపాడి
కలసి ఉండాలి ఇకపైన కృష్ణ మనము
లోకులందరు మా గొప్పతనము మెచ్చుచుండ
మేము నోచిన మా నోము పండుచుండ !**

భావం: శత్రువులను జయించు వాడా, కళ్యాణ గుణ సంపదలు కలవాడా, గోవిందాయను నామము గలవాడా, 'పర'యను సాధనము పొందుతాము. లోకమంతయు ప్రశంసించు మాదిరిగా మాకు ఈ వస్తువులిమ్ము. చెవులకు దిద్దులు, చేతికి కంకణములు, దండకడియములు అనేక రకములైన ఆభరణములు మాకుండాలి. అందమైన వస్త్రములుండాలి. రుచికరమైన పరమాన్నము, పాలతో నెయ్యి బాగా వేసి మోచేతిదాకా కారునట్లుండవలెను. నీతో కలిసి ఆరగించాలి. అదే మాకు సుఖము. సంతోషము అంటూ గోపికలు తమ ప్రతిఫలమును తెలుపుతున్నారు.

ఫలం: జనన, మరణ ఝంఝూటం తప్పటం కొరకు ❒

భారతీయుడు 2లో సౌత్ కొరియన్ నటి

లోకనాయకుడు కమల్‌హాసన్ , శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారతీయుడు 2 చిత్రం తొలి షెడ్యూల్ ఈనెల 18 నుంచి చెన్నైలో జరగనుంది.. ఈ షెడ్యూల్ తర్వాత



పొలాచ్చి, ఎపి, తైవాన్, ఉక్రెయిన్‌లో చిత్రం మిగతా చిత్రీకరణ జరగనుంది.. ఈచిత్రంలో సౌత్ కొరియన్ నటి సుజి బే ముఖ్యపాత్రలో నటించనుందని సమాచారం.. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ నిర్మించనున్న ఈచిత్రంలో కమల్ సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అనిరుధ్ సంగీతం అంది స్తున్నారు..



ప్రతి అమ్మాయికి కనెక్ట్ అయ్యే సినిమా

మహానటి చిత్రంతో మెప్పించి అందరిలో శభాష్ అన్పించుకున్న హీరోయిన్ కీర్తిసురేష్.. .ఆమె ప్రధాన పాత్రలో ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కొత్త చిత్రం గురువారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైంది.. నరేంద్ర దర్శకత్వంలో మహేష్ కోనేరు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తొలిసన్నివేశానికి నందమూరి కళ్యాణ్‌రామ్ క్లాప్‌ఇచ్చారు.. డైరెక్టర్ వెంకీ అట్లూరి, నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. తొలిసన్నివేశానికి హరీశ్ శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.. కీర్తి సురేష్ మాట్లాడుతూ తెలుగులోమహానటి తర్వాత నటిస్తున్న సినిమా ..మహిళా ప్రధానమైన చిత్రంలో నటించటం హ్యాపీగా ఉందన్నారు. ప్రతి అమ్మాయికి కనెక్ట్ అయ్యే సినిమా అన్నారు.. ఎక్కువభాగం సినిమా యుఎస్‌లో చిత్రీకరణ జరుపుకోనుందని తెలిపారు. డైరెక్టర్ నరే ంద్ర మంచి కథను సిద్ధం చేశారన్నారు. తప్పకుండా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరవుతాననే నమ్మకం ఉందన్నారు. .కార్యక్రమంలో దర్శకుడు నరేంద్ర, నిర్మాత మహేష్ కోనేరు, మ్యూజిక్ డైరెక్టర్ కల్యాణ్ కోడూరి తదితరులున్నారు.

అభిమానిగా ఫీలై సినిమా చేస్తా



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, కియారా అద్వానీ హీరో హీరోయిన్లుగా బోయపాటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం వినయ విధేయ రామ.. డివివి దానయ్య నిర్మించిన ఈచిత్రం సంక్రాంతికి కానుగా జనవరి 11న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు బోయపాటి శ్రీను మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలు.. మీకోసం...

అభిమానుల వరకు చేర్చాలంటే ఆర్టిస్టు నన్ను నమ్మాలి.. వాళ్లు నన్ను నమ్మాలంటే వాళ్లకన్నా ముందు నేను పదింతలు ఎక్సర్‌సైజ్ చేసి, వాళ్లను ఇన్‌స్పైర్ చేయగలగాలి.. ఈ ప్రాసెస్‌లో ఆర్టిస్టుల కన్నా కథలో నేనే ఎక్కువగా ఇన్వాల్వ్ అవుతాను.. కథ చెప్పేటపుడే ఎఫెక్ట్స్‌తో సహా ఎక్స్‌ప్లైన్ చేస్తాను.మాస్ , ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు సినిమాలో ఒక కొత్త పాయింట్‌ను రైజ్ చేశాం.. అది ఆడియెన్స్‌కు రీచ్ అవుతుంది. సినిమాలో క్యారెక్టర్లు కూడ ఎవరూ అందు బాటులో ఉన్నారో వారిని తీసుకోవటం జరగలేదు.. ఒక ఐఎఎస్ ఆఫీసర్, హీరోకి పెద్దన్న అన్నపుడు ..ఎవరిని తీసుకున్నా ఈ క్యారెక్టర్‌లో పర్ఫెక్ట్‌గా సింక్ అవ్వాలి.. అందుకే ప్రశాంత్ అలా వరుసగా ఏజ్ దగ్గరి నుంచి పెర్ఫామెన్స్ లెవెల్స్ వరకు ప్రతిదీ క్షుణ్ణంగా ఆలోచించి డిసెషన్ తీసుకోవటం జరిగింది. వివేక్ ఒబెరాయ్‌గారిని కలిసినపుడు ఆయన నేను చేయను.. నేను రక్తచరిత్ర సినిమా చేశాను.. మళ్లీ అదేస్థాయి సినిమా అయితే తప్ప .. నేను ఆలోచించనండి అని చెప్పాడు.. సరేసర్.. మీరు చేయకండి కానీ ఒకసారి క్యారెక్టర్ వినండి. అని చెప్పా.. అంతే విన్నాడో లేదో..డేట్స్ ఇచ్చేశాడు.. అదే కమిట్ మెంట్‌తో వచ్చాడు..చేసేశాడు..వెళ్లిపోయాడు..

నాదృష్టిలో సినిమా అంటే కలర్‌ఫుల్‌గా ఉండాలి.అందుకే ఎక్కువగా అర్బన్ బ్యాక్‌డ్రాప్‌లో కథల్ని ఎంచుకుంటాను.. అందుకే ప్రతిసినిమాలో రిచ్ ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్పిస్తుందేమో... ఏసినిమాకైనా ప్రొడ్యూసర్‌దే ప్రధాన పాత్ర.. జ్యూస్ నాదైనా మంచి గ్లాస్ ఉండాలి.. అందుకే రామ్‌చరణ్ నాకు డివివి గారైతేనే బెటర్ అని చెప్పటం జరిగింది.. సినిమా ఈరోజు ఇంత అద్భుతంగా వచ్చిందంటే అది ఆయన వల్లే పాసిబుల్ అయింది.. నాకు రామ్‌చరణ్‌లో ఎక్కువగా నచ్చింది ఒక్కటే. ఆయనకీ అసలు తృప్తి ఉండదు.. ఎంత సాధించినా ఇంకా ఏదో చేయాలి అనుకుంటూ .. సినిమా సినిమాకు ఎదుగుతూ ఉంటాడు.. ఇంకా ఆశగా చూస్తూనే ఉంటాడు.. నేను చిన్న సినిమాలు చేయలేను.. నా నుంచి ఆడియెన్స్ ఏదైతే ఆశిస్తారో అది 100శాతం ఇవ్వాలి అనే నేను అనుకుంటా.. అవతల ఎక్స్‌పెక్టేషన్స్ ఒకలా ఉండి.. మన ప్రొడక్ట్ ఇంకోలా ఉంటే మ్యాచ్ అవ్వదు.. అందుకే నేను చిన్న సినిమాలు చేయను.. ఒకవేళ నేను బయోపిక్ చేసినా..అందులో కూడ దమ్ము కంపల్సరీగా ఉంటుంది.

ఏ హీరోతో సినిమా చేసినా,, ఆ హీరోకి అభిమానినై చేస్తా.. చరణ్‌కోసం సినిమా రాసుకున్నపుడు కూడ ఫ్రంట్ సీట్‌లో కూర్చుని చూస్తున్నట్టుగా ఫీలై కథరాసుకున్నా.. ప్రతి హీరోకి అదే చేస్తా.. ఇది కూడ అలాంటి సినిమానే.

వినయం విధేయత ఉంది కాబట్టే రాముడయ్యాడు.. ఈ రాముడు ఫ్యామిలీ పట్ల విధేయుడు.. ఆ విధేయత ఏ స్థాయిలో ఉంటుందనేది మీరు సినిమాలో చూస్తారు.

ఈసినిమా ట్రైలర్‌లో రామ్‌చరణ్ కటౌట్ చూస్తుంటే..ఐరన్ మ్యాన్‌లా కన్పిస్తున్నాడు.. ఆ బాడీలో ఈ రోజు ఉన్న మెచ్యూరిటీ నాలుగేళ్ల క్రితం లేదు.. అందుకే పర్ఫెక్షన్ కోసం టైమ్ తీసుకోవాల్సి వచ్చింది..ఈసినిమాక ఇదే కరెక్ట్ టైం..

నేను చేసిన సినిమాలు భద్ర నుంచి బిగిన్ అయితే వినయ విధేయ రామ వరకు ఫ్యామిలీ ఎమోషన్స్‌కే ఫస్ట్ ఫౌండేషన్ ఉంటుంది.. ఆ తర్వాతే సొసైటీ గురించి..కథలో ఇంకా స్కోప్ ఉందనుకుంటే తక్కిన విషయాల గురించి ఆలోచిస్తా.

అజర్‌బైజాన్ సీక్వెన్స్ ప్రిపేర్ చేసుకుని రామ్‌చరణ్‌కి కథ చెప్పినపుడు, అప్పటికే 2 నెలల కాన్న ఎక్కువ టైం లేదు.. ఇప్పట్లో కష్టం అని నాకు తెలిసినా,,మీరు చేసేస్తారు అని ఒక మాట అనేసి వెళ్లిపోయా.. ఆయన కూడ ఆ మాటను అలాగే తీసుకుఇ , నన్ను నమ్మాడు కాబట్టి అంతలా కష్టపడ్డాడు.. వినయ విదేయ రామ విజన్ నుంచి విజువల్ వరకు ఉన్న మెయిన్ కనెక్టివిటీ రామ్ చరణ్.. ఆయన లేకపోతే ఇది సాధ్యపడేది కాదు. సినిమా అంటే పండుగ.. పండుగని

ప్రస్టేషన్‌లోనూ కామెడీ.. అదే ఎఫ్2 స్పెషాలిటీ

సమస్య వచ్చినా, ఒత్తిడి పెరిగినా ఏం చేయాలి? ఈ ప్రశ్నకు విక్టరీ వెంకటేష్ తనదైన శైలిలో జవాబు ఇచ్చారు. ప్రకృతితో సహజీవంన ప్రస్టేషన్ తగ్గిస్తుది.. వేకువజామున సూర్య కిరణాలు చూడటం, ప్రకృతిని సందర్శించటం, నిత్యవ్యాపకాలోల మంచిని, మానవతను , ఈగోలకు అతీతంగా పెంపొందించుకోవటమే ప్రస్టేషన్‌కు సరైన మందు.. అని తనదైన శైలిలో చెప్పారాయన.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, వెంకటేష్ హీరోలుగా తమన్నా, మెహ్రీన్ నాయకలుగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మాణంలో రూపొందుతున్న చిత్రం ఎఫ్2.. ఫన్ అండ్ ప్రస్టేషన్.. ట్యాగ్‌లైన్.. అనిల్ రావిపూడి ఈచిత్రానికి దర్శకుడు.. సంక్రాంతికి కానుకగా ఈనెల 12న ఈసినిమా విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా వెంకటేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు...



టీజర్‌లో ఉన్న ఎక్స్‌ప్రెషన్స్ ప్రత్యేకించి నాకు డైరెక్టర్ ఏమీ చెప్పలేదు.. దాంతో కెమెరా రెడీ కాగానే సహజంగానే ఆ ఎక్స్‌ప్రెషన్ అలా వచ్చేసింది..

అని కోరుకుంటూ ప్రత్యేకించి ఏమీ ఇమేజ్ కోసం ఆలోచించను.. ఎందుకంటే అదినా కంట్రోల్‌లో ఉండదు కదా.. నా కంట్రోల్‌లో ఉంటే నేను ఏదైనా చేయగలను.. సినిమాలు కొన్ని ఆడతాయి.. కొన్ని ఆడవు..

ఏదీ మన చేతిలో లేదు:

ఇటీవల గ్యాప్ రావటానికి కారణం కొన్ని కథలు అనుకున్నాం.. కానీ కుదరలేదు.. ఏదీ మన చేతిలో ఉండదు కదా.. యంగ్‌స్టర్స్ ఇప్పటికే దూసుకొచ్చారు కదా..కథలు దొరకటం కొంచెం కష్టంగా ఉంది. రెగ్యులర్ ఫార్మాట్‌లోనే మీరు వెరైటీ చూస్తారు..

వినోదం పంచటమే లక్ష్యం

ప్రస్టేషన్‌లోనూ కామెడీ ఉంటుంది. అన్నదే మూవీ కాన్సెప్ట్.. పెళ్లికి ముందు పెళ్లి తర్వాత.. ప్రస్టేషన్.. అందులో కామెడీ పుడుతుంది.. చాలా లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ కామిక్ ఎక్స్‌ప్రెషన్స్ ను ఈచిత్రంలో చేశాను.. అనిల్ నా మునుపటి సినిమాల్ని బాగా పరిశీలించాడు..తనకు మళ్లీ తిరిగి అలా కుటుంబ సమేతంగా వినోదం పంచితే బావుంటుందని అన్పించినట్టుంది.. అందుకే ఈ జోనర్‌ను ఎంచుకున్నాడు..

కొత్తగా ఉంటుందనే..:

నావైపు వచ్చే కథలను బట్టి ఏదైనా చేస్తాను. ఏదైనా ఎంచుకుంటాను.. ఇది మల్టీస్టారర్ కావటంతో చూసే ప్రేక్షకులకు కొంచెం కొత్తగా అన్పిస్తుంది.. పైగా ఒక యంగ్‌హీరోతో పనిచేయటం వల్ల చాలా కొత్తకొత్త విషయాలను నేర్చుకోవచ్చనేదే నా ఆలోచన.. ఎఫ్2 కోసం షూటింగ్ చేసేటపుడే సహజంగానే ఎక్స్‌ప్రెషన్స్ కుదిరాయి.. దాంతోపని చాలా సులువైంది..

టీజర్‌తోనే ఉత్కంఠ

టీజర్‌తోనే ఉత్కంఠ పెరగటంతో చాలా ఆనందంగా అన్పించింది.. టీజర్‌లో ఉన్న ఎక్స్‌ప్రెషన్స్ ప్రత్యేకించి నాకు డైరెక్టర్ ఏమీ చెప్పలేదు.. దాంతో కెమెరా రెడీ కాగానే సహజంగానే ఆ ఎక్స్‌ప్రెషన్ అలా వచ్చేసింది.. అంతేగా అంతేగా అన్న డైలాగ్ బాగా ఫేమస్ అన్పించింది.

జంటల మధ్య తంటా..

కొత్తగా పెళ్లయిన జంట.. ఉండే ఇంట్లో అక్కడే తిరుగుతూ ఉంటారు.. ఏంటి విశేషం..అన్న డైలాగ్స్ చాలాబాగా పేలాయి.. అల్లుడుగా ఇతే తొలిసారి.. స్కూల్‌లో ఫ్యామిలీస్‌తో ఉన్నప్పటి నుంచి కూడ నాకు ఎమోషన్స్ ఎక్కువ.. ఎక్కువగా అన్నిటినీ పరిశీలిస్తాను.. నాకు చాలా బిగ్ సర్కిల్ ఉంది.. జాయింట్ ఫ్యామిలీ కూడ ఉండటంతో నాకు ఫ్యామిలీ ఎంటర్‌టైన్ చేయటం కష్టం అన్పించదు.

ఆ కోరికలేవీ లేవు

ఇమేజ్..పలానా తరహా పాత్రలే చేయాలి..అంటూ ప్రత్యేకించి ఏమీ ఉండదు.. నాకు అలాంటి కోరికలు ఏమీ లేవు.. వచ్చిన పాత్రలను చేసుకుంటూ వెళ్లటమే.. సినిమా బాగుండాలి.. నిర్మాతకు, కొన్నవారికి డబ్బులు రావాలి..

హిట్టు మన చేతిలోలేదు:

ఎఫ్2 ఓ మల్టీస్టారర్.. ఇందులో నా టైమింగ్‌కు వరుణ్ సూట్ అవ్వటం అంటూ ఏమీ లేదు.. తనకంటూ సొంతంగా ఓస్టైల్ ఉంది.. సహజంగా చేసేశాడు.. ప్రత్యేకించి ఒకరిలా ఉంటూ ఏమీ చేయలేదు.. తనకంటూ ఒక హైట్ పర్సనాలిటీ కూడ ఉంది. నైస్ పర్సన్.. ఈ రంగంలో ఓపిక ఉండాలి.. టైం వస్తే అదే కలిసొస్తుంది.. అప్పటి దాకా వేచి చూడాలి.

వెంకీ అనే పదం వద్దే వద్దన్నా...

సినిమాల్లో వెంకీ అనే పదం ఎక్కువ ఉపయోగించవద్దని అన్నాను.అదే కామన్ అయిపోతుందని వద్దన్నాను..అంతే తప్పించి ప్రత్యేకించి కారణం ఏదీ లేదు.. ఎఫ్2లో వెంకీ అన్నది డైరెక్టర్ ఐడియా.. నాది కాదు..

ప్రకృతితో గడపాలి

ప్రస్టేషన్ నాకు చాలా తక్కువ.. ఎందుకంటే నేను వేకువజామున ఎక్కువగా ప్రకృతితో గడుపుతాను.. సన్‌లైట్, సౌండ్స చాలా ఇష్టం.. నేచర్ అనేది మనకు చాలా ఇస్తుంది..

ఎమోషన్స్ హైలెట్:

ఈసినిమాలో ఫన్, వినోదంంతో పాటు ఎమోషన్స్..మంచి మెసేజ్ కూడ ఉంటుంది.. ఆడవాళ్లను గౌరవించాలి..అన్న ఒక సందేశం అంతర్లీనంగా ఉంటుంది. మహిళ మన జీవితంలో ఎంతముఖ్యం అన్నది ఓ సందేశం ఉంటుంది.

ఎప్పుడూ ఉండే వెంకీలా లేను:


గురు సినిమాలో సుధ పూర్తిగా నా బాడీ లాంగ్వేజ్‌నే మార్చేశారు.. అసలు ఎప్పుడూ ఉండే వెంకీలా లేను.. విభిన్నమైన ఎక్స్‌ప్రెషన్స్ అందులో ఉంటాయి.. ఈచిత్రంలో ఆసినిమానే ఫాలో అవుతూ ఉండే పాటలే ఉంటాయి. ప్రత్యేకించి సాంగ్స్ ఏమీ ఉండవు.

తదుపరి చిత్రాలు:

వెంకీ మామ, త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేస్తున్నా.. అనిల్ మళ్లీ ఒక కొత్త ప్రాజెక్టు రాస్తున్నారు.. నేను ఇప్పటి వరకు చేసిన పాత్రలు ఓకే.. నాకు ఇంకా ఏదైనా ఒక ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేయాలని ఉంది.

గీతా ఆర్ట్స్‌ను ప్రత్యేక సంస్థగా

తెలుగు ఇండస్ట్రీలో ఎంతో మంది అగ్రనిర్మాతలు ఉన్నారు. వాళ్లందరి లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద.. లెజెండరీ



నటుడు అల్లు రామలింగయ్య తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చిన అల్లు అరవింద్. నిర్మాతగా తనకంటూ సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారు. కెరీర్ మొదట్లో నటుడిగా కొన్ని సినిమాలు చేసిన అల్లు అరవింద్ ఆ తర్వాత గీతా ఆర్ట్స్ స్థాపించి ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించారు.. ముఖ్యంగా చిరంజీవి హీరోగా విజేత , పసివాడి ప్రణాం, అత్తకు యముడు అమ్మాయికి మొగుడు, రౌడీ అల్లుడు, చాలెంజ్ వంటి ఎన్నో సంచలన విజయాలను సాధించారు. .తనయుడు అల్లు అర్జున్‌ను గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయం చేశారు. రామ్‌చరణ్ హీరోగా వచ్చిన మగధీర సినిమాతో తెలుగు సినిమా స్టామినా పెంచారు.. హిందీలో అమీర్‌ఖాన్‌తో గజిని సినిమా నిర్మించి రూ.100 కోట్ల మార్క్‌కు శ్రీకారం చుట్టారు. ఇప్పటికీ వరుస సినిమాలు నిర్మిస్తూ గీతా ఆర్ట్స్‌ను ఒక ప్రత్యేక సంస్థగా తీర్చిదిద్దారు.. తాజాగా ఆయన 70వ పుట్టిన రోజు జరుపుకున్నారు.

'బైలంపూడి' లిరికల్ సాంగ్



తార క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ పారిశ్రామికవేత్త బ్రహ్మానందరెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'బైరంపూడి'.. హరీష్ వినయ్, తనిష్కతివారి జంటగా నటిసుతన్న ఈచిత్రం ద్వారా అనిల్ పేజీ రాజ్ దర్శకుడిగా వ్యవహరిస్తు న్నారు.. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రం లిరికల్ సాంగ్‌ను హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో బాలీవుడ్ హీరోయిన్ మైరా అమిథి చేతుల మీదుగా విడుదల చేశారు.. అనంతరం మైరా అమితి మాట్లాడారు.. పిల్లల దేవుడు పల్లవితో సాగే సాంగ్ చాలా బాగుందన్నారు. టీం అందరికీ శుభాకాంక్షలు అని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ,, సినిమాపై ఆసక్తితో తొలిసారిగా బైలంపూడి చిత్రాన్ని నిర్మస్తున్నట్టు తెలిపారు. అందరూ కొత్తవారైనా ఎంతోసహజ సిద్ధంగా నటించారన్నారు.. షూటింగ్ పూర్తయిందని, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకడు సుభాష్ ఆనంద్, హీరో అనిల్ పిజిరాజ్ తదితరులు మాట్లాడారు.

14న దేవ్ గీతాలు



కార్తి హీరోగా నటిస్తున్న దేవ్ సినిమా విడుదల తేదీ ఖరారైంది.. వాలెం టైన్స్‌డే కానుకగా ఫిబ్రవరి 17న విడుదల కానుంది. .. ఈసందర భంగా ఆడియో విడుదల తేదీని కూడ ఖరారు చేశారు. జనవరి 14న దేవ్ ఆడియో విడుదల కానుం ది.. హారీష్ జయరాజ్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఇప్పటికే విడుదలై పాటలకు అద్భుతమైన స్పందన వస్తోంది.. దేవ్ ఫస్ట్‌లుక్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.. ఈ యాక్షన్ ఫ్యామిలీ డ్రామాను రజత్ రవిశంకర్ తెరకెక్కిస్తున్నారు. ఖాకీలాంటి సినిమా తర్వాత కార్తి సరసన రకుల్ రెండోసారి నటిస్తున్న చిత్రమిది.. రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తోంది.



ఓం ఆరాధన

వార్త, విజయవాడ, శుక్రవారం జనవరి 11 2019



సంక్రాంతికి స్వాగతం!


పిల్లలకు, పెద్దలకు ఆహ్లాదాన్ని కలిగించి ఆనందాన్ని పంచే మహాపర్వదినం సంక్రాంతి. తెల్లవారుజామున హేమంత శీతల పవనాలు మేనును స్పృశిస్తుండగా, మంచు బిందువులు తలను తడుపుతుండగా మహిళా మణులు రంగురంగుల ముగ్గులు పెట్టడం, గొబ్బెమ్మలను తీర్చిదిద్దడం మధురమైన మరపురాని అనుభూతిగా చెప్పుకోవచ్చు. సంక్రాంతి అనగానే రంగురంగుల ముగ్గులు, గుమ్మడి పూలతో అలంకరించిన గొబ్బెమ్మలు, హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల మేలగాళ్ల సన్నాయి రాగాలు, రకరకాల గాలిపటాలు గుర్తుకొస్తాయి. సంక్రాంతి మూడు రోజుల పండుగ. ప్రతి ఇల్లు ముత్యాల ముగ్గులతో, పచ్చని తోరణాలతో కళకళలాడుతూ ఉంటాయి. కోడి పందాలు, ఎడ్ల పందాలు, ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మల పాటలతో గ్రామాలన్నీ సందడిగా ఉంటాయి. మూడు రోజులు జరుపుకునే పెద్ద పండుగలో మొదటి రోజు భోగి పండుగ. తెల్లవారుజామునే లేచి భోగి మంటలు వేసి, ఇంట్లోని పాత వస్తువులను భోగి మంటల్లో వేయడం ఆనవాయితీ. మంచు కురిసే శీతాకాలం ఉషోదయపు వెలుగులో తెలుగువారి వాకిట్లో భోగిమంటల సందడి. ఇక రెండో రోజు సంక్రాంతి. ఉదయభానుడు ధనూరాశి నుండి మకర రాశిలోనికి ప్రవేశించడమే ఉత్తరాయణం పుణ్యకాలంగా పరిగణింపబడుతుంది. అందువలన ఈ సంక్రాంతి పర్వదినం చాలా శ్రేష్ఠమైనది. సంక్రాంతి నాడు చేసే దాన ధర్మాలు విశేష ఫలితాలను ఇస్తాయంటారు.



ఆ రోజు పితృదేవతలను కొలిచి, వారి పేరున దాన ధర్మాలు చేస్తారు. సంక్రాంతి మరునాడు కనుమ పండుగ. ఈ పండుగను పశువుల పండుగ అని కూడా అంటారు. ఏడాదిపాటు తమకు పాడి పంటలకు సహకరించిన పశువులకు తమకెంతో తోడ్పడే ఎద్దులను పసుపు, కుంకుమలతో పూజించి అలంకరిస్తారు. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే మన పండుగలను మరచిపోకుండా జరుపుకోవడం, మన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవడం అవుతుంది. మన సాంప్రదాయానాన్ని గుర్తు చేస్తూ ప్రకృతికి, మానవునికీ మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని సూచిస్తూ తెలుగుదనం ఉట్టిపడే మకర సంక్రాంతికి స్వాగతం! ఆప్యాయతలు, అనురాగాలు, బంధాలు, అనుబంధాల సమ్మేళన సిరుల స్రవంతి సంక్రాంతికి సుస్వాగతం!



- కాయల నాగేంద్ర



గుహలో గోదాసమేత రంగనాథుడు

దైవసంబంధమైన ప్రాంతాలు, క్షేత్రాలు, సహజసిద్ధమైన గుహాలయాలు ఉన్నాయి. మనకు సుపరిచితమైనవి తిరుపతి, యాదగిరిగుట్ట, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం.. ఇవన్నీ ఒక ఎత్తు. ఎన్నో ఏళ్ల నుండి ఉండి గుర్తింపు తక్కువ, సుపరిచితం కాని ఆలయాలు ఎన్నో. కాని సహజంగా ఉన్న సుందరమైన గృహాలయం మన హైదరాబాద్ సమీపంలో హయత్‌నగర్‌కి 4 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గృహాలయం గోదాసమేత శ్రీరంగనాథ స్వామి శయనమూర్తిగా, స్వామి వారి పాదాల వద్ద లక్ష్మీదేవి విరాజిల్లుతుంది. త్రిమూర్తులకు ఎదురుగా 12 మంది అళ్వారులు కూడా ఉన్నారు. ఆలయ పరిసరాలలో దేవతా వృక్షం చింత చెట్టు కూడా వుంది. ఈ స్వామివారిని నిత్యం మూడు దేవతా సర్పాలు ఆరాధిస్తుంటాయి అనడానికి కొన్ని తార్కాణాలు ఉన్నట్లు భక్తులు చెబుతుంటారు. వీటిలో అయిదు తలల తెల్ల సర్పం, ఒక కాల నాగు, ఒక గోధుమ రంగు సర్పం ఉన్నట్లు , ఇవి ప్రధాన పూజారి భాస్కరాచారితో సహా ఇద్దరు ముగ్గురికి తారసపడ్డట్లు వెల్లడించారు. ఇక్కడ ఏనుగు ఆకారంలో, హనుమాన్ ఆకృతిలో, నరసింహస్వామి రూపంలో శిలలు గోచరిస్తాయి. ప్రస్తుతం శుక్ర, ఆది వారాలలో లక్ష్మి, సుదర్శన, విష్ణు, ధన్వంతరి యాగాలతో పాటు ధనుర్మాసం ఉత్సవాలు ఈ నెల 15న సంక్రాంతినాడు గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నారు. రంగనాథస్వామి ఆలయం పునరుద్ధరణ పనులు 2015 తొలి ఏకాదశి నాడు ప్రారంభమయ్యాయి. గుహలో ఉన్న స్వామిని దర్శించాలంటే గతంలో తల వంచి కూర్చొని వెళ్లాల్సి వచ్చేది. కాని ఆలయ కమిటి ఈ రెండు సంవత్సరాలలో కొండ గుహ సహజత్వాన్ని కోల్పోకుండా గుహలో నిలుచుని స్వామిని దర్శించే విధంగా లోతు చేయడయే కాక నాపరాళ్లు పరిచి భక్తులు కూర్చొని పూజలు, యాగాలు చేసుకునే విధంగా సౌకర్యాలు కల్పించింది. కొండపైకి వాహనాలు సులువుగా వెళ్లే విధంగా వాలుగా రోడ్డు నిర్మిస్తోంది. అంతేకాకుండా ప్రతి శుక్రవారం లక్ష్మీయాగం, ఆదివారం సుదర్శన హోమం, వివిధ పర్వ దినాలలో అభిషేకాలు నిర్వహిస్తోంది. ఇక పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కమిటీ చైర్‌పర్సన్ విజేత రణధీర్ రెడ్డి తెలిపారు.



పురాతన స్వయంభూ రంగనాథస్వామి గుహాలయం సుమారు 2000 సంవత్సరాలకు పూర్వం విష్ణుకుండిన మహారాజులు పరిపాలించే కాలంలో హైదరాబాద్ శివారు హయత్‌నగర్ నుంచి 5కి.మీ దూరంలో గుట్టపై దట్టమైన అడవి ప్రాంతంలో ఒక గుహలో ఒక మహర్షి తపస్సు ఫలితంగా శ్రీవైకుంఠనాథుడైన రంగనాథ స్వామి గోదా, రంగనాయకీ సమేతంగా శ్రీరంగంలో వెలసిన రీతిలో శేషశయనుడై స్వయంభువుగా వెలసి పూజలందుకోవడం ప్రారంభించినట్లు చరిత్ర ఆధారాల వల్ల తెలిసింది. ఇది 5వ శతాబ్దంలో జరిగింది. కాగా 12 మంది ఆళ్వారులు కూడా స్వామికి సేవలు చేసేందుకు గుహలో వెలిసారు. ఇది 12వ శతాబ్దంలో వెలుగులోకి వచ్చింది. అ సమయంలో రాచకొండను పరిపాలించే వెలమ రాజులు శ్రీరంగనాథుని మహిమలు తెలుసుకొని శ్రీరంగపురమనే ఊరు పేరిట ఈ ప్రాంతాన్ని రంగనాథస్వామికి దత్తత ఇచ్చినట్లు కొన్ని శాసనాలు బయటపడ్డాయి. ఈ గ్రామం క్రమేపి తొర్రూర్ గా ఇప్పటి అబ్దుల్‌పూర్ మేట్ మండలాల్లో ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలుగు అకాడమి ప్రచురించిన 'తెలంగాణ చరిత్ర' అనే గ్రంథంలో పేర్కొంది. అంతేకాక గ్రూప్ 2 పరీక్షా పత్రంలో ఈ ఆలయం గురించి ప్రస్తావన ఉందంటే ఈ దేవాలయం ఎంత ప్రాధాన్యత సంతరించుకుందో గ్రహించవచ్చు. ఇక సహజంగా ఉత్తర ద్వారం ఉండి స్వామి వారు తూర్పు ముఖంగా శయనించి పాదాలవద్ద లక్ష్మీదేవి సేవచేస్తూ దర్శనం ఇస్తుంది.



- మారేమండ రాఘవేంద్ర

దేవుడికి ఇష్టమైన విధంగా జీవిద్దాం

విశ్వాసం, భక్తిజీవితం మనకు కనిపిస్తున్నది. భూమి అంతా అక్రమం, అన్యాయం, మోసం, పాపంతో నిండిపోయిన సమయంలో దేవుడు తాను మనుషులను సృష్టించినందుకు సంతాపం పడ్డాడు. మొదటిసారిగా దేవుడు తన మనసులో నొచ్చుకున్నాడు. మానవుడి పాపాన్ని ఆయన భరించలేకపోయాడు. తద్వారా సమస్త జీవకోటిని జలప్రవాహం ద్వారా అంతమొందించాలనుకున్నాడు. ఈ పరిస్థితిలో దేవుడి దృష్టిలో ఒకేఒక్క వ్యక్తి నీతిమంతుడిగా, దేవుడియందు భయభక్తులు గలవ్యక్తిగా కనిపించాడు. అందుకే దేవుడు ఆ వ్యక్తిని నాశనం నుంచి కాపాడాలనుకున్నాడు. అతనితో పాటు అతని కుటుంబాన్ని రక్షించాలని దేవుడు ఉద్దేశించాడు. ఆ వ్యక్తి నోవహు. దేవుడు నోవహుకు ఒక ఓడను సిద్ధం చేసుకోమని చెప్పాడు. సమస్తజీవకోటిని హతమార్చాలనే తన ఉద్దేశాన్ని నోవహుకు దేవుడు వివరించాడు. ఈ



దేవుడికి ఇష్టమైనవిధంగా జీవిద్దాం

'విశ్వాసమునుబట్టి నోవహు అదివరకుచూడని సంగతులనుగూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై, తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధముచేసెను' (హెబ్రీ 11:7'. 'అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను' (ఆది 6:8). ఇక్కడ నోవహు మాటల్ని నోవహు విశ్వసించాడు. దేవుడు చెప్పినవిధంగా తన ఇంటివారికోసం, తనకోసం ఒక ఓడను సిద్ధం చేసుకున్నాడు. ఆ ఓడను కూడా దేవుడు చెప్పినవిధంగా ఎత్తు, వెడల్పు కొలతలతో సహా నిర్మించాడు. దీన్ని నిర్మిస్తున్నప్పుడు బహుశా ప్రజలు నోవహును ప్రశ్నించి వుండవచ్చు. నోవహు వారికి సువార్తను ప్రకటించాడు. హెచ్చరించాడు. అయినా ఆ ప్రజలు నమ్మలేదు. తద్వారా వారంతా మరణించారు. నోవహు, అతని భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కోడళ్లు మాత్రం రక్షించబడ్డారు. లోకం పాపంతో నిండిపోయినప్పుడు నోవహు దేవుడి దయను పొందాడు. మరణం నుంచి తప్పించబడ్డాడు. యథార్థవంతులపట్ల దేవుడు నిజంగా దయగలిగి ఉంటాడు. వారిని రక్షిస్తాడు అనేదానికి నోవహు జీవితం ఒక చక్కటి ఉదాహరణ. మనచుట్టూ ఎన్నో ప్రమాదాలు, అన్యాయాలు, అక్రమాలు, పాపం ప్రవహిస్తున్నది. వీటన్నింట్లో నుంచి దేవుడు మనల్ని, మన కుటుంబాన్ని తప్పనిసరిగా కాపాడుతాడు. గత సంవత్సరం మనం ఎన్నో పొరపాట్లు, తప్పిదాలు చేసాం. దేవుడు ఆశించినవిధంగా మన ఆధ్యాత్మిక జీవితాన్ని కొనసాగించడంలో విఫలమయ్యాం. అయినా పర్వాలేదు. దేవుడు మన దోషం విషయంలో దయగలిగి, తిరిగి క్షమాపణతో తన వద్దకు చేరుకోవాలని దేవుడు కోరుతున్నాడు. అలాకాకుండా మరింత పాపం జీవించాలని చూస్తే మాత్రం మనల్ని దేవుడు అంతం చేసేందుకు కూడా వెనుకాడడు. దయగల దేవుడు మరో సంవత్సరానికి దయాకిరీటంగా అనుగ్రహించాడు. ఆయన కోసం జీవిద్దాం. ఆయన నిర్దేశించిన మార్గంలో పయనిద్దాం. తద్వారా దేవుడికి మహిమ కలుగుతుంది, మనకు క్షేమం కలుగుతుంది. ఇదే దేవుడి సంకల్పం కూడా..

- పి.వాణీపుష్ప

రచనలు పంపండి:

వైద్యం, ఆరోగ్యం, వివిధ చికిత్సా విధానాలు, యోగా, నిత్యజీవితంలో పనికివచ్చే చిట్కాలు, సంబంధిత రచనలు 'నాడి' శీర్షికకు పంపండి.

చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

వివేకానందుడి శిష్యుడు

మహనీయుల జీవిత చరిత్రలోని ప్రతి సంఘటన ప్రబోధాత్మకంగా ఉంటుంది. 1863 జనవరి 12వ తేదీ సోమవారంనాడు జన్మించిన వివేకానందుల వారి జీవితం అందుకు సాక్ష్యం. ఆయన జీవితంలో జరిగిన సంఘటనలలో ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. మాయవతీ ఆశ్రమంలో ఆధ్యాత్మిక సాధనలు చేసుకుంటున్నవారిలో స్వామి వివేకానందులున్నారు. ఒకరోజున ఆశ్రమంలో భోజనం తయారు చేస్తున్నారు. శ్రీ విరజానందస్వామి. భోజనం తయారు చేయటంలో కొంచెం ఆలస్యం అయింది. ఆ సమయంలో స్వామివివేకానంద అక్కడనే ఉన్నారు. ఆయనకు ఆకలి వేస్తున్నది. ఓర్పు నశిస్తోంది. ఆయన వంటగదిలోకి వెళ్లారు. అక్కడ తడిసిన వంట చెరుకుతో, పొగతో విరజానందులు వంట చేస్తున్నారు. విరజానందుల పరిస్థితిని చూచి, వివేకానందులు ఏమీ మాట్లాడకుండా వచ్చేశారు. అంటే వంట చేయడంలో విరజానందుల ఆలస్యంకాలేదు. వివేకానందులు ఆ ఆశ్రమం ముద్దుబిడ్డ ఆకలికి అలిగాడు. వివేకానందుల మనస్తత్వం తెలిసిన విరజానందులు మౌనంగా ఉండిపోయారు. వివేకానందుల వద్ద. కొద్దిసేపటికల్లా వివేకానందుల అలక తగ్గింది. విరజానందుల వంటను మెచ్చుకున్నారు వివేకానందులు. ఇంకా వివేకానందులు విరజానందతో 'నాకెందుకు కోసం వచ్చిందో ఇప్పుడే అర్థమయింది. మనిషిని చంపే ఆకలి కడుపును గిల్లినప్పుడు కోపం రాకుండా ఎలా ఉంటుంది' అన్నారు. వివేకానందులకు ఆకలి వలన కోసపం వచ్చినా, దానిని మాటలరూపంలో తేలేదు. ఒక సోదరుడు మరో సోదరునిపై చూపే అలకయే అది.



వివేకానందస్వామితో హత్రాస్ రైలు నిలయంలో కూర్చుని ఉన్నారు. ఆ సమయంలో ఆయన ఆకలితో ఉన్నారు. హత్రాస్ రైల్వేస్టేషన్‌లో శరశ్చంద్రగుప్తా అనే యువకుడు పనిచేస్తున్నాడు. శరత్ వివేకానందలను చూచాడు. ఎందుకో వివేకానందుల పట్ల ఆకర్షితుడయ్యాడు. వివేకానందుడు ఎవరో పరిచయంగాకున్నా, శరత్ ఆయన వద్దకు వెళ్లాడు. 'స్వామిజీ, ఆకలిగా ఉన్నదా?' అని శరత్ అడిగాడు. 'అవును' అన్నారు స్వామీజీ. 'మా ఇంటికి రండి అని సాదరంగా ఆహ్వానించాడు శరత్. 'నేను వస్తే నీవు ఏమిచేసి పెడతావ్?' అని చిన్నపిల్లవానిగా అడిగారు వివేకానంద. శరత్ కాస్త ఆధ్యాత్మికం చింతన కలవాడు. 'ఓనా ఆప్తమిత్రమా! నా హృదయాన్నే పిండి మధురభక్ష్యాలుగా చేసి సమర్పిస్తాను' అనే ఒక పారశీక గీతాన్ని జవాబుగా పాడి చెప్పాడు. దీనిని బట్టి శరత్ ఆధ్యాత్మిక కోవకు చెందినవాడుగా ఊహించవచ్చును. ఈ జవాబు స్వామీజీని తృప్తిపరచించింది. స్వామిజీని ఇంటికి తీసుకుని వెళ్లి చక్కని విందు చేశాడు శరత్.

స్వామిజీ అక్కడ కొన్ని రోజులున్నారు. శరత్ 'స్వామీజీ నన్ను మీ శిష్యునిగా స్వీకరించండి' అన్నాడు. ఇంకా 'మీరు ఎక్కడకు వెళ్లినా నేను మిమ్ములను అనుసరించి వస్తాను' అన్నాడు శరత్. ఆ మనోనిశ్చయం నీలో ఉందా? అయితే భిక్షాపాత్ర పట్టుకుని వెళ్లి బరువులు మోసే కూలీల వద్ద భిక్ష అర్థించిరా' అన్నారు వివేకానందులు. శరత్ క్షణకాలం కూడా సంకోచించకుండా భిక్షాపాత్రతో వెళ్లి భిక్షనర్థించి తెచ్చాడు. అతడిని నిరాకరించటానికి వివేకానందుకు ఇంకా ఎట్టి కారణము కనిపించలేదు. శరత్ ఉద్యోగానికి తిలోదకాలిచ్చి వివేకానందుల శిష్యుడైనాడు. వివేకానందులల భౌతిక ఆకలి తీర్చాడు శరత్. శరత్ ఆధ్యాత్మిక ఆకలి తీర్చారు వివేకానందులు!

వివేకానందుల జయంతి (12 జనవరి) సందర్భంగా

- ఎం.కృష్ణకుమారి



సౌదీ ఎఫెక్ట్..!

విశ్వవిపణిలో చమురు ధరలు జూమ్!

న్యూఢిల్లీ, జనవరి 10: విదేశీ మార్కెట్లో ముడిచమురు ధరలు పుంజుకుంటున్నాయి. దీంతో దేశీయంగా మరోసారి రూపాయికి చమటలు పడుతున్నాయి. గత 8 రోజులుగా దూకుడు చూపుతున్న ముడి చమురు ధరలు 5శాతం పెరిగాయి. బ్రెంట్ బ్యారల్ 2.6డాలర్లు పెరిగి 61.27డాలర్లకు చేరగా, నైమెక్స్ చమురు కూడా 2.6డాలర్లు పెరిగి 52.36డాలర్లకు చేరింది. ప్రస్తుతం లండన్ మార్కెట్లో బ్రెంట్ బ్యారల్ 0.8శాతం పతనమై 61 డాలర్ల వద్ద ట్రేడవుతుంటే, న్యూయార్క్ మార్కెట్లో నైమెక్స్ ఒక శాతం నీరసించి 52 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా ఇంధన నిల్వలు తగ్గడానికి అటు చమురు ఉత్పత్తి, ఇటు ఎగుమతులు భారీగా పతనమవనున్నట్లు సౌదీ అరేబియా ప్రకటించడంతో చమురు ధరలు ఒక్కసారిగా జోరందుకున్నాయి. మరోవైపు అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదాలు పరిష్కారమయ్యే సూచనలు కనిపిం చడంతో చమురుకు డిమాండ్ పెరగవచ్చన్న అంచనాలు కూడా పెరిగినట్లు తెలియచేశారు. గత మూడు నెలల్లో చమురు ధరలు 40 శాతంపైగా క్షీణించాయి. అయితే కొత్త సంవత్సరంలో తిరిగి పెరుగుతున్నాయి. దీంతో గత 8 ట్రేడింగ్ సెషన్లలోనే చమురు ధరలు 17శాతం పెరిగాయి. ఈ నెలలో చమురు ఉత్పత్తిని రోజుకి 1.02కోట్ల బ్యారళ్ల మేరకు తగ్గించుకోనున్నట్లు సౌదీ ఇంధన మంత్రి ఖలీద్ పేర్కొనడంతో ధరలు భారీగా పెరిగాయి. ధరలను నిలబెట్టేందుకు రష్యాసహా ఒపెక్ దేశాలు రోజుకు 1.2మిలియన్ బ్యారళ్లమేర ఉత్పత్తిలో కోత పెట్టేందుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం తెలిసిందే. అదేవిధంగా రూపాయి కూడా క్షీణిస్తోంది. చమురు ధరలు పెరగడం, ఆరు ప్రధాన కరెన్సీలతో మారకంలో డాలరు పెరగడం వంటి కారణాల వల్ల రూపాయి తిరిగి నీరసించింది. నూతన సంవత్సరంలో మొదటి వారంలో సాంకేతికంగా కీలకమైన 70 దిగువకు బలపడిన రూపాయి రెండు రోజులుగా పతనదిశలో నడుస్తోంది. ఈ దారిలోనే డాలరుతో మారకంలో రూపాయి 25పైసలు క్షీణించి 70.46 వద్ద స్థిరపడింది. ఒకదశలో 70.65 వరకూ దిగజారింది. అయితే గత రెండు వారాల్లో చమురు ధరలు దాదాపు 20శాతం వరకూ పెరగడంతో దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెరుగుతున్నట్లు ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే దిగుమతుల బిల్లు భారమై వాణిజ్య లోటుకు దారితీస్తుందన్న ఆందోళనలు దీనికి కారణమని తెలియచేశారు.

వివాహ బంధానికి తెర...

అమెజాన్ సిఇఒ సంచలన వార్త

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన అమెజాన్ వ్యవస్థాపకుడు, సిఇఒ జెఫ్ బిజోస్, ఆయన భార్య మెకంజీకి విడాకులు ఇవ్వనున్నట్లు సోషల్ మీడియా ద్వారా సంచలన ప్రకటన చేశారు. మా జీవితాల్లో చోటు చేసుకున్న ఒక ముఖ్యమైన ఘట్టాన్ని హితులు, సన్నిహితుల దృష్టికి తీసుకొస్తున్నామంటూ ట్వీట్ చేశారు. 25 సంవత్సరాల భార్యభర్తలుగా ఎంతో సంతోషంగా జీవించామని, అయితే విడాకులు తీసుకుంటున్నప్పటికీ స్నేహితులుగా కొనసాగుతామని తెలిపారు. పరస్పర ఆమోదంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని, అయితే ఉమ్మడి వెంచర్లు, ప్రాజెక్టుల్లో భాగస్వాములుగా కొనసాగుతామని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జెఫ్ బెజోస్ భార్య మెకంజీ మంచి రచయిత్రి. న్యూయార్క్‌లో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు 1993లో మొదటిసారిగా ఇద్దరు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరిద్దరి ప్రేమ మొదలయింది. ఆరు నెలల తర్వాత అదే సంవత్సరం పెళ్లి చేసుకున్నారు. వీరికి నలుగురు పిల్లలు కూడా ఉన్నారు. మెకంజీ రెండు నవలలు కూడా రాశారు. భర్తే తన రచనలకు, మొదటి బెస్ట్ రీడర్ అని ఆమె చెప్పుకున్నారు. రచనా వ్యాసంగంతో పాటు మెకంజీ బైస్టాండర్ రివల్యూషన్ అంటే వేదింపులకు వ్యతిరేకంగా అనే సంస్థను



2014లో ఏర్పాటు చేశారు. అయితే అమెజాన్ సంస్థను ఏర్పాటు చేసిన మొదటి ఏడాది ఆ సంస్థ అకౌంటింగ్‌ను మెకంజీ మెయింటైన్ చేశారు. అమెజాన్ షేరు విలువ గణనీయంగా పెరగడంతో 54ఏళ్ల వయస్కుడైన జెఫ్ బెజోస్ ఆస్తుల విలువ కూడా 160బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడయ్యాడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ సర్వేలో మైక్రోసాఫ్ట్‌ను వెనక్కినెట్టి ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా అమెజాన్ నిలిచింది. 1994లో ఆన్‌లైన్ బుక్సెల్లర్‌గా ఏర్పాటైన అమెజాన్ ఆ తర్వాత అంచలంచెలుగా ఎదిగి, ప్రపంచ దిగ్గజ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. అమెజాన్ సంస్థను ఏర్పాటు చేసిన తొలినాళ్లలో మెకంజీ తన బిజినెస్‌కు ఎంతో సహకారం అందించారని పలు సందర్భాల్లో జెఫ్ బెజోస్ గుర్తు చేసుకున్నారు. ఎన్నో ప్రశ్నల్ని సశేషంగా మిగిల్చిన ఈ హఠాత్పరిణామం అమెజాన్ వాటాదారుల్లో తీవ్ర ఆందోళన రేపింది. అమెజాన్ యాజమాన్య మార్పునకు తీస్తుందా అనే సందేహాలు పరిశ్రమ వర్గాల్లో నెలకొన్నాయి. ఇదిలా ఉండగా, ఫాక్స్ 11 టివి యాంకర్ లారెన్ శాంచెజ్ ఇటీవల సన్నిహితంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. గత 8 నెలలుగా కొన్ని ప్రముఖ ప్రదేశాల్లో జెఫ్, లారెన్ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ కనిపించారు. జెఫ్ బెజోస్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు బ్లూ ఆరిజన్ కోసం ఒక ఏరియల్ వీడియా షూటింగ్ సందర్భంగా ఆమెను కలుసుకున్నారని తెలిపింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
వక్రంగీ	37.85	4.99
అపోలోటైర్స్	227.30	1.75
టాటామోటార్స్	185.90	1.56
బాటాఇండియా	1158.60	0.91
డిఎల్ఎఫ్	184.10	1.10
ఎన్‌టిపిసి	148.20	1.13
గ్రాఫైట్	728.00	0.50
పిఎన్‌బి	81.15	0.56
గ్లెన్‌మార్క్	661.30	0.70
బజాజ్‌ఆటో	2717.45	0.76
కోల్‌ఇండియా	233.40	0.32

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

హెచ్‌పిసిఎల్	232.70	-2.64
భెల్	68.85	-1.99
యాక్సిస్‌బ్యాంకు	658.65	-1.71
సన్‌ఫార్మా	441.60	-1.59
ఒఎన్‌జిసి	143.30	-1.38
అదానీపవర్	50.40	-0.98
హిండాల్కో	203,65	-1.00
ఆయిల్‌ఇండియా	174.00	-1.02
విప్రో	325.10	-1.19
డాబర్‌ఇండియా	419.05	-0.58
ఏసియన్ పెయింట్స్	1393.60	-0.60

ఎస్‌బిఐ కస్టమర్లకు సంక్రాంతి ఆఫర్

న్యూఢిల్లీ, జనవరి 10: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారులకు ఈ సంక్రాంతికి శుభ వార్త అందించింది. ఇదివరకు డబ్బులు డ్రా చేసుకోవాలంటే కొన్ని షరతులు ఉండేవి. కానీ ఇక నుంచి మీరు ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడానికి శ్రమించనవసరం లేదు. ఎందుకంటే, ఇకపై మీరు ఎన్నిసార్లు కావాలి అంటే అన్నిసార్లు డబ్బులు డ్రాచేసుకోవచ్చు. అయితే ఇక్కడ ఒక్క చిన్న మెలిక ఉంది. అది క్లాసిక్, మాస్ట్రో డెబిట్‌కార్డులపై ఒక్కరోజుకి రూ.20వేలు లిమిట్ ఇదివరకు ఉండేది. ఇప్పుడు మీరు ఎస్‌బిఐలో రెగ్యులర్ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్ కస్టమర్లు అయితే 5 ఎస్‌బిఐ ఎటిఎంలలో 3 ఇంతర ఎటిఎంలలో మొత్తం 8 ఉచిత ఎటిఎంలలో డబ్బులు డ్రా చేసుకోవచ్చు. నాన్ మెట్రో సెటిలలో రెగ్యులర్ సేవింగ్స్ అకౌంట్ ఉంటే వారు 5 స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎటిఎంలలో 5 ఇతర బ్యాంకు ఎటిఎంలలో డబ్బులు డ్రా చేసుకోవచు. మొత్తం 10 ఉచిత ఎటిఎం లావాదేవీలు చేసుకోవచ్చు. ఇక ఈ లావాదేవీల సంఖ్య అంటే 8నుంచి 10కిపైగా లావాదేవీలు జరిగితే బ్యాంకు మీకు రూ.5నుంచి రూ.20వరకు ఛార్జీ వసూలు చేస్తుంది. ఇక ఉచితంగా ఉన్న ఈ లావాదేవీలు చేసుకోవాలి అంటే మీ అకౌంట్లో మినిమం బ్యాలన్స్ ఉండాలి. ఇక సగటున నెలవారీ బ్యాలన్స్ రూ.25 వేలు మెయింటైన్ చేసేవారు ఈ 10 ఉచిత లావాదేవీలు చేసుకోవచ్చు. అయితే ఈ లావాదేవీలు ఎస్‌బిఐ గ్రూప్ ఎటిఎంలలో వర్తిస్తాయి. కనీస సగటు నెలవారీ బ్యాలన్స్



రూ.ఒక లక్ష రూపాయలు లేదా లక్ష కన్నా ఎక్కువ మెయింటైన్ చేసేవారికి అపరిమితమైన ఎటిఎం లావాదేవీలు చేసుకొనే అవకాశం కల్పిస్తోంది. అలాగే మీరు ఏ బ్యాంకు ఎటిఎంలలో అయిన సరే లావాదేవీలు చేసుకోవచ్చు. ఇటువంటి వెసులుబాటు కల్పిస్తోంది ఎస్‌బిఐ.

డెల్టా కార్ప్ డౌన్, వక్రంగీ భేష్!

ముంబై, జనవరి 10: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో డెల్టా కార్ప్ నికర లాభం 13శాతం పెరిగి రూ.50కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 27శాతం పెరిగి రూ.206కోట్లకు చేరింది. ఇబిటా మార్జిన్లు 22శాతం పెరిగి రూ.84కోట్లకు చేరగా, మార్జిన్లు 42.4శాతం నుంచి 40.8శాతానికి క్షీణించాయి. దీని వల్ల ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 3శాతం పతనమై



రూ.254వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.262 వద్ద గరిష్టాన్ని, రూ.253 వద్ద కనిష్టానికి చేరింది. ఎంసిఎ నిర్వహించిన తనిఖీలలో భాగంగా ఎలాంటి ఒడుదుడుకులు జరిగినట్లు వెల్లడికాకపోవడంతో వక్రంగీ లిమిటెడ్ షేరుకు డిమాండ్ పెరిగింది. ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 5శాతం పెరిగి రూ.37.85వద్ద ఫ్రీజయ్యింది. 2.9లక్షల షేర్ల కొనుగోలుకి ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎంసిఎల తనిఖీలలో భాగంగా కంపెనీకి సంబంధించి ఎలాంటి అవకతవకలనూ గుర్తించలేదని వక్రంగీ తెలిపింది.

బులియన్ ధరలు

	10 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (11 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.5.00)		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 10: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. వచ్చే వారం బ్రెక్సిట్‌పై కీలక ఓటింగ్ జరగనున్న నేపథ్యంలో యూరోపియన్ స్టాక్ మార్కెట్లు నీరసంగా ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం యూకే 0.4శాతం, ఫ్రాన్స్ 0.6శాతం, జర్మనీ 0.75 శాతం చొప్పున నీరసించాయి. కాగా మరోవైపు నేలచూపులతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు కూడా చివరికి సెన్సెక్స్ 106పాయింట్లు క్షీణించి 36,107వద్ద నిలవగా, నిఫ్టీ 34పాయింట్లు పతనమై 10,822వద్ద నిలిచింది. ఎన్‌ఎస్‌ఇలో ప్రైవేట్ బ్యాంకులు ఒక శాతం క్షీణించగా, రియల్టీ 0.3శాతం క్షీణించింది. అయితే ఆటో, ఫార్మా 0.3శాతం చొప్పున పుంజుకున్నాయి. నిఫ్టీ దిగ్గజాలలో హెచ్‌పిసిఎల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, గ్రాసిమ్ ఇండియా, ఇన్‌ఫ్రాటెల్, మారుతిసుజుకి, కోటక్ బ్యాంకు, ఐఒసి, బిపిసిఎల్, ఒఎన్‌జిసి, పవర్‌గ్రిడ్ 3నుంచి 1.4శాతం మధ్య పతనమయ్యాయి. ఇతర బ్లూచిప్స్‌లో టైటాన్,



టాటామోటార్స్, బజాజ్ ఆటో, ఐషర్ ఇండియా, ఎన్‌టిపిసి, సిప్లా, ఎంఅండ్ఎం, యూపిఎల్, ఎస్ బ్యాంకు, ఎయిర్‌టెల్ 1.6శాతం నుంచి 0.75శాతం మధ్య పెరిగాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	87
డ్రెస్స్‌డ్	(Dressed)	109
విత్ స్కిన్	(with skin)	158
స్కిన్‌లెస్	(Skinless)	180

ఎజిసి నెట్‌వర్క్స్, ఐఒఎల్ కెమ్ పైపైకి

ముంబై, జనవరి 10: అనుబంధ సంస్థద్వారా అమెరికా సంస్థ బ్లాక్‌బాక్స్ కార్పొరేషన్‌ను కైవసం చేసుకున్నట్లు తాజాగా ఎజిసి నెట్‌వర్క్స్ తెలిపింది. డిజిటల్ సొల్యూషన్స్ అందించే బ్లాక్ బాక్స్ కొనుగోలు ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలియ చేసింది. దీంతో 25కుపైగా దేశాలలో కార్యకలాపాలు విస్తరించేందుకు దారి ఏర్పడినట్లు తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 5శాతం పెరిగి రూ.112 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.114 నుంచి 107మధ్య ఊగిసలాడింది. దీర్ఘకాలిక బ్యాంకింగ్ సౌకర్యాల రేటింగ్‌ను కేర్ రేటింగ్స్ అప్‌గ్రేడ్ చేయడంతో ఐఒఎల్ కెమికల్స్ అండ్ ఫార్మా షేరు జోరందుకుంది. దీంతో గత వారం రోజుల్లో ఈ షేరు 25శాతం పెరిగింది. ఈ దారిలోనే ప్రస్తుతం కూడా ఎన్‌ఎస్‌ఇలో 2.5శాతం పెరిగి రూ.203 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.207 వరకూ పెరిగింది. ఇది 52వారాల గరిష్టం కావడం విశేషం.


హడ్కో, బజాజ్ కార్ప్ అప్

న్యూఢిల్లీ, జనవరి 10: గతేడాది చివరినాటికల్లా రుణాల మంజూరీ 2.4రెట్లు పెరిగి రూ.12,116కోట్లకు చేరినట్లు హడ్కో లిమిటెడ్ తెలిపింది. ఈ దారిలోనే 2017 డిసెంబర్‌కాలంతో పోలిస్తే రుణ విడుదల కూడా 66శాతం పెరిగి రూ.18,850 కోట్లకు చేరినట్లు తెలియచేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో హడ్కో షేరు 3.5 శాతం పెరిగి రూ.44వద్ద ట్రేడవుతోంది. బజాజ్ కన్స్యూమర్ కేర్ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నికర లాభం 9శాతం పెరిగి రూ.60కోట్లను దాటింది. మొత్తం ఆదాయం కూడా 11 శాతంపైగా పెరిగిరూ.237కోట్లకు చేరింది. ఈ నేపథ్యంలో ఈ షేరు ఎన్‌ఎస్‌ఇలో 3శాతం పెరిగి రూ.383వద్ద ట్రేడవుతోంది. హెయిర్ ఆయిల్స్‌లో పట్టున్న ఈ కంపెనీలో ప్రమోటర్లకు 66.86శాతం వాటా ఉంది.



కొత్తగా గ్యాస్ కనెక్షన్ ఎంత సులభమో...

ముంబై, జనవరి 10: మన దేశంలో కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకోవడం ఎలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ముందుగా మీకు ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ కావాలి అంటే మీకు అద్దెకానీ, సొంత ఇల్లు కానీ ఉండాలి. ఇక ఈ ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ పొందాలి అంటే చాలా కష్టం. ఒక గ్యాస్ కనెక్షన్ కోసం పోటీ కూడా అలాగే ఉంటుంది. ఒక కొత్త గ్యాష కనెక్షన్ కోసం మీ ప్రాంతంలో దగ్గరలో ఉన్న గ్యాస్ కంపెనీ కార్యాలయాన్ని తెలుసుకోండి. ప్రతి ప్రాంతంలో ఒక ప్రధాన ప్రాంతం కోసం సంస్థ ద్వారా సిలిండర్లు సరఫరా చేసే ఈ ఏజెన్సీ కార్యాలయాలు ఉంటాయి. ఇక గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ నుంచి కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు అప్లికేషన్ కొనండి. అప్లికేషన్‌తో మీ గుర్తింపుకార్డు, అడ్రసు యొక్క పత్రాలు సమ ర్పించాలి. ఇక్కడ మీరు సమర్పించాల్సినవి ఒరిజి నల్ కాదు జిరాక్స్‌లు మాత్రమే. ఇలా నమోదు చేసిన తర్వాత రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ నంబర్‌తో మీ పేరును సంస్థ విడుదల చేస్తుంది. మీ బుకింగ్ సంఖ్య వచ్చినప్పుడు సంస్థ దాని గురించి కస్టమర్ కేర్‌కు సమాచారం ఇస్తుంది కానీ కొన్ని ఏజెన్సీలు కొంత సమయం తీసుకుంటాయి. కొన్ని దశలను పూర్తి చేయడానికి కొంత సమయం పడుతుంది. ఇక ఆ సమయంలో వినియోగదారుడు నమోదు, ఎల్‌పిజి నియంత్రకం సిలిండర్ డిపాజిట్ చెల్లింపు వంటివి అందుకుంటారు. మీరు ఎల్‌పిజి సిలిండర్ కావాలి అంటే సమర్పించాల్సిన పత్రాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. డేట్ ఆఫ్ బర్త్, ఓటర్ ఐడి, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డుగానీ, ఏదన్నా ప్రభుత్వ గుర్తింపు కార్డు గానీ, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, టెలిఫోన్ బిల్లు, గృహ నిర్మాణ బిల్లు వంటి పత్రాలు సమర్పించాలి. ఒక కాలి సిలిండర్ ధర రూ.1450 రేఫండబుల్ తిరిగి పొందవచ్చు. ఇక ఫుల్ సిలిండర్ ధర 14.3 కేజీలు వీటి ధర ప్రాంతాన్ని బట్టి ఉంటుంది. ఒక రెగ్యులేటర్ ధర రూ.150 తిరిగి చెల్లించవలసి ఉపసంహరణ, గ్యాస్ పాస్‌బుక్ ఖర్చు రూ.25. డాక్యుమెంట్ ఫీజు కంపెనీల నిర్ణయం ఇక గ్యాస్ పొయ్యి ఖర్చు ఆప్షనల్ మొత్తం కొత్తగా 14.30లీటర్ల ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ఒక రెగ్యులేటర్, ఒక రబ్బర్ గొట్టం గ్యాస్ పొయ్యి ఆప్షనల్ గ్యాస్ చందాదారుని పాస్‌బుక్ గ్యాస్ చందాదారుడి సర్టిఫికెట్.



ద్రాక్ష తోటల పెంపకంలో మహీంద్రా గ్రూప్

నాసిక్, జనవరి 10: మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన మహీంద్రా అగ్రి సొల్యుషన్స్ కంపెనీ నాసిక్‌లో ఏర్పాటు చేసిన ద్రాక్ష పరిరక్షణ ప్యాక్ హౌస్‌కు బుధవారంనాడు ప్రారంభోత్సవం జరిపింది. ఈ ద్రాక్ష తోటకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని అన్ని ఆధునాతన, సాంకేతిక నైపుణ్యాలను, పంట పద్ధతులను ఇక్కడ ప్రవేశపెట్టామని గ్రూప్ ఛైర్మెన్ పవన్ గోయింకా ప్రారంభోత్సవ సభలో ప్రకటించారు. పంట దిగుబడి బాగా వుండేందుకు ప్రారంభం నుంచి ఎన్నో మెలుకువలు పాటించామని సస్య రక్షణ ప్యాకింగ్, పరిరక్షణ వంటి అంశాలలో ఆధునాతన, సాంకేతిక నైపుణ్యతలు ఆవలంబించామని చెప్పారు.



మహేంద్రా అండ్ మహేంద్రా సంస్థకు ద్రాక్ష తోటల పెంపకంలో 14సంవత్సరాల అనుభవం వుంది. ద్రాక్ష పండ్లను తాజాగా వుంచేందుకు వాటిని జాగ్రత్తగా ప్యాక్ చేసి ఎగుమతి చేసేందుకు, అదేవిధంగా దేశం లో విక్రయానికి తగిన ఏర్పాట్లు చేశామని ఆయన చెప్పారు. రోజుకి 90 టన్నుల ద్రాక్ష ను తమ కంపెనీ ప్యాకింగ్ చేసి మార్కెట్లో విక్రయించగలదని అయన అన్నారు. ఈ ద్రాక్ష తోట విస్తీర్ణం 6.5ఎకరాలు. బిల్టప్ ఎరియా 75వేల స్క్వైర్ ఫీట్లు. ఇక్కడ 12 ప్రీకూలింగ్ చాంబర్లు, 280 మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యం వున్నాయి.

వాహనాలకు మార్పులు చేయడం చట్ట వ్యతిరేకం



సుప్రీం కోర్టు రూలింగ్


న్యూఢిల్లీ, జనవరి 10: ఒకసారి ఏదైనా ఒక ఆటో కంపెనీ ఒకానొక వాహనాన్ని ఉత్పత్తి చేసినట్లయితే ఆ వాహనంలో ఏ రకమైనా మార్పులు చేయడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు ఒక తీర్పులో స్పష్టం చేసింది. ఒక వాహనం ఇంజన్‌ని మార్చడం లేదా, కొత్తగా మరో పేయింట్ వేయడం అదనంగా కొన్ని విడిభాగాలు చేర్చడం, ఒక్కొక్కసారి దాని రూపాన్ని పూర్తిగా మార్చివేయడం వంటి పనులు మెకానిక్‌లు, ఓనర్లు చేస్తుంటారు. ఆ రకంగా మార్పు చేసే వాహనాలకు చట్టబద్ధత ఉండదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. వాహనంతో పాటు వచ్చే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో ఏయే అంశాలు ఉన్నాయో అవన్నీ చట్టబద్ధంగా చేసినవన్నీ అలాకాకుండా మార్పులు చేసుకుంటే ఆ వాహనం చట్ట వ్యతిరేక వాహనం అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. "ఒరిజినల్ లో పేర్కొన్న కొలతలు ఇతర అంశాలు మార్చకుండా వుంచాలని, ఆ మార్పులేవీ చెల్లవని" జస్టిస్ అరుణ్ మిశ్రా, వినీత్ శరణ్ లతో కూడిన సుప్రీం కోర్టు పేర్కొంది. అయితే ఆ తీర్పులో ఆ మార్పులు ఏ రకమైనవైతే చెల్లవో అవ్వన్నీ కోర్టు పేర్కొనలేదు. వాహనం ఉత్పత్తిదారుడు పేర్కొన్న స్పెసిఫికేషన్ మార్పులు చేసే అధి కారం ఎవ్వరికి లేదని ఆ విధంగా మార్పులు చేసుకుంటే ప్రమాదాలే ఏమైనా జరగవచ్చునని అ మార్పులు చేసిన యజమానుల పైన చర్యలు చేపట్ట వచ్చునని, సుప్రీంకోర్టు పేర్కొంది. గతంలో కేరళ హైకోర్టు వాహనాల ఉత్పత్తి మార్పులకు అవకాశం ఇస్తూ ఒక తీర్పు చెప్పింది. ఆ తీర్పు చెల్లదని ఇప్పుడు సుప్రీంకోర్టు పేర్కొంది. వాహనాల పేయింట్ మార్చడం, టైర్‌సైజ్ మార్చడం, విడిభాగాలను మార్చుకోవడం అనేవి చట్టానికి అతీతంగా జరిగే పనులని కోర్టు పేర్కొంది. వాహన ఉత్పత్తి దారులు మన రోడ్ల పరిస్థితిని ఇతర భౌగోళిక అంశాలను దృష్టిలో పెట్టుకోని అవన్నీ ప్రమాదాలకు దారితీయకుండా వుండేలా జాగ్రత్తలు గైకొంటూ ఉత్పత్తి చేస్తారని వాటిని మార్చడం ప్రమాదకరమనే చర్యలని పేర్కొంది.

మారుతి ధరల్లో రూ.10వేలు పెంపు

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ అయిన మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొన్ని మోడళ్ల కార్ల ధరలూ రూ.10వేల దాకా పెంచుతున్నట్లు తెలిపింది. పెరిగిన ధరలు ఈ రోజు నుంచే అమలవు తాయని తెలిపింది. ముడి సరకు, విదేశీయ మారకం ధరలు పెరగడంతో ధరలు పెంచాల్సి వచ్చినట్లు మారుతి తెలిపింది. జనవరి 10 నుంచి ధరలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే, ఏఏ మోడల్ కార్లపై రేట్లు పెరుగుతాయనేది మారుతి సుజుకి తెలపలేదు. ప్రస్తుతం మారుతి సుజుకి కార్ల మోడళ్లు ఆల్టో 800 నుంచి ప్రారంభమవుతున్నాయి. ఆల్టో 800 నుంచి ప్రీమియం ఎస్-క్రాస్ మోడల్స్ ధరలు రూ.2.53 లక్షల నుంచి రూ.11.45 లక్షల వరకూ ఉన్నాయి.

పోటీదారులకు ఎరిక్‌సన్ నుంచి గట్టిపోటీ

న్యూఢిల్లీ, జనవరి 10: ఎరిక్‌సన్ కంపెనీ పేరు విననివారు ఉండరు. ముఖ్యంగా కార్పొరేట్ రంగంలో ఈ పేరు అందరికి చిరపరిచితమే. దశాబ్దాల తరబడి ఎరిక్‌సన్ కంపెనీ భారతీయ టెలికాం రంగానికి టెలికాం గేర్లను సరఫరా



చేస్తున్నది. స్వీడన్‌కి చెందిన ఈ కంపెనీ ఎప్పుడో కాని వార్తల్లోకి రాదు. తనపని తాను చేసుకుంటూ మరొకరి తోటి పోటీపడకుండా బ్రాండ్ ఇమేజ్‌ను కలిగి లాభాలను ఆర్జించే కంపెనీ. అయితే ఇటీవల ఆ కంపెనీ మిగతా కంపెనీలకు పోటీనివ్వడం తనకు రావలసిన నిధుల కోసం కోర్టుకు ఎక్కడం వంటి పనులకు పాల్పడవలసి వుస్తున్నది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఈ కంపెనీకి బాకీపడిన మొత్తం కోసం కోర్టుకు ఎక్కింది. 5జి గేర్ అమ్మకాల కోసం ఎరిక్‌సన్ హువాయీ, జెడ్‌టిఇ, సామ్‌సంగ్, నోకియా వంటి కంపెనీలతో పోటీ పడుతుంది. రిలయన్స్ కమ్యూనికేషన్ 550కోట్ల రూపాయలు ఎరిక్‌సన్‌కు బాకీ పడింది. ఎన్నో సేవలను వినియోగించుకున్న రిలయన్స్ కమ్యునికేషన్ ఆ మొత్తాన్ని చెల్లించకుండా వాయిదాల మీద వాయిదాలు వేయడంతో చివరికి కోర్టుకు ఎక్కింది. నెలరోజుల్లోగా సమాధానం చెప్పవలసిందిగా రిలయన్స్ కమ్యూనికేషన్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. 118కోట్లు కోర్టులో డిపాజిట్ చేయవలసిందిగా కోరింది. ఎరిక్‌సన్ కంపెనీ గతంలో మాదిరిగా మౌనంగా వుండబోదని ప్రతిఘటనకు సిద్ధమై అవసరమైతే కోర్టుకు కూడా వెళ్లేందుకు వెనకాడబోదని ఈ ఉదంతాల వల్ల తెలుస్తున్నది.

రెండు రోజుల తర్వాత

పెరిగిన పెట్రోల్ ధరలు

న్యూఢిల్లీ, జనవరి 10: ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రెండురోజుల వ్యవధి అనంతరం గురువారం నాడు అన్ని ప్రముఖ నగరాలలో, పట్టణాలలో పెట్రోల్ ధరలు పెంచాయి. ముంబైలో నేడు పెట్రోల్ ధర లీటరుకు 74.53 రూపాయలు. కోల్‌కతాలో పెట్రోల్ ధరలు లీటరుకు 71



రూపాయలు. న్యూఢిల్లీలో 68.88 రూపాయలు, చెన్నైలో 71.47రూపాయలు. ఇక డీజిల్ రేట్లు ముంబైలో 65.43 రూపాయలు, కోల్‌కతాలో 64.30 రూపాయలు, ఢిల్లీలో 62.53 పైసలు, చెన్నైలో 66.1పైసా ఆ మేరకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఒకప్రకటన విడుదల చేసింది. 2018లో డిసెంబర్ 31వ తేదిన పెట్రోల్ ధరలు అన్నింటికంటే తక్కువ ధరలు ఉన్నాయి. ముమ్మందు పెట్రోల్ ధరలు ఈ రేంజ్‌లోనే వుంటాయా? పేరగబోతాయా? వేచి చూడాలి!

ఆర్‌బిఐ ప్రభుత్వ ఫ్రేంలో పనిచేయవలసిందే: విమల్ జలాన్

న్యూఢిల్లీ,జనవరి 10: రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి లోబడి పనిచేయాలని ప్రభుత్వ విధానాలకు అనుగునంగా సహకరిస్తు పనిచేయాలని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్రేంవర్క్‌లో పనిచేయాలని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ విమల్ జలాన్ అభిప్రాయపడ్డారు. ఆర్‌బిఐ వద్ద ఎంత వరకు నిధులు ఉండాలి అన్న అంశంపైన, మిగులు నిధులు ప్రభుత్వానికి బదిలి చేసే అంశంపైన ఏర్పాటు అయిన ప్యానల్‌కు విమల్ జలాన్ నాయకత్వం వహిస్తున్నారు. 77ఏళ్ల ఇయన గత నెల ఈ ప్యానల్‌కు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఆర్‌బిఐ, కేంద్ర ప్రభుత్వం మధ్య వివాదం తలెత్తిన అనంతరం విమల్ జలాన్ నియమితులయ్యారు. అంతక ముందు ఆర్‌బిఐ గవర్నర్‌గా పనిచేసిన ఉర్జిత్



పటెల్ వ్యక్తిగత కారణాల వల్ల పదవి నుంచి వైదోలగారు. ఆర్‌బిఐ నిర్వహించిన బాండ్స్ కరెన్సీలలో వచ్చిన లాభాలలో ఎంత మేరకు ఆర్‌బిఐ వద్ద వుంచాలి, ఎంత మేరకు నిధుల కేంద్ర ప్రభుత్వానికి తరలించాలి అనే అంశం మీద చాలాకాలంగా వివాధం నడుస్తుంది. ఆర్‌బిఐ మిగులు నిధులు తమ కార్యకలా పాలకు ముఖ్యంగా రైతులకు సహాయం అందించడం చిన్న, పెద్ద తరహా వ్యాపార వేత్తలకు నిధులు మంజూరు చేయడం వంటి పనులను ఈ మిగులు నిధులతో చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

సౌత్ ఇండియన్ జోరు

ముంబై, జనవరి 10: కన్సాలిడేషన్ దారిలోనే సాగుతున్న మార్కెట్లలో కొన్ని షేర్లు బ్లాక్‌డీల్స్ జరుగుతున్నాయి. ఈ దారిలోనే సౌత్ ఇండియన్ బ్యాంకు షేరు రెండు బ్లాక్ డీల్స్ నమోదయ్యాయి. వీటి ద్వారా 1.26కోట్ల షేర్లుచేతులు మారాయి. దీంతో ఈ షేరు ప్రస్తుతం



ఎన్ఎస్ఇలో 3.5శాతం పెరిగి రూ.16వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా మణప్పురం ఫైనాన్స్ అనుబంధ సంస్థ ఆశీర్వాద్ మైక్రోఫైనాన్స్ ప్రభుత్వ రంగ బ్యాంకుతో కలిపి రూ.250కోట్ల విలువైన మైక్రోఫైనాన్స్ పోర్ట్‌ఫోలియోను సెక్యూరిటైజ్ చేసినట్లు మణప్పురం ఫైనాన్స్ తాజాగా పేర్కొంది. దీని వల్ల ఈ షేరు 2.2శాతం పెరిగి రూ.98వద్ద ట్రేడవుతోంది. గోల్డ్‌లోన్స్ సంస్థ మణప్పురంలో ప్రమోటర్లకు 35.14శాతం వాటా ఉంది.

జులైలో తగ్గిన ద్రవ్యోల్బణ రేటు

న్యూఢిల్లీ, జనవరి 10: భారతదేశం వార్షిక ద్రవ్యోల్బన రేటు జులై నెలలో 5.09 శాతంగా నమోదైంది. ఇంతక ముందు నాలుగు సంవత్సరాల కాలంలో ఈ ద్రవ్యోల్బణ రేటు 5.77 శాతంగా వుండేది. ద్రవ్యోల్బణ రేటును టోకు ధరల సూచీ ఆధారంగా నిర్ధారిస్తారు. ఈ విధంగా లెక్కకట్టిన ద్రవ్యోల్బణ రేటును కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేస్తుంది. 2017లో జులై నెలల్లో ద్రవ్యోల్బణ రేటు1.88 అధికంగా వుంది.గత సంవత్సర కాలంలో క్రమంగా తగ్గు తూ వస్తుంది. ఆహార పదార్థాల రెట్లు తగ్గుతున్నట్లుగా కూడా నమోదైంది. అయితే కొన్ని రకాల వస్తువుల రెట్లు, తినుబండారాల రేట్లు బాగా తగ్గినట్లుగా నమోదు అయ్యింది. ప్రైమరీ అర్టికల్స్ రేట్లు వీటిలో 22.62శాతంగా పెరిగాయి. ఇవి జూన్ 2018 నాటికి 1.73శాతం తగ్గాయి. నిజానికి ఈటోకు ధరల సూచి తగ్గుతూ వస్తున్నా సామాన్యులు కొనే వస్తువుల రేట్లు మాత్రం పెరుగుతూ వుండటం వల్ల ధరలు పెరుగుతున్నాయి. అనే భావన కలుగుతున్నది. టోకు ధరల సూచి ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రకటిస్తూ వస్తుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తులు ధారుణంగా మార్కెట్లో పడిపోయాయి. ముఖ్యంగా ఉల్లి, టమాటాలు వంటి ధరలు రూపాయికి చేరిన ఉదంతాలు కూడా వున్నాయి. అయితే ఇలాంటి వస్తువుల ధరలను పరిగణలోకి తీసుకొని లెక్కలు కట్టరు. అందువల్ల ద్రవ్యో ల్బణ రేటు సామాన్యులకు ఒక అంతు చిక్కని లెక్కగా మిగిలిపోతున్నది. కొన్ని కొన్ని రాష్ట్రాలలో ఉన్న రేట్లు, మరికొన్ని రాష్ట్రాలలో అదే విధంగా వుండవు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరల ను



ప్రకటిస్తుంటాయి. ఆ ధరలు కూడా ఒక్కోరాష్ట్రంలో ఒక్కో రకంగా వుంటాయి. కొన్ని ప్రభుత్వాలు సబ్సిడీలను ప్రకటిస్తూం టాయి. ద్రవ్యోల్బణ రేటు లెక్క కట్టినపుడు ఈ వివరాలను కూడా పరిగనించరు. ఎంపిక చేసిన కొన్ని వస్తువులను మాత్రమే లెక్కలోకి తీసుకొన్ని ద్రవ్యోల్బణ ధరలను ప్రకటిస్తువుంటాయి.

లిండే ఇండియా ఎఫెక్ట్, వాటెక్ ర్యాలీ

ముంబై, జనవరి 10: విదేశీ ప్రమోటర్ లిండే ఇండియాను స్టాక్ ఎక్స్ఛేంజీల నుంచి డీలిస్ట్ చేసే ప్రణాళికలు ప్రకటించడంతో ఈ షేరు ఒక్కసారిగా జోరందుకుంది. దేశీయ అనుబంధ సంస్థ లిండే ఇండియాలో గ్లోబల్ దిగ్గజం బిఒసి గ్రూప్‌నకు 75శాతం వాటా ఉంది. ఈ నెల 15నుంచి 21 వరకూ ఓపెన్ ఆఫర్ ద్వారా వాటాదారుల నుంచి మిగిలిన వాటాను ప్రమోటర్ కంపెనీ కొనుగోలు చేయనున్నట్లు లిండే ఇండియా ప్రకటించింది. ఇందుకు షేరుకి రూ.328.21ధరను చెల్లించనుంది. ఈ నేపథ్యంలో ఈ షేరు దాదాపు 10 శాతం పెరిగి రూ.754వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.775వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. గ్లోబల్ దిగ్గజం బిఒసి గ్రూప్ దేశీయ అనుబంధ సంస్థ లిండే ఇండియాను డీలిస్ట్ చేయనున్న తెలియడంతో వాటెక్ వాబాగ్ షేరుకు భారీ డిమాండ్ పెరిగింది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 14శాతం ర్యాలీ తీసి రూ.319వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.324వద్ద ఇంట్రాడే



గరిష్టానికి చేరింది. చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల దిగ్గజం వాటెక్ వాబాగ్ షేరు ఇప్పటికి ఐదు రెట్లకుపైగా లావాదేవీలు జరిగాయి. గత 20 రోజుల సగటు 41,000తో పోలిస్తే ట్రేడింగ్ పరిమాణం 4.3లక్షలకు చేరడం విశేషం.

విమాన టికెట్లకు ఐఆర్‌సిటిసి బీమా పథకం



న్యూఢిల్లీ, జనవరి 10: రైల్వే టూరిజంకు చెందిన ఐఆర్‌సిటిసి ద్వారా విమాన టికెట్లు కొనుగోలు చేసే వారికి ఆ సంస్త ఉచితంగా ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తున్నది. 50లక్షల విలువచేసే ఇన్సూరెన్స్ ను ప్రతి ప్రయాణికుడికి ఉచితంగా ఇవ్వనుంది. అంతర్జాతీయ రూట్లలో గానీ, లేదా దేశీయ రూట్లలో గానీ ఎక్కడికైనా విమాన టికెట్టును ఐఆర్‌సిటిసి ద్వారా కోనుగోలు చేస్తే ఆ ప్రయాణికునికి ఏదైనా ప్రమాదం సంభవించినా లేదా అనుకోని సంఘటన ఏదైనా జరిగినా, 50లక్షల మొత్తాన్ని నష్టపరిహారంగా చెల్లిస్తుంది. ఎకానమీ క్లాస్, బిజినెస్ క్లాస్ అనే తేడా లేకుండా ఈ నష్టపరిహారం అందుతుంది. ఐఆర్‌సిటిసి భారతీ ఎఎక్స్ఎ జనరల్ ఇన్సూరెన్స్ కలసి ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. రానూపోనూ ప్రయాణాలకు ఈ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది.

బంధన్ బ్యాంకు ఫలితాలు ఒకే

ముంబై, జనవరి 10: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో బంధన్ బ్యాంకు ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. బంధన్ బ్యాంకు 10శాతం అధికంగా రూ.331కోట్ల నికర లాభం ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం 54శాతం పెరిగి రూ.1124కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 9.9శాతం నుంచి 10.3శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 4 శాతం పెరిగి రూ.474వద్ద ట్రేడవు తోంది. మొదట రూ.451వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది.

ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీ షేర్లు పెరిగే అవకాశం

ముంబై, జనవరి 10: గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీ ఆ సమస్యల నుంచి బయటపడుతున్న పరిస్థితి కనిపిస్తున్నది. వర్షాభావం, ఎరువుల కొరత, ముడి సరకులు అందుబాటులో లేకపోవడం, క్రిమిసంహారక మందులు సరిగ్గా పని చేయకపోవడం వంటి సమస్యల వల్ల గత 3 సంవత్సరాలలో ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీ ఎంతగానో నష్టపోయింది. దీనివల్ల ఎగుమతులు కూడా మందగించాయి. దేశంలో పోటీ పెరగడం వల్ల ధరలు కూడా మందగించాయి. అయితే ఈ పరిశ్రమకు చెడ్డ రోజులు పూర్తి అయినట్లేనని ఇక మున్ముందు పరిస్థితి చక్కబడి లాభాల బాటవైపు పయనించవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిశ్రమలో ఎన్నో కంపెనీలు పని చేస్తున్నాయి. వీటిలో స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్ట్ అయిన కంపెనీలు కూడా ఉన్నాయి. యూపిఎల్‌ఎల్, పిఐ, శారదా క్రాప్ కెన్, ధనుకా అగ్రీ టెక్ వంటి కంపెనీ షేరు ధరలు బాగా పెరిగే అవకాశం వుంది.



మహిళలు బిజినెస్‌లో రాణించాలంటే...

న్యూఢిల్లీ, జనవరి 10: ఈ కాలంలో ప్రతి ఒక్కరూ ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడాలని అనుకుంటున్నారు. ఇందుకోసం ఎంతగానో కృషితో, పట్టుదలతో అనుకున్నది సాధించాలని, సాధించి నిరూపిస్తున్నారు. అయితే కొంతమంది మాత్రం అనుకున్నంతగా వృద్ధిలోకి రాలేకపోతున్నారు. ఇందుకు చాలా కారణాలున్నాయి. అలాంటి వారికోసం కొన్ని సూచనాలు అవి: ఏదైనా పని ప్రారంభించినప్పుడు ఇబ్బందులు రావడం సర్వసాధారణమే. కానీ అలాంటప్పుడు వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ముందడుగు వేయడం చాలా అవసరం. వ్యాపారంలో ముందుకు దూసుకుపోవాలంటే, మహిళలు ముఖ్యంగా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి. బిజినెస్ టాప్‌ప్లేస్‌లోకి వెళ్లాలంటే, టెక్నాలజీపరంగా కూడా నిష్ణాతులై ఉండాలి. ముఖ్యంగా కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం. ఎందుకంటే బిజినెస్‌పరంగా ఎంతో మందితో కమ్యూనికేట్ చేయాల్సి ఉంటుంది. వారికి వారి స్థానిక భాషల్లో చెబితేనే చక్కటి ప్రయోజనాలను పొందుతాం. మీరు ఎంచుకున్న రంగంలో నిష్ణాతులైన వారిని స్ఫూర్తిగా తీసుకోవడం ఒక సూచన. ఒక రకంగా చెప్పాలంటే వారే మీకు రోల్‌మోడల్‌గా పెట్టుకోవాలి. అప్పుడే ఆ రంగంలోని లోటుపాట్లు మీకు తెలుస్తాయి. ముందుకెళ్తారు. ప్రతీసారి మీకంటూ కొన్ని ఆలోచనలను పెట్టుకోవాలి. వాటిని దాటేసిన వెంటనే మళ్లీ మరొక ఆలోచన దాన్ని దాటాలని లక్ష్యంగా పెట్టుకుంటే లక్ష్య సాధనలో మీరు ముందుంటారు.








ప్రధాని ఎందుకు సిబిఐ చీఫ్‌ను తొలగించాలనుకుంటున్నారు?: రాహుల్

న్యూఢిల్లీ, జనవరి 10: మూడునెలలు సెలవులపై వెళ్లి తిరిగి వచ్చిన ఆలోక్‌వర్మ భవిష్యత్తు గురించి హైపవర్డ్ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంటుంది. కానీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రధానాధికారిని తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రశ్నించారు. రాఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు కుంభకోణంలో కేంద్రానికి వ్యతిరేకంగా ఆలోక్‌వర్మ విచారణ చేపట్టడమే ఇందుకు కారణమని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో హైపవర్ సెలక్షన్ కమిటీ సమావేశంకానున్నది. ఇందులో జస్టిస్ ఎకె సిక్రి, లోక్‌సభ ప్రతిపక్షనాయకుడు మల్లిఖార్జున కార్గే కూడా పాల్గొననున్నారు. మూడు నెలలు సెలవులపై వెళ్లిన కేంద్ర దర్యాప్తు సంస్థ డైరెక్టర్ ఆలోక్‌వర్మ తిరిగి బుధవారం రోజు ఆఫీస్ జాయిన్ అయ్యారు. 2018 అక్టోబరు 23న కేంద్ర ప్రభుత్వం బలవంతంగా ఆలోక్‌వర్మను సెలవులపై పంపింది. ఆలోక్‌వర్మ నియామకంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి), కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ఆలోక్‌వర్మ తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటికీ ఆయన ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకూడదని, ఈవారంలో జరగనున్న చట్టబద్ధమైన కమిటీ ఈ అంశంపై నిర్ణయం తీసుకోనున్నదని కోర్టు వెల్లడించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు కుంభకోణం నుంచి తన స్నేహితులను తప్పించడానికే ఆలోక్‌వర్మను పదవి నుంచి తప్పించారని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఆలోక్‌వర్మను సెలవులపై పంపిన సమయంలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గురించి వ్యంగ్యంగా మాట్లాడుతూ మిత్రుల్లారా నన్ను ప్రధానమంత్రిని చేయకండి. నేను కాపలాదారున్ని చేయండి. అని నరేంద్రమోదీ తన స్నేహితులతో అన్నట్లు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. కాపలాదారుడు రూ.526 కోట్ల విలువగల యుద్ధవిమానాన్ని రూ. 1,600 కోట్లకు కొనుగోలు చేశాడు. కాపలాదారుడు రూ. 30,000 కోట్లను అనిల్ అంబానీ జేబులో వేశాడు. అదే కాపలాదారు సిబిఐ డైరెక్టర్‌ను తొలగించాడు. ఎందుకంటే రాఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి సిబిఐ ప్రశ్నలు వేస్తుందనే భయంతో ఇలా చేశారని రాహుల్ గాంధీ వ్యంగ్యంగా మాట్లాడారు. నరేంద్రమోదీని ఎవరూ రాఫేల్ కుంభకోణం దర్యాప్తు నుంచి కాపాడలేరని, రూ. 30వేల కోట్ల ప్రజాధనాన్ని ప్రధాన మంత్రి తన స్నేహితుడు అనిల్ అంబానీకి ఇచ్చారని ట్విటర్‌లో పేర్కొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ డైరెక్టర్ ఆలోక్‌వర్మ తిరిగి పదవీ బాధ్యతలు స్వీక రించారు. ఇప్పుడు కొంచెం ఊరటగా ఉందని రాహుల్‌గాంధీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఏం జరుగుతుందో చూడాలని, రాఫేల్ కుంభకోణం నుంచి ఎవరు తప్పించుకోలేరని, తప్పించుకోవడం అసాధ్యమని ఆయన అన్నారు. ఆలోక్‌వర్మ విషయంపై జరిగే సమావేశం నుంచి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పారిపోవాల్సిందేనని, ఆలోక్‌వర్మ ప్రజాకోర్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో రాఫేల్ గురించి చర్చిస్తారని, ఏ ఒక్కరు కూడా రాఫేల్ కుంభకోణం నుంచి తప్పించుకోలేరని, రాఫేల్ అనేది నిజం. నిజం నుంచి ఎవరూ తప్పించుకోలేరని రాహుల్ గాంధీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

నవాజ్ షరీఫ్‌కు అస్వస్థత

ఇస్లామాబాద్,జనవరి 10: పనామా పత్రాల కుంభకోణం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అస్వస్థతతకు గురయ్యారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులతో బాధ పడుతుండడంతో బుధవారం వైద్య పరీక్షలు



నిర్వహించారు. పాకిస్థాన్ ముస్లీం లీగ్ నవాజ్ (పీఎంఎల్ఎన్) లీడర్, షరీఫ్ కుమార్తె మరియు నవాజ్ తండ్రి అనారోగ్యం గురించి తెలిసి మంగళవారం ఆయనను కలిశారు. 69 సంవత్సరాల షరీఫ్‌కు డిసెంబర్ 24న ఆల్ అజీజియా కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పనామా పత్రాల కుంభకోణం కేసులో పది సంవత్సరాల శిక్షను విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో పాటు 1.5 బిలియన్ డాలర్లు ,25 మిలియన్ డాలర్లను జరిమానాగా విధించింది. పది సంవత్సరాల శిక్ష పూర్తయిన తరువాత షరీఫ్‌ను ఎటువంటి ప్రజా కార్యకలాపాల్లో పాల్గొనడానికి వీలు లేదని కోర్టు తీర్పు నిచ్చింది.

'ఫోన్‌లో మాట్లాడనివ్వండి'

న్యూఢిల్లీ, జనవరి 10: అంతర్జాతీయ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలంటూ అగస్టా వెస్ట్‌ల్యాండ్ కేసులో కీలక నిందితుడు క్రిస్టియన్ మైఖల్ కోరారు. ఈ



మేరకు ఆయన గురువారం సిబిఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తన కుటుంబ సభ్యులు, లాయర్లు, స్నేహితులతో మాట్లాడేందుకు వీలుగా అంతర్జాతీయ ఫోన్‌కాల్స్‌కు అనుమతించాలని మైఖల్ కోరారు. దీనిపై ఈ నెల 14లోగా స్పందించాల్సిందిగా జైలు సూపరింటెండెంట్‌ను కోర్టు ఆదేశించింది. అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ డీల్ మధ్యవర్తిగా భారీ ఉత్తన అక్రమాలకు పాల్పడినట్టు క్రిస్టియన్ మైఖల్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ను విచారించేం టదుకు సిబిఐ అధికారులు ఇటీవల దుబాయ్ నుంచి భారత్‌కు తీసుకొచ్చారు.

జూలో ఉండే జంతువులు ఎవరో కాదు.. జూనియరే ట్రంపే !

వాషింగ్టన్, జనవరి 10: శరణార్థులుగా అమెరాకాకు వచ్చే వారిని జంతువులతో పోలుస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ జాత్యాహంకారం ప్రదర్శించారు. జీరో టాలరెన్స్ పేరిట శరణార్థులు, వారి పిల్లలను వేరు చేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే విమర్శల పాలవుతున్న సంగతి తెలిసిందే. అంతే కాదు వలసవాదులను అడ్డుకునేందుకు మెక్సికో సరిహద్దుల్లో గోడ నిర్మించేందుకు ట్రంప్ అడిగిన (500 కోట్ల డాలర్ల) డబ్బుపై ఏ నిర్ణయము తీసుకోకుండానే కాంగ్రెస్ వాయిదా పడింది కదా. ఈ క్రమంలో మెక్సికో గోడ నిర్మాణం ఆవశ్యకతను వివరాస్తూ.. 'జూలో ఓ రోజు మెత్తం ఎందుకు ఎంజాయ్ చేస్తారో తెలుసా. అక్కడ గోడలు ఉంటాయి కాబట్టి' అని ట్రంప్ జూనియర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చారు. ('నా పిల్లలు బతికి ఉంటే చాలు.. ఇంకేం ఒద్దు') కాగా జంతువుల బారి నుండి ప్రజలను కాపాడాలంటే గోడ కట్టక తప్పదు కదా అని అర్థం వచ్చేలా ఉన్న జూనియర్ రాతలపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. 'జాతి అహంకారినికి ఇది నిదర్శనం' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. 'జూలో ఉండే జంతువు ఎవరో కాదు ఈ జూనియరే' అంటూ మరొకరు ఘాటుగా స్పందించారు. గతంలో కూడా ఇదే రీతిలో సిరియా శరణార్థులపై జూనియర్ జాతి వివక్ష వ్యాఖ్యలు చేశాడు.

బతికున్న వాళ్లపై బయోపిక్‌లా? కోర్టుకు వెళ్లాలంటే డబ్బులు లేవు:

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కీలక వ్యాఖ్యలు!




ఢిల్లీ, జనవరి 10: బతికి వున్న వారిపై బయోపిక్‌లు తీయడం సమంజసం కాదని మాజీ ప్రధాని మన్మోహన్ అభిప్రాయపడ్డారు. రాజ్యసభ లాబీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన సంబాషణను ఆయన మీడియాకు తెలిపారు. తన జీవితాన్ని చిత్రంగా తీయడాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ వ్యతిరేకించారని ఆయన తెలిపారు. ప్రధాని కార్యలయం ఉద్యోగులే సమాచారాన్ని లీక్ చేయడం సరైన పద్దతి కాదని చెప్పారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగానే ఉందని సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. నాడు పివి నరసింహా రావు తనకు ఆర్థిక సంస్కరణల అమలులో పూర్తి స్వేచ్ఛనిచ్చారని గుర్తు చేసుకున్నారన్నారు. నాడు పటిష్టంగా చట్టాలు తీసుకురాడం వల్లే నేడు వాటిని మార్చే అవకాశం రాలేదని, ఆర్థిక వ్యవస్థ బాగుందని మన్మోహన్ తెలిపారన్నారు. నేడు దేశంలో నిజాయితీ కన్నా రాజకీయం, హింస పెరిగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారని శివాజీ తెలిపారు.

భారత మాజీ ప్రధాని వద్ద డబ్బులు లేవట. పదేల్లపాటు భారతావనికి ప్రధానిగా పని చేసిన ఆయన వద్ద కోర్టుకు వెళ్లడానికి డబ్బులు లేవట. ఈ విషయాన్ని ఏపీ మాజీ ఎంపీ, తన మిత్రుడు యలమంచిలి స్వయంగా చెప్పారట. 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' పేరిట మనమోహన్ బయోపిక తెరకెక్కగా, ఈ సినిమా ట్రైలర్‌లో కొన్ని సన్నివేశాలు మన్‌మోహన్‌ను కించపరుస్తున్నాట్లు కనిపించడంతో వివాదం చెలరేగింది. ఇక ఇదే విషయమై కోర్టును ఆశ్రయించి, పరువు నష్టం దావా వేయాలని మన్‌మోహన్ సింగ్‌కు కొందరు సలహా ఇచ్చారట. ఇదే విషయాన్ని శివాజీ వద్ద ప్రస్తావించిన మన్‌మోహన్ సింగ్.. కోర్టులో పోరాడేందుకు తన వద్ద డబ్బులు లేవని, న్యాయవాదులకు భారీగా ఫీజులు చెల్లించలేనని అన్నారని సమాచారం.

కాంగ్రెస్‌తో వేగలేకపోతున్న కర్ణాటక సిఎం

ఏడ్చినంత పని చేసిన ముఖ్యమంత్రి కుమారస్వామి..



బెంగళూరు, జనవరి 10: కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ తీరు తనను తీవ్రంగా బాధిస్తోందని, సీఎంలా కాకుండా ఓ క్లర్కు లా పని చేస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. జేడీఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగిన ఓ సమావేశంలో ఆయనీ వ్యాఖ్యలు చేసినట్టు జేడీఎస్ ఎమ్మెల్యేలు కొందరు తెలిపారు. సీఎం ఏడ్చినంత పని చేశారని, ఆయనతో కాంగ్రెస్ నేతలు బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారని తమతో చెప్పినట్టు తెలి పారు. రోజులను ఆయన కష్టంగా గడుపుతున్నారని పేర్కొన్నారు. వేరే దారి లేక కాంగ్రెస్ నేతలు చెప్పినట్టు చేయాల్సి వస్తోందని సీఎం తనతో చెప్పారని వివరించారు. కేబినెట్‌ను విస్తరించాలంటూ కాంగ్రెస్ నేతలు తనపై ఒత్తిడి తీసుకొస్తున్నారని చెబుతూ సిఎం ఆవేదన వ్యక్తం చేసినట్టు ఎమ్మెల్యేలు తెలిపారు. అయితే, ఈ విషయంలో వేచి చూసే ధోరణితో వ్యవహరిద్దామని సమావేశానికి హాజరైన జెడిఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సూచించినట్లు తెలుస్తోంది.

జకీర్‌నాయక్ వ్యతిరేకంగా ఆధారాలు అవసరం: అన్వర్ ఇబ్రహీమ్



న్యూఢిల్లీ, జనవరి 10: ఇస్లామిక్ బోధకుడు జాకిర్‌నైక్‌కు వ్యతిరేకంగా ఆధారాలు లభిస్తే మలేసియా చర్యలు చేపడుతుందని రూలింగ్ కూటమి మలేసియా నాయకుడు అన్వర్ ఇబ్రహీమ్ పేర్కొన్నారు. భారత్ అధికారకంగా ఎలాంటి ఆధారాలు చూపలేదని ఆయన పేర్కొన్నారు. 93 సంవత్సరాల మహతీర్ మహ్మద్ నేతృత్వంలోని పక్తాన్ హార్పన్ కూటమి ఎన్నికల అనంతరం గత సంవత్సరం ఇబ్రహీమ్ జైలు నుంచి విడుదల అయ్యారు. మలేసియా ప్రధాన మంత్రి డాక్టర్ మహ్మద్ పదవి నుంచి తప్పుకుంటే ఆ పదవిని చేపట్టాలని అన్వర్ ఇబ్రహీమ్ ఆశిస్తున్నారు. జాకిర్‌నైక్ కేసుకు సంబంధించి ఆధారాలు అవసరం ఉన్నాయని, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు మలేసియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, ఎవరైనా ఉగ్రవాదులుగా తయారైతే తట్టుకోలేమని ఇబ్రహీమ్ వెల్లడించారు. మత సంస్థల మధ్య శత్రుత్వాని ప్రేరేపించాడన్న ఆరోపణపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) నైక్‌కు వ్యతిరేకంగా 2016 చట్టం ప్రకారం మొదటిసారి కేసును నమోదు చేసిందని ఇబ్రహీమ్ స్పష్టం చేశారు. జాకిర్ నైక్ నిర్వహిస్తున్న ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఐఆర్ఎఫ్)ను హోంశాఖ 2017 సంవత్సరంలో రద్దుచేసింది. ఐఆర్ఎఫ్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన ఉగ్రవాదులు దాకాపై దాడికి దిగారన్న ఆరోపణలున్నాయి. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గత ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎన్ఐఎ జారీ చేసిన నోటీసులను ప్రస్తుత ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. మలేసియాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఉగ్రవాదానికి సంబంధించి బోధించేవారిని దేశ బహిష్కృతం చేయాలని నిర్ణయించిందని 2018 జూలైలో నైక్‌ను కలిసిన డాక్టర్ మహతీర్ పేర్కొన్నారు. భారత్, మలేసియా దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాల గురించి ఇబ్రహీమ్ పేర్కొంటూ రెండు దేశాల మధ్య వర్తకవాణిజ్యాలపై ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించాయని, రెండు దేశాల మధ్య పెట్టుబడుల గురించి కూడా వివరించారు.

జుట్టుకు రంగేసుకుని ఆలయంలోనికి వెళ్లా!:

36 ఏళ్ల దళిత మహిళ ప్రకటన

శబరిమల, జనవరి 10: శబరిమల ఆలయంలోకి ఇద్దరు మహిళలు ప్రవేశించారన్న వార్తలతో గత వారం కేరళ అట్టుడికింది. ఆ తర్వాత శ్రీలంకకు చెందిన శశికళ అనే మహిళ ఆలయంలోకి ప్రవేశించినట్టు వార్తలొచ్చాయి. తాజాగా 36 ఏళ్ల దళిత మహిళ సంచలన ప్రకటన చేసింది. 50 ఏళ్ల మహిళలా కన్పించేందుకు జుట్టుకు



డై వేసుకుని శబరిమల ఆలయంలోకి ప్రవే శించానని 36 ఏళ్ల మహిళ పి. మంజు తన ఫేస్‌బుక్ ఖాతాలో రాసుకొచ్చింది. అంతే కాదు, అయ్యప్పను దర్శించుకుంటున్న ఫొటోను కూడా పోస్టు చేసింది. అయితే, ఆ ఫొటోలు నిజమైనవో, కావో పరిశీలించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. తాను పోలీసు రక్షణ కోరలేదని, ఇతర భక్తులతో కలిసే వెళ్లానని ఆమె రాసుకొచ్చింది. 18 మెట్లు ఎక్కి అయ్యప్పను దర్శించుకున్నట్లు చెప్పింది. కాగా, గత అక్టోబర్‌లో ఆలయం లోకి వెళ్లేందుకు విఫల యత్నం చేసిన 20 మంది మహిళలలో మంజు కూడా ఒకరు కావడం గమనార్హం. విషయం తెలిసిన ఆందోళనకారులు కొల్లాంలోని ఆమె ఇంటిపై అప్పుడు దాడి చేశారు. తాజాగా మంజు ఫేస్‌బుక్ పోస్టుతో మరోమారు కలకలం రేగింది.

రాజకీయాల్లోకి కాశ్మీరీ ఐఎఎస్

శ్రీనగర్, జనవరి 9: దశాబ్దకాలం క్రితం సివిల్స్‌లో అగ్రశ్రేణిలో ఉత్తీర్ణుడయిన ఐఎఎస్ అధికారి షా ఫాసేల్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోనికి రావాలని నిర్ణయించుకున్నాడు. ఫరూక్ అబ్దు ల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాడు. జమ్ము కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ఈ ప్రకటనచేసారు. రాజకీయాల్లోనికి రావాల న్న ఫైసల్‌ను తాను స్వాగతిస్తు న్నట్లు వెల్లడించారు. అయితే ఇప్పటివరకూ ఐఎఎస్ చేరికపై ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఫైసల్ తన రాజీనామాను జమ్ముకాశ్మీర్‌లోని కేంద్ర పరి పాలనావిభాగంలో అందచేసినట్లు వెల్లడయింది. అధికారులు సైతం రాజీనామాలేఖ అందిందని ధృవీకరించారు. 35 ఏళ్ల సివిల్ సర్వీస్ టాపర్ 2009లోనే ఉత్తీర్ణుడయ్యాడు. మొట్టమొదటి కాశ్మీరీ యువకునిగా ఈ ర్యాంకు సాధించాడు. ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న స్వల్ప వ్యవధిలోనే ఫైసల్ కాశ్మీర్ విద్యాశాఖ డైరెక్టర్‌గాను, జమ్ము కాశ్మీర్ పవర్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా పని చేసారు. దక్షిణాసియాలో పెరుగుతున్న అత్యాచారాల సంస్కృతిపై ఆయన చేసిన ట్వీట్లు కొంత వివాదాల్లోనికి నెట్టాయి. ప్రభుత్వం ఆతనిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. వివాదాస్పద ట్వీట్ చేసిన అధికారిపై విచారణజరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. దక్షిణాసియాలోపెరుగుతున్న అత్యాచార సంస్కృతిపై తాను చేసిన ట్వీట్లకు తన బాస్‌నుంచి తనకు లవ్‌లెటర్ అందిందని మరోసారి వ్యాక్యానించాడు. ఐఎఎస్ అధికారి వ్యాఖ్యలను నేషనల్ కాన్ఫరెన్స్ ఛీఫ్ సైతం సమర్ధించారు. డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ అండ్‌ట్రెనింగ్ విభాగం ఫైసల్‌ను సివిల్స్‌నుంచి బైటికి నెట్టే ఉద్దేశ్యంతో ఉన్నటు ందని వెల్లడించారు. ఆయనకిచ్చి నపేజీలోని చివరిలైను ఆశ్చర్యపరిచేదిగాను, ఆమోదించదగినదిగాను లేదని అన్నారు. ఫైసల్ సమగ్రత, నిజాయితీలను ప్రశ్నించారని, ఫైసల్ చేసిన ట్వీట్‌లో నిజాయితీ లేదా అని ఎన్‌సి అధినేత ప్రశ్నించారు.



బులందషెహార్ కేసులో మరో నిందితుడు అరెస్టు

బులందషెహార్, జనవరి 10: ఉత్తరప్రదేశ్‌లోని బులంద షెహార్ కేసులో మరో నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎ.ఎస్.పి. అతుల్ కుమార్ శ్రీవత్సవ తెలిపారు. నేడు కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. శ్రీకర్ అగర్వాల్ అనే వ్యక్తిని ఈ కేసులో సంబంధం ఉన్నట్లుగా తమ విచారణలో తేలిం దని, అందుకే అతనిని అదుపులోకి తీసుకున్నట్లు శ్రీవత్సవ చెప్పారు. గత సంవత్సరం డిసెంబరు 3వ తేదీన బులందషెహార్‌లో జరిగిన అల్లర్లలో ఎస్.ఐ. సుబోద్‌కుమార్‌సింగ్‌ను హతమార్చిన విషయం తెలిసిందే. భజరంగ్‌దళ్ సభ్యుడు అయిన యోగేశ్‌రాజ్ ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. ఇతనిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసారు. యోగేశ్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం వీరిద్దరి సంభాషణలు వీడియోలో రికార్డు అయ్యాయని ఎ.ఎస్.పి చెప్పారు. తాము అమాయకులమని వీరిద్దరు చెబుతున్నారని ఆయన అన్నారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు 35 మందిని పోలీసులు అరెస్టు చేసారు.



పాక్ టీవీ ఛానెళ్లలో భారత్ కంటెంట్ వద్దు!

సంస్కృతికి విఘాతమంటూ పాకిస్థాన్ సిజె వ్యాఖ్యలు

ఇస్లామాబాద్, జనవరి 10: పాకిస్థానీ టీవీ ఛానెళ్లలో భారత్‌కు చెందిన అంశాలను (ఇండియన్ కంటెంట్) ప్రసారం చేసేందుకు సుప్రీం కోర్టు అనుమతించదని పాక్ ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ సాకిబ్ నిసార్ పేర్కొన్నారు. ఇది పాక్ సం స్కృతిని దెబ్బ తీస్తుందని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఛానెళ్లలో భారత్ కంటెంట్ ప్రసారాలపై హైకోర్టు నిషేధం విధించడాన్ని సవాల్ చేస్తూ పాకిస్థాన్ ఎలక్ట్రానిక్ మీడియా నియంత్రణ సంస్థ సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా పాక్ ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. తదు పరి విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేశారు.

చేతకానప్పుడు మేనిఫెస్టోలో ఎందుకు చేర్చారు? ఉద్ధవ్ థాకరే!



ముంబయి, జనవరి 10: శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మరోమారు విరుచుకుపడ్డారు. తాను రైతుల సమస్యలకే ప్రాధాన్యం ఇస్తానని తేల్చి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న మూడు మరాఠ్వాడా జిల్లాల్లో పర్యటించిన ఆయన రైతులతో మాట్లాడారు. కూటమి గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం తొలుత రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ వ్యవస్థ మన్ను తిన్న పాములా తయారైందని, దానిని తట్టి లేపాల్సిన అవసరం ఉందని అన్నారు. తనకి 'మన్‌కీ బాత్' అవసరం లేదని, తాను 'జన్‌కీ బాత్'నే వింటానని పేర్కొన్నారు. రైతు సమస్యలు పరిష్కరించకుండా తనతో కూటమి సాధ్యం కాదని స్పష్టం చేశారు. రైతు సమస్యలు, రామ మందిర నిర్మాణం వంటి వాటిని పరిష్కరిం చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కోర్టు తీర్పుల కోసం ఎదురు చూస్తున్న ప్పుడు మేనిఫెస్టోలో రామ మందిర నిర్మాణం వంటి హామీలను ఎందుకిచ్చారని బీజేపీని సూటిగా ప్రశ్నించారు.

పౌరసత్వ బిల్లుపై అసోంలో నిరసనలు ఉద్ధృతం

గువాహటి,జనవరి 10: పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్‌లకు చెందిన ముస్లిం యేతరులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఉద్దేశించిన 'పౌరసత్వ సవరణ బిల్లు'ను వ్యతిరేకిస్తూ అసోంలో నిరసనలు ఉధృతమయ్యాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు ప్రధాని మోదీ, సిఎం శర్వానందం దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ బిల్లును ఉపసంహరించుకునేంత వరకు మోడి, కేంద్ర మంత్రులను



అసోంలో అడుగుపెట్టనివ్వబోమని కేఎంఎస్ఎస్ అధిపతి అఖిల్ గొయి ప్రకటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, భాజాపా ఎమ్మెల్యేలు, ఎంపీలు సమావేశాలు నిర్వహించకుండా అడ్డుకుంటామన్నారు. ఏజీపీకి చెందిన అతుల్ బోరా, కేశవ్ మహంత, ఫణిభూషణ్‌చౌధరి తమ మంత్రి పదవులకు రాజీనామా చేశారు. అసోంటలో ప్రభుత్వం నుంచి ఏజీపీ బయటకు వచ్చిన సంగతి తెలిసిందే.

మెక్సికోతో మాట్లాడడం టైం వేస్ట్: ట్రంప్ వాకౌట్



వాషింగ్టన్,జనవరి 10: అమెరికా- మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణానికి సంబంధించిన అంశంలో బుధవారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ డెమెక్రటిక్ పార్టీకి చెందిన ప్రమఖ నేతలతో సమావేశమయ్యారు. దాని వల్ల ఎలాంటి ఉపయోగమూ లేకుండా పోయింది. దీంతో డెమెక్రాట్లతో మాట్లాడడం సమయం వృథా అంటూ ట్రంప్ మీటింగ్ నుంచి లేచి బయటకు వెళ్లి పోయారు. 'ఇది పూర్తిగా టైం వేస్ట్' అని తర్వాత ట్వీట్ చేశారు. నేను వాళ్లకు బైబై చెప్పి వచ్చేశాను. ఈ సమావేశం ఏమాత్రం ఉపయోగకరంగా లేదు అని ట్వీట్ లో పేర్కొన్నారు. మరోవైపు డెమోక్రాట్ నేత చక్ షమెర్ విలేకరులతో మట్లాడుతూ.. "ట్రంప్ టేబుల్‌పై గట్టిగా చర్చిచి పైకి లేచి అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు. మరోసారి ఆయన కోపాన్ని ప్రదర్శించారు. ఎందుకంటే ఆయన అనుకున్న ట్లు జరగటే్లదు కాబట్టి"అని అన్నారు. షట్‌డౌన్ ముగియాలంటే గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందేనని ట్రంప్ సమావేశంలో అన్నట్లు తెలుస్తోంది. అయితే డెమోక్రటిక్ నేత, ప్రతి నిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ అందుకు అంగీ కరించలేదని సమాచారం. మెక్సికోతో సరిహద్దులో పటిష్ఠ భద్రత ఉండాలని, అందుకు గోడ నిర్మిం చాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. గోడ నిర్మా ణానికి నిధులు కేటాయించాలని అంటున్నారు. అయి తే ప్రతిపక్ష డెమో క్రాట్లు మాత్రం నిధులు ఇచ్చేందుకు అంగీకరించడం లేదు.

దీంతో ద్రవ్య వినిమయ బిల్లు పెండింగ్‌లో ఉండిపోయి అమెరికా పాక్షికంగా షట్‌డౌన్ అయ్యింది. దీంతో గోడ నిర్మాణం విషయంలో పరస్పర అంగీకారం కోసం రిపబ్లికన్లు, డెమోక్రాట్ల మధ్య చర్చలు జరుగుతున్నాయి.





Career
విద్య-ఉపాధి-వికాసం



ప్రభుత్వ రంగ ఉద్యోగ నియామకాలు ఇలా...

ప్రతీ ఇంజినీరింగ్ విద్యార్థి తన తరువాతి ప్రణాళికలో గేట్ తప్పనిరిగా ఉంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే చాలా మంది విద్యార్థులు గేట్ రాయడానికి మొగ్గు చూపుతున్న విషయం అందరికీ తెలిసిందే. దీనితో ఉన్నత చదువులతో పాటు ఉద్యోగం కూడా సొంతం చేసుకోవచ్చు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) స్కోరుతో ఐఐటి, ఎన్ఐటి, ఇతర ఇన్‌స్టిట్యూట్‌లలో ఎంటెక్ ప్రవేశం పొందడంతోపాటు కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో ఉద్యోగం సొంతం చేసుకునే అవకాశం లభిస్తుంది. గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్, ట్రైనీ ఇంజినీర్స్ వంటి ఎంట్రీ లెవల్ పోస్టుల భర్తీకి పలు పిఎస్‌యులు షెడ్యూల్ విడుదల చేస్తున్నాయి. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఒకే పరీక్ష తో అటు మంచి ఇన్‌స్టిట్యూట్‌లో ఎంటెక్, ఇటు పిఎస్‌యులో ఉద్యోగం సంపాదించుకోవచ్చు. అంతటి ప్రాధాన్యం ఉన్న గేట్ పరీక్ష ఫిబ్రవరి 2 నుంచి జరుగుతున్న తరుణంలో దానికి ఎలా సన్నద్ధమవ్వాలి, గేట్ స్కోర్‌తో పిఎస్‌యులో నియామక విధానం తెలుసుకుందాం...బిహెచ్ఇఎల్, గెయిల్, హెచ్ఎఎల్, ఐఓసిఎల్, ఎస్‌టిపిసి, ఒఎన్‌జిసి వంటి 50 వరకు పిఎస్‌యులు గేట్ స్కోర్ ఆధారంగా ఎంట్రీ లెవల్ ఇంజినీర్ పోస్టుల భర్తీ చేస్తున్నాయి. ఇందులో చేరికతోనే వేతనం భరీగానే ఉంటుంది. అందుకే పిఎస్‌యు పోస్టులకు చాలా పోటీ ఉంటుంది. నేడు ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ రంగం సంస్థలో ఖాళీలంటే నిరుద్యోగులకు నోట్లో పంచదార పోసినట్లే. అందులోనూ ఇంజినీరింగ్ వారికంటే వేరే ఏ పరీక్షలు లేకుండా తాము రాసే పరీక్షలతోనే దక్కుతుండడం, జీతభత్యాలు కూడా భారీగా ఉండటంతో బిటెక్ విద్యార్థులు గేట్ స్కోర్‌పై దృష్టి సారించటం మంచిది. ఇప్పటికే ప్రిపరేషన్ ముగించుకుని రివిజన్ దిశలో ఉన్న విద్యార్థులు పిఎస్‌యు ఉద్యోగమే లక్ష్యంగా ప్రిపేర్ అవ్వడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

ఎంపికవిధానం:

పిఎస్‌యులు నేరుగా గేట్ స్కోర్‌తోనే ఎంపికను నిర్ధారించడం లేదు. ముందుగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను గేట్ స్కోర్‌నుబట్టి షార్ట్ లిస్ట్ చేస్తాయి. ఆతర్వాత గ్రూప్‌డిస్కషన్, లేదా గ్రూప్‌టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తాయి. చివరి జాబితా ఖరారు చేయడానికి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని వీటిలో ప్రతిభ చూపిన వారిని మాత్రమే ఎంపిక చేస్తారు.

ప్రాధాన్యతలు:

పిఎస్‌యులు గేట్ స్కోర్‌కు 75%వెయిటేజి, తర్వాత నిర్వహించే గ్రూప్ డిస్కషన్‌లేదా గ్రూప్ టాస్క్‌లకు గరిష్టంగా పదిశాతం, పర్సనల్ ఇంటర్వ్యూకు పదిహేను శాతం చొప్పున వెయిటేజి ఇస్తున్నాయి. మరికొన్ని పిఎస్‌యులు గేట్ స్కోర్ కు 60%నుంచి 65%వెయిటేజీ ఇస్తూ మిగితా మొత్తాన్ని జిడి/పిఐలకు కేటాయిస్తున్నాయి.

గ్రూప్‌డిస్కషన్:

గ్రూప్ డిస్కషన్‌లో భాగంగా కొంతమంది అభ్యర్థులను గ్రూపులుగా చేస్తారు. ఒక్కో గ్రూప్‌లో ఐదు నుంచి పది మంది అభ్యర్థులు ఉంటారు. ప్రతి గ్రూప్ కు ఏదైనా ఒక టాపిక్ ఇచ్చి దానిపై ఆ గ్రూపులోని ప్రతీ అభ్యర్థి మాట్లాడవలసిందిగా కోరుతున్నారు. ఈ ప్రక్రియ ఇరవై నుంచి ముప్పై నిమిషాలపాటు జరుగుతుంది. ప్రతీ అభ్యర్థికి సగటున ఐదు నుంచి ఆరు నిమిషాల సమయం కేటాయిస్తారు.

గ్రూప్‌టాస్క్ :


పిఎస్‌యుల నియామక ప్రక్రియలో అమలవుతున్న మరోసరికొత్త విధానం గ్రూప్‌టాస్క్. దీనినే షార్ట్‌ఫాంలో జిటి అని కూడా అంటారు. అయితే గ్రూప్ డిస్కషన్ లేదా జిటి నిర్వహిస్తున్నారు. జిటి అంటే వాస్తవ సమస్యను అభ్యర్థుల ముందుంచి పరిష్కారం కనుక్కోమని సూచిస్తారు. జిటి టాపిక్స్ అభ్యర్థుల కోర్ సబ్జెక్ట్ కు సంబంధించినవే ఉంటాయి. వీటిని కూడా అభ్యర్థులు బృందాలుగా ఏర్పడి పరిష్కారమార్గం కనుగొనాల్సి ఉంటుంది.

వ్యక్తిగత ఇంటర్వ్యూ:

గ్రూప్‌డిస్కషన్ లేదా గ్రూప్ టాస్క్‌లో విజయం సాధించిన అభ్యర్థులు చివరగా ఎదుర్కొనాల్సిన ప్రక్రియ పర్సనల్ ఇంటర్వ్యూ. అభ్యర్థి వ్యక్తిగత నేపథ్యం, టెక్నికల్ నాలెడ్జ్‌లను పరిశీలించే విధంగా ఇంటర్వ్యూలో ప్రశ్నలు అడుగుతారు. బిటెక్‌లో చేసిన ప్రాజెక్ట్ వర్క్, మినీ ప్రాజెక్ట్స్, ఇంటర్న్‌షిప్స్ వంటి వాటివల్ల అభ్యర్థులకు వచ్చిన నైపుణ్యాలు ఒక సమస్యకు లంభించిన పరిష్కారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అభ్యర్థుల ఆప్టిట్యూడ్, ఆటిట్యూడ్ కూడా పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న ఉద్యోగం పట్ల, సంస్థపట్ల ఉన్న ఆసక్తి అందుకు కారణం భవిష్యత్తు లక్ష్యాలు వంటి ప్రశ్నలు అడుగే అవకాశముంది. దీంతోపాటు అభ్యర్థులకు ఇష్టమైన సబ్జెక్టు అది దరఖాస్తు చేసుకున్న పోస్ట్‌కు ఎలా ఉపయోగపడుతుంది. అనే ప్రశ్నలు అడిగే ఛాన్స్ కూడా ఉంది. వీటికి అభ్యర్థులు సమర్థవంతంగ సమాధానాలిస్తే ముందు దశలో జరిగిన వాటి మార్కులు, ఇంటర్వ్యూ మార్కులు కలిపి తుది జాబితా విడుదల చేస్తారు.

వివరాలు:

పిఎస్‌యులు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు గేట్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయిస్తున్నాయి. అందుబాటులో ఉన్న ఖాళీలు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఈ కటాఫ్‌ను నిర్ణయిస్తున్నాయి. గత రెండేళ్లుగా వీరి సంఖ్య పెరుగుతుండటంతో దానికి అనుగుణంగానే కటాఫ్ కూడా పెరుగుతోంది. జనరల్ కేటగిరీలో 750నుంచి 800, రిజర్వ్‌డ్ కేటగిరీలో 500 నుంచి 600 వరకు ఉంటుంది. కాబట్టి విద్యార్థులు తప్పక దీనిలో స్కోర్ సాధించడానికి కృషిచేయాల్సి ఉంటుంది.



విజయం సాధించాలంటే :

గ్రూప్‌డిస్కషన్ / గ్రూప్ టాస్క్, పర్సనల్ ఇంటర్వ్యూలలో విజయం సాధించాలంటే అభ్యర్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతోపాటు, సమకాలీన పరిణామాలు, సామాజిక పరిస్థితులను ప్రభావితం చేస్తున్న నాన్‌టెక్నికల్ అంశాలపైనా అవగాహన పెంచుకోవాలి. గ్రూప్‌టాస్క్‌లో విజయం కోసం సబ్జెక్ట్ నాలెడ్జ్‌ను వాస్తవ పని వాతావరణంలో అన్వయించుకునే నైపుణ్యాలు పెంపొందిచుకోవాలి. గేట్ ప్రిపరేషన్ సాగిస్తున్నప్పుడే చదువుతున్న అంశాలను ఇలాంటి దృక్పథంతో ప్రాక్టీసు చేస్తే రెండు రకాలుగా ఉపయోగపడుతుంది. ఈ మధ్యకాలంలో గేట్‌లో అప్లికేషన్ ఓరియెంటెడ్ ప్రశ్నల శాతం పెరుగుతుందనేచెప్పాలి.

జీతభత్యాలు:

పిఎస్‌యు నియామకాలు ఖరారు చేసుకున్న అభ్యర్థులు ప్రారంభంలోనే రూ.12లక్షల నుంచి రూ.18లక్షల వార్షిక వేతనం పొందే వీలుంది. కొన్ని పిఎస్‌యులు సర్వీస్ బాండ్ నిబంధన విధానాన్ని అమలు చేస్తున్నాయి. అంటే నియామకం ఖరారైన అభ్యర్థులు ఖచ్చితంగా నిర్థిష్ట కాలంపాటు సంస్థలో పనిచేస్తామనా అంగీకార పత్రం ఇవ్వాలి. ఈ వ్యవధి రండేళ్ల నుంచి మూడేళ్ల వరుకు ఉంటుంది.

దరఖాస్తు విధానం:

వాస్తవానికి గేట్ ఫలితాలు విడుదలైన తర్వాత పిఎస్‌యులు దరఖాస్తు ప్రక్రియల ను ప్రారంభిస్తున్నాయి. అయితే అభ్యర్థుల ప్రయోజనార్థం సంబంధిత నియామక ప్రక్రియషెడ్యూల్‌ను ముందుగానే ప్రకటిస్తున్నాయి. కొన్ని పిఎస్‌యులు షెడ్యూల్ లు విడుదలచేసి ఎంపిక ప్రక్రియ వివరాలను అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతున్నాయి. వీటిని తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలి.

నోటిఫికేషన్లు :

గేట్ స్కోర్ ఆధారంగా నియమకం చేపట్టే పిఎస్‌యుల్లో కొన్ని పిఎస్‌యులు ఇప్పటికే నోటిఫికేషన్లు విడుదల చేశాయి. అభ్యర్థులు వీటిని గమనించి దరఖాస్తు చేసుకోవాలి.

కామన్ 'లా' అడ్మిషన్‌టెస్ట్

దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ లా యూనివర్సిటీల్లో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్-2019 నోటిఫికేషన్ విడుదలైంది.

పరీక్షపేరు: కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్), **విద్యాసంవత్సరం:** 2019-20 **కోర్సులు:** డిగ్రీ, పిజి. **ప్రవేశాలు కల్పించే ఎన్ఎల్‌యులు:** బెంగళూరు, హైదరాబాద్(నల్సార్), భోపాల్, కోల్‌కొతా, జోధ్‌పూర్, రాయ్‌పూర్, గాంధీనగర్, లక్నో, పంజాబ్, పాట్నా,కోచి, ఒడిశా, రాంచీ, అసోం, విశాఖపట్నం, తిరుచిరాపల్లి, ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్. మొత్తం 19 ఎన్ఎల్‌యులు ప్రవేశాలు కల్పిస్తాయి. క్లాట్ స్కోర్‌తో ఇటీవల కాలంలో కొన్ని సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. **అర్హతలు:** డిగ్రీ కోర్సులకు కనీసం 45%మార్కులతో ఇంటర్ లేదా 10+2 లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. ఎస్సి,ఎస్టి, అభ్యర్థులు అయితే 40% మార్కులతో ఉత్తీర్ణత. మార్చిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పిజి కోర్సులకు కనీసం 55%మార్కులతో ఎల్ఎల్‌బి/ ఐదేండ్ల ఎల్ఎల్‌బి (ఆనర్స్)లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. ఏప్రిల్/మేలో చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారు కూడా



దరఖాస్తు చేసుకోవచ్చు. **వయోపరిమితి:** యుజి, పిజి కోర్సులకు ఎటువంటి గరిష్ట వయోపరిమితి లేదు. **ఎంపికవిధానం:** క్లాట్ ఉత్తీర్ణత. **పరీక్ష విధానం:** ఇంగ్లీష్, లీగల్‌ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, జికె, కరెంట్ అఫైర్స్, ఎలిమెంటరీ మాథమెటిక్స్, న్యూమరికల్ ఎబిలిటీపై ప్రశ్నలు ఇస్తారు. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా, **దరఖాస్తు ప్రారంభతేదీ:** జనవరి10, **దరఖాస్తు ఆఖరుతేదీ:** మార్చి31, **క్లాట్ పరీక్షతేదీ:** మే12,**వెబ్‌సైట్:** http://www.clat.ac.in

టాటా మెమోరియల్‌లో..

వారణాసిలోని టాటా మెమోరియల్ సెంటర్(టిఎంసి) లో కింద పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**పోస్టుపేరు:** అసిస్టెంట్ ప్రొఫెసర్

విభాగాలవారీగా:
సర్జికల్ ఆంకా లజీ, అనెస్థీషి యాలజీ, హెమటో పాథా లజీ, మెడికల ఆంకా లజీ, గ్యాస్ట్రో ఎంటరా లజీ, న్యూక్లియర్ మెడిసిన్, ప్రివెంటివ్ మెడిసిన్, పల్లేటివ్ మెడిసిన్.మెడికల్ సూపరిండెంట్, అసిస్టెంట్ సూపరిండెంట్, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి25, **హార్డ్‌కాపీలు పంపడానికి ఆఖరుతేదీ:** ఫిబ్రవరి1, ఇంకా మిగిలిన వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. **వెబ్‌సైట్:** http://tmc.gov.in

టిఎస్ ఎంసెట్ షెడ్యూల్ విడుదల



వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్(సెట్) లకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టిఎస్‌సి హెచ్ఇ) తేదీలను ఖరారుచేసింది. దీని లో సెట్ పరీక్షల షెడ్యూల్‌తోపాటు వాటిని నిర్వహించే యూనివర్సిటీలను పేర్కొంది. మే3 నుంచి 9 వరకు వరుసగా ఎంసెట్ పరీక్షలు జరుగు తాయి. ముందుగా



ఎంసెట్ ఇంజి నీరింగ్ స్ట్రీమ్ నిర్వహించిన తర్వాత అగ్రికల్చర్ స్ట్రీమ్ పరీక్షలు జరుగుతాయి. టిఎస్ పిఇసెట్ మినహా మిగితా అన్ని పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగానే జరుగుతాయి. టిఎస్‌పిఇసెట్ మాత్రం శారీరక దృఢత్వం, నైపుణ్యాల ఆధారంగా నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తెలిపారు.

ఎంట్రన్స్ టెస్ట్‌ల షెడ్యూల్:

సెట్	యూనివర్సిటీ	పరీక్షతేదీ	ఉదయం	మధ్యాహ్నం
టిఎస్ఎంసెట్	జెన్‌టియుహెచ్	మే-3,4,6(ఇంజినీరింగ్) మే-8,9(అగ్రికల్చర్)	10.00-1.00	3.00-6.00
టిఎస్ ఇసెట్	జెన్‌టియుహెచ్	మే-11	10.00-1.00	3.00-6.00
టిఎస్ పిఇసెట్	జెన్‌టియుహెచ్	మే-20		
టిఎస్ఐసెట్	కెయు,వరంగల్	మే-23,24	10.00-12.30	2.30-5.00
టిఎస్‌లాసెట్	ఒయు,హైదరాబాద్	మే-26	11.00-12.30	
టిఎస్ఐసెట్	ఒయు,హైదరాబాద్	మే-26		2.30-4.00
టిఎస్‌లాసెట్	ఒయు,హైదరాబాద్	మే-27,29	10.00-12.00	2.00-4.00
టిఎస్‌లాసెట్	ఒయు,హైదరాబాద్	మే-30,31	11.00-1.00	3.00-5.00

ఎస్‌బిఐలో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ఎస్‌బిఐ బ్యాంకు స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. స్టాటిస్టిక్స్, ఇంజినీరింగ్, న్యాయవాదవిద్య తదితర వాటిల్లో డిగ్రీలు పొందిన అభ్యర్థులకు భారీ వేతనాలు ఇవ్వనుంది. బ్యాంకు ప్రకటించిన 31 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ ఆరంభమైంది. అర్హతలు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జనవరి 31లోపు దరఖాస్తు చేసుకోవాలి.ఈ స్పెషల్ క్యాడర్ పోస్టులకు ఎంపికైతే ఆకర్షణీయమైన వార్షిక వేతనం లభిస్తుంది.



ఖాళీలసంఖ్య:32,
ఖాళీలవివరాలు: డిప్యూడీ మేనేజర్ (స్టాటిస్టిషియన్)-2, ప్రాజెక్టు డెవలప్ మెంట్ మేనేజర్-అగ్రికల్చర్/ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్/ రీటెయిల్/ కార్పొరేట్ బ్యాంకింగ్-3, సర్వీసింగ్ డిజిటల్ మేనేజర్-3,బిజినెస్ అసలిస్ట్/ కస్టమర్‌సర్వీస్ అనలిస్ట్ మేనేజర్-3, ఆన్‌లైన్ ఫుల్‌ఫిల్‌మెంట్/ ఇంటిగ్రేషన్ అండ్ జర్నీ/ సూపర్ స్టోర్‌ఫుల్‌ఫిల్‌మెంట్ మేనేజర్-3, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్-4, ఈ పోస్టులన్నింటికీ **పేస్కేల్** : రూ.18లక్షలు, స్టాటిస్టిషియన్ పోస్టుకు రూ.15లక్షలు, లీగల్ హెడ్ -1, ప్రొడక్ట్ , ఇన్వెస్ట్‌మెంట్ అండ్ రిసెర్చ్ హెడ్-1,**పేస్కేల్:** లీగల్ హెడ్‌కు రూ.47లక్షల నుంచి 52లక్షల వరకు. ఎన్‌సిఎల్‌టి డిజిఎం-1, లాడిజిఎం-1 క్రెడిట్ మానిటరింగ్ ఎగ్జిక్యూటివ్-10. **డిజిఎం పోస్టుకు పేస్కేల్:** రూ. 35లక్షల నుంచి 47లక్షలు. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్,పిజి, బిఇ, సిఎ, అనుభవం. **ఎంపికవిధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా, **ఫీజువివరాలు:** జనరల్, ఒబిసిలకు రూ.600/-,ఎస్సి,ఎస్టి దివ్యాంగులకు రూ.100. **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి 31

గమనిక: ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తిచేయటంతో పాటు సంబంధిత డాక్యుమెంట్ కాపీలను ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది.

నాన్‌టీచింగ్ స్టాఫ్



పర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి)లో నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. అసిస్టెంట్ రిజిస్ట్రార్-2, జూనియర్ సూపరిండెంట్-4, సీనియర్ అసిస్టెంట్-1, జూనియర్ అసిస్టెంట్-8, జూనియర్ అకౌంటెంట్స్ ఆఫీసర్-2, జూనియర్ అసిస్టెంట్ అకౌంట్స్-5,లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్-1,మెడికల్ ఆఫీసర్-1,స్టాఫ్‌నర్స్-2, జూనియర్ టెక్నికల్ సూపరిండెంట్-2, సీనియర్ ల్యాబ్ అసిస్టెంట్-3, జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్-15.

గమనిక: దేశంలోని ఏప్రాంతం వారైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి11, మిగిలిన వివరాల కోసం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

వెబ్‌సైట్: www.iitrpr.ac.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

మేనేజ్‌మెంట్ ట్రైనీలు

విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్)లో మేనేజ్ మెంట్ ట్రైనీ, అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన



విడుదల చేసింది. **ఖాళీలసంఖ్య:** 77, **పోస్టుపేరు:** మేనేజ్‌మెంట్ ట్రైనీ-టెక్నికల్, విభాగాల వారీగా **ఖాళీలు:** ఎలక్ట్రికల్ -20, మెకానికల్ -31, మెటలర్జీ-26, **అర్హత:** ఫుల్‌టైం బిఇ/బిటెక్‌లో సంబంధిత బ్రాంచీలో కనీసం 60%మార్కులతో ఉత్తీర్ణత. ఎస్సి/ఎస్టిలు అయితే 50%మార్కులతో ఉత్తీర్ణత. **వయోపరిమితి:** 2018 డిసెంబర్1 నాటికి 27 సంవత్సరాలు మించరాదు. **పేస్కేల్:** రూ.24,900-50,000/- **ఎంపికవిధానం:** గేట్-2019 స్కోర్‌ద్వారా, **పోస్ట్:** అసిస్టెంట్ మేనేజర్, కంపెనీసెక్రటరీ. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో,

దరఖాస్తు ఆఖరుతేదీ: ఫిబ్రవరి20.**గమనిక:** ఫైనలియర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఆగస్టు నాటికి ప్రొవిజినల్ సర్టిఫికెట్‌ను దాఖలు చేయాలి. **వెబ్‌సైట్** :http://www.vizagsteel.com

బెల్‌లో ఇంజినీర్లు



బెంగళూరులోని భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్) ఇంజినీర్లు, మేనేజర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

పోస్టుపేరు: సీనియర్ ఇంజినీరు. **ఖాళీలసంఖ్య:** 12, **పేస్కేల్:** రూ. 50,000/-1,60,000. **పోస్టుపేరు:** డిప్యూటీ మేనేజర్ **ఖాళీలసంఖ్య:** 2, **పేస్కేల్:** రూ.60,000/ -1,80,000. వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: www.bel-india.in

కోడి కత్తికేసు రికార్డులు మాకిప్పించండి
కోర్టును అభ్యర్థించిన ఎన్ఐఏ

విజయవాడ, జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి: కోడికత్తికేసు తమకు రికార్డులు మాకిప్పించాలని విజయవాడ కోర్టులో ఎన్ఐఏ రిక్విజెషన్ పిటీషన్ దాఖలు చేసింది. కోడికత్తి కేసుపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఎన్ఐఏ కోర్టుకు బుధవారం తెలిపింది. విశాఖలోని 7వ ఎంఎం కోర్టు నుండి రికార్డులు ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చింది. డిజిపి నుండి అనుమతి రాకపోవడంతో రికార్డును ఇవ్వలేక పోతున్నట్లు కోర్టుకు ఏపి పోలీసులు తెలిపారు. వైసిపి అధ్యక్షుడు జగన్‌పై విశాఖ విమానాశ్రమయం లో జరిగిన దాడికి సంబంధించి కేసును విజయవాడ కోర్టుకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును విజయవాడకు బదిలీ చేయాలంటూ ఎన్ఐఏ విజయవాడలోని మెట్రోపాలిటన్ కోర్టులో పిటీషన్‌ను దాఖలు చేసింది. దానిని పరిశీలించిన న్యాయమూర్తి కేసు పూర్తి వివరాలను విశాఖపట్నం ఏడవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నుండి విజయవాడకు బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు కేసు ఫైల్‌ను విజయవాడకు పంపించనున్నారు.

నకిలీల బెడద - రైతన్నల గోడు

- కరిగిన రైతన్నల ఆస్తులు
- రైతులను నిట్టనిలువునా ముంచిన భారత్ సీడ్ ఏజన్సీస్
- మూడు ఎకరాల సాగులో కాయకూడా కాయని వైనం
- రూ. లక్షల్లో నష్టం



సాగుచేసినా.. రాబడి రాని పొలంలో రైతు విజయభాస్కర్‌రెడ్డి -(ఇన్‌సెట్లో) భారత్‌సీడ్ ఏజన్సీస్ దుకాణంలో కొన్న విత్తనాల రశీదు, కంపెనీ ప్యాకెట్

పులివెందుల, జనవరి 10, ప్రభాతవార్త : ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, వరుణదేవుడు కరుణించక మరోవైపు, పంట చేతికి రాక అప్పుల పాలవుతున్న రైతన్నకు మరొక వైపు నుంచి నకిలీ విత్తనాల బెడదతో పాతాళానికి వెళ్తున్నాడు. ఎన్నో ఆశలతో రైతన్న పంట సాగుచేసుకుంటే వేలకు వేలు దండుకుంటున్న ఎరువుల దుకాణదారులు రైతన్నల ఆశలకు గండికొడుతున్నారు. ఎక్కడ చూసినా అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నకిలీ విత్తనాలు రాజ్యమేలుతున్నారు. వేముల మండలం పెద్దజూటూరు గ్రామంలో ఉన్న చప్పిడి విజయభాస్కర్‌రెడ్డి అనే రైతు ప్రొద్దుటూరుకు చెందిన భారత్ సీడ్ ఏజన్సీస్ వారి నుంచి కలింగర విత్తనాలను హేమావతి కంపెనీకి చెందినవి తెచ్చి సాగుచేశాడు. కానీ రైతన్న ఆశలు నెరవేరకపోగా ఆయన ఆశలన్నీ కన్నీళ్లతో కరిగిపోతున్నాయి. మూడు ఎకరాలు సాగుచేస్తే ఒక్క కాయ కూడా కాయకుండా పోవడంతో రైతు లబోదిబోమంటున్నాడు. అధికారులకు విన్నవించుకుంటే వారు ఏ మాత్రం పట్టించుకోలేదు. ఎరువుల దుకాణ యజమానికి వెళ్లి ఒక్క కాయ కూడా కాయలేదు. నా పరిస్థితి ఏమిటని అడిగితే నీకు ఇష్టం ఉన్న వారికి చెప్పుకో.. భయపడేది లేదంటూ బెదిరించినట్లు రైతు వాపోతున్నాడు. ఈ మధ్యకాలంలో పులివెందులలోనే గురుబాలాజి ఎరువుల దుకాణ యజమాని కూడా నకిలీ విత్తనాలు రైతుకు సరఫరా చేయడంతో పంట చేతికి రాక దుకాణదారునిపై ధర్నా చేసి నష్టపరిహారాన్ని వచ్చేలా చేసుకున్నారు. అయితే విజయభాస్కర్‌రెడ్డి అనే రైతు తనకు ఎరువుల దుకాణదారుడిని ఎదిరించే ధైర్యం లేకపోవడంతో నష్టం వచ్చినా కూడా ఏమీ చేయలేని స్థితిలో నిలిచిపోయారు. ఎకరాకు రూ.1.20లక్షల చొప్పున వెచ్చించి మూడు ఎకరాల్లో కలింగర సాగుచేస్తే ఒక్క కాయ కూడా కాయకపోవడంతో రైతు ఆవేదన వర్ణనాతీతంగా మారింది. సాగుచేసిన పంట పచ్చగా పెరిగిన ఏ మాత్రం కాయలు కాయలేదు. దీంతో ఆ ఎరువుల దుకాణ యజమానిని కలిసి నీవు ఇచ్చిన విత్తనాలు సాగుచేసినా కూడా పంట రాబడి చేతికి రాలేదని, నాకు న్యాయం చేయాలని కోరినా కూడా అతని గోడును ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు చేసుకోపో.. భయపడేది ఏమీ లేనట్లు రైతుపైనే చిందులేశాడు. కనీసం అధికారులైనా రైతు మొరను ఆలకిస్తారంటే వారు కూడా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. రూ.6600కు విత్తనాలు కొనుగోలు చేస్తే ఒక్క రూపాయి కూడా చేతికి రాకపోవడంతో రైతన్న దుస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని సంబంధిత ఎరువులు దుకాణంపై చర్యలు తీసుకుని రైతుకు న్యాయం జరిగేలా చూడాలని రైతు కోరుతున్నాడు.

ముగ్గురాయికి ఆ ముగ్గురే దిక్కా?

- ఒబివిపి05 - కోట్లలో ఆదాయాన్ని ఇచ్చిన ఖనిజం
- దేశాలన్నీ తిరిగినా దండగే
- నీరుగారిన అమ్మకాలు
- లక్షల్లో కార్పొరేషన్‌కు ఖర్చులు
- ఆ ముగ్గురు ప్రైవేటు బయ్యర్లే ముగ్గురాయికి దిక్కు అంటున్న యాజమాన్యం
- ఈసారి టెండర్లలో ధర తగ్గే అవకాశాలు
- బంపర్ ఆఫర్లు

ఓబులవారిపల్లె, జనవరి10 ప్రభాతవార్త: ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ముగ్గురాయికి విదేశాల్లో సొంత అమ్మకాలు లేకుండా పోయాయి. ఈ అమ్మకాల కోసం గత మూడున్నర సంవత్సరాల పాటు దేశాలన్ని తిరిగినా దండగే అయ్యింది. చివరకు మళ్లీ యేడాది మరో వారంలో టెండర్లు జరగబోయే సమయం ఆసన్నమైనప్పటికి విదేశీ అమ్మకాలపై నీరుగారాయి. దీనికోసం సంస్థ ఎండి ఎనిమిది దఫాలుగా దుబాయి, అమెరికా, అబుదాబి, స్పెయిన్ దేశాల్లో పర్యటించారు. అయితే ఏ దేశం వారు కూడా చూసి వెళ్లడం తప్పా కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. గత యేడాది ముగ్గురాయిని అమ్మకాలు చేసేందుకు ప్రైవేటు బయ్యర్లను ఆశ్రయించక తప్పలేదు. అయితే ఈ యేడాది టెండర్లలోనైనా కార్పొరేషన్ సొంత అమ్మకాలు చేసేందుకు అవకాశం లేకుండా పోయింది. గత యేడాది ప్రైవేటు బయ్యర్లకు ముగ్గురాయిని ధర తక్కువతో విక్రయించడమేగాకుండా వారికి ఏ-1 బయ్యర్ లక్ష టన్నులు కొంటే ఐదు వేల టన్నులు ఉచితంగా ఆఫర్ ఇస్తూ మార్కెట్‌లో ఎక్కువ ధర ఉన్నప్పటికి వారికి తక్కువ ధరకే విక్రయించడం విశేషం. అయితే ఈ యేడాదైనా కార్పొరేషన్ ఉత్పత్తి చేసే ముగ్గురాయిని సొంతంగా కొంతవరకైనా అమ్మాలనే చేసిన ప్రయత్నాలు మూడేళ్లలో ఏమాత్రం ఫలించలేదు. అయితే గత యేడాది ముగ్గురాయి టన్ను ధర రూ.6 వేలు పైబడి ఉన్నప్పటికి సంస్థ యాజమాన్యం ఏగ్రేడ్ ముగ్గురాయి టన్ను ధర రూ.5111, బిగ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.3758, సిగ్రేడ్ రూ.1963తో విత్ టాక్స్‌తో కలిపి విక్రయించింది. ఈ బయ్యర్లు దాదాపు ఈ యేడాదిలో 20 లక్షల టన్నుల మేర వెలికి తీసిన మొత్తం ఖనిజాన్ని కొనుగోలు చేసింది. అయితే దీనికిగాను ఇంత తక్కువ ధరకు విక్రయించినప్పటికి గత యేడాది జనవరి నుంచి డిసెంబరు వరకు 960 కోట్లు రూపాయలకు వ్యాపారం చేస్తే సంస్థకు 384 కోట్లు ఆదాయం వచ్చిందని సంస్థ లెక్కలు చూపుతున్నాయి. అయితే దీన్నిబట్టి చూస్తే దాదాపు కార్పొరేషన్‌కు 250 కోట్ల మేర తగ్గిన ధర ఇచ్చిన బంపర్ ఆఫర్‌లతో కలిపి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే సంస్థ సొంత వ్యాపారం చేయలేకపోయినా ఆ సరకును ఎలాగైనా ఏదోక ధరకు విక్రయించి అధిక లాభాలు సంపాదించినట్లు సంస్థ నష్టాన్ని కళ్లకు కనపడకుండా అవార్డుల రూపంలో ప్రజలను మెప్పించి ప్రభుత్వాలను కూడా మెప్పించి కార్పొరేషన్‌కు అవార్డుల పంట పండిస్తున్నానన్న వైనంతో వందల కోట్లు నష్టానికి దారితీసిన వైనం ఇప్పుడే కనపడుతోంది. అయితే మరో వారం రోజుల్లో జరిగే అమ్మకాల టెండర్లకు కూడా ఆ ముగ్గురు ప్రైవేటు బయ్యర్లే దిక్కని యోచనలో యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సారి టెండర్లలో బయ్యర్లతో చేతులు కలిపి ధరలు తగ్గించి గతం కంటే ఎక్కువ శాతంలో బంపర్ ఆఫర్ ఇచ్చే అవకాశాలు కూడా మెండుగా కనపడుతున్నాయి. గత యేడాది ఎక్కువ ముగ్గురాయిని కొనుగోలు చేసి సంస్థకు ఆదాయాన్ని కలిగించారన్న యోచనతో కూడా గత రెండు రోజుల క్రితం ప్రైవేటు బయ్యర్లకు యాజమాన్యం సన్మానం కూడా చేయడం జరిగినట్లు తెలిసింది. ఈసారి టెండర్లలో కూడా వీళ్లే దిక్కు, వీళ్లే దేవుళ్లన్న యోచనలో కూడా సంస్థ యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది.



అయితే ఈ ప్రాంతం ప్రజలకు మాత్రం ఏమాత్రం అభివృద్ధి జరిగిన దాఖలాలు గాని ఆదుకొన్న పరిస్థితులుగాని చేసిన దాఖలాలు లేవు. యాజమాన్యం అమ్మకాలు చేసి అధిక లాభాలు పొందామని అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను నమ్మించి అవార్డులు చూపించి అందరిని అవాక్కు చేయడం విశేషం. ముగ్గురాయి ఏదో పచ్చి సరకు టమోటాల్లా ధర తగ్గించి సాయంత్రం లోపు అమ్ముకోకపోతే మరుసటిరోజుకు పనికిరావు అన్నచందంగా మేమే గొప్పగా వ్యాపారం చేస్తున్నామనే చందంగా వెలికి తీసిన ముగ్గురాయిని స్టాక్ పాయింట్‌లో నిలపకుండా ప్రైవేటు బయ్యర్లకు విక్రయించడం ఈ ప్రాంత ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. బయ్యర్లకు ఇచ్చే బంపర్ ఆఫర్‌లు ఈ ప్రాంతంలో ముగ్గురాయిని నమ్ముకొని నిర్మించుకొన్న మిల్లులకు ఇచ్చి ఉంటే 165 మిల్లులు మూతపడే పరిస్థితికి వచ్చి ఉండేవి కాదు. ఇదేదో సామెతలా పది మంది పొట్ట కొట్టి ఒకరి పొట్ట నింపిన చందంగా దాదాపు 165 మిల్లుల యజమానుల పొట్ట కొట్టి కేవలం ముగ్గురు నలుగురు బయ్యర్లనే పొట్టనింపడం అన్నది ఈ యేడాది జరిగిన అమ్మకాల ఆదాయాల్లో విశేషం. ప్రైవేటు బయ్యర్లు తక్కువ ధర, బంపర్ ఆఫర్‌లు లేకుంటే ముందుకు వచ్చే పరిస్థితులే లేవు. గత యేడాది మాదిరే ఆ ముగ్గురు బయ్యర్లు పోటీలు పడకుండా సిండికేట్ అయ్యేందుకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ ముగ్గురు ప్రైవేటు బయ్యర్లు మంగంపేట ముగ్గురాయిని బయట దేశాలకు ఎగుమతి చేసి అధిక లాభాలు పొందుతుంటే సంస్థ యాజమాన్యం ఎందుకు బయట దేశాల్లో వ్యాపారం చేయలేకుందన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. కేవలం ఇక్కడున్న 165 మిల్లుల యజమానుల పొట్ట కొట్టి దాదాపు 30 వేల మంది కార్మికులను వీధిన పడేటట్లు చేసేందుకు యాజమాన్యం కట్టుకొన్న కంకణమేనని చెప్పకనే తెలుస్తోంది. ఇక్కడ ఈ ప్రాంతం వాసులు మిల్లులను నిర్మించుకొని ముగ్గురాయిని నమ్ముకొని గత కొన్ని దశాబ్దాలుగా బతుకుతున్న వారి నెత్తిన ప్రస్తుత యాజమాన్యం నీటిలో మునిగేవారి నెత్తిన గుండేసినట్లుంది. ఈ ప్రాంంలో అభివృద్ధి జరగకపోవడం ఒక ఎత్తు అయితే వారిని అనారోగ్యాలపాలు చేసేందుకు కార్పొరేషన్ పెడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. ఒకరకంగా చెప్పాలంటే సొంత బిడ్డలు ముంతలు ఎత్తుకొని వీధుల్లో అడుక్కుతింటుంటే ఉంపుడుగత్తెకు బిడ్డలు కావాలని వరానికి వెళ్లినట్లు ఉంది. ఈ ప్రాంత ప్రజలు సర్వం వారికున్న స్థిర, చరాస్తులను గనుల అభివృద్ధి కోసం దారాదత్తం చేసి నేడు వారికి జీవనోపాధికి ఇబ్బందులు కలిగి పడరాని కష్టాలు పడుతుంటే ఇక్కడ మిల్లులు నిర్మించుకొన్నవారికి ముగ్గురాయ ఇచ్చి వేలాది మందిని ఆదుకొని జీవితాలను నింపాల్సిందిపోయి ఆ ముగ్గురు చుట్టూ తిరిగి ఉన్నదంతా వారికే అమ్మడం చూస్తుంటే ఈ ప్రాంత ప్రజల పరిస్థితి ఎలా ఉందన్నది చెప్పకనే తెలుస్తోంది. మంగంపేట ప్రాంతంలో టిడిపి పార్టీకి పట్టుగొమ్మ అయితే నియోజకవర్గాన్ని కూడా టిడిపికి పట్టుగొమ్మ చేయాలన్న ఆశయంతో ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రస్తుత ఎండిని ఎపిఎండిసికి నియమించినట్లు కూడా అనుకొంటున్నారు. అయితే ప్రతిపక్షపార్టీ నాయకులను నిలువునా తొక్కి వీరిని పైకి తేవాల్సింది పోయి చివరకు వారిని కూడా గోతిలో పడినవారిని చూస్తురు రండని వీరిని కూడా అదే గోతిలో తోశారన్న అనుమానాలు ప్రస్తుత టీడీపీ కార్యకర్తలు అనుకొంటున్నారు. ఏది ఏమైనప్పటికి టిడిపికి పట్టుగొమ్మలా ఉన్న కోడూరు నియోజకవర్గంలోని మంగంపేట ప్రాంతంలో వచ్చే ఎన్నికలకు టిడిపి కార్యకర్తే కరవయ్యే పరిస్థితులు కూడ కనపడుతున్నాయని, దీనికంతటికి కారణం మాకున్న ముగ్గురాయి వ్యాపారాలను నిలువునా తొక్కేయడం వల్లనే ప్రస్తుత యాజమాన్యం తీరు పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు అనుకొంటున్నారు. ఈ విషయాలపై సంస్థలోనే ఓ అధికారిని వివరణ కోరగా అమ్మకాల కోసం విదేశాలకు తిరిగి తమ ముగ్గురాయి గురించి తెలియజేసి కొంత అవగాహన తెచ్చుకొన్నామని సమాధానం ఇచ్చారు.

నూతన చట్టంతో మారనున్న గ్రామాల రూపురేఖలు

- స్థానిక సంస్థలు అత్యంత క్రియాశీలకంగా పనిచేసేలా రూపకల్పన
- కొత్త చట్టంపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం

హైదరబాద్, జనవరి 10, ప్రభాతవార్త: స్థానిక సంస్థలు అత్యంత క్రియాశీలకంగా పనిచేసే విధంగా, నిధులు దుర్వినియోగం కాకుండా, అవినీతికి తావులేకుండా, విధి నిర్వహణలో విఫలమైన వారిపై చర్యలు తీసుకోవడానికి అవకాశం కల్పించే విధంగా, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట, పంచాయితీల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయితీ రాజ్ చట్టాన్ని తీసుకువచ్చింది. గతంలో ఉన్న పంచాయితీ రాజ్ చట్టాలు గ్రామాల రూపురేఖలు మార్చలేకపోయాయని భావించిన తెలంగాణ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. ఈ



చట్టంలో గ్రామాభివృద్ధి నిధులు పక్కదారి పట్టకుండా చూడటం, పారిశుద్యానికి పెద్ద పీత వేయడం, ప్రతి పంచాయితీలో నర్సరీ ఏర్పాటు, ప్రతి పంచాయితీకి ఒక కార్యదర్శి ఉండేలా కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. అదే సందర్భంలో విధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించడం వంటి కఠిన నిబంధనలు తీసుకువచ్చారు. 2018వ సంవత్సరంలో ఈ చట్టాన్ని తీసుకువచ్చారు.

సర్పంచ్ పదవి పోటీకి అర్హతలు

సర్పంచ్, వార్డు సభ్యుడిగా పోటీ చేసే వ్యక్తికి 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. ఇంటి పన్ను బకాయి లేకుండా ఉండాలి. కుల దృవీకరణ పత్రం సమర్పించాలి. వార్డు సభ్యుడిగా నిలబడేందుకు ఎస్సీ, ఎస్టీలు రూ.250, ఇతరులు రూ.500 ధరావత్తు సొమ్ము చెల్లించాలి. అదే సర్పంచ్ పదవికి ఎస్సీ, ఎస్టీలయితే రూ.1000, ఇతరులు రూ.2000 చెల్లించాలి. కోర్టు శిక్ష పడిన వ్యక్తి 5సంవత్సరాల వరకు పోటీ చేయకూడదు. బెయిల్ పై ఉంటే మాత్రం పోటీ చేయవచ్చు. రేషన్ డీలర్లు పోటీ చేసే వీలుంది. ప్రభుత్వ ఉద్యోగులు పోటీ చేయాలంటే తమ ఉద్యోగానికి రాజీనామ చేయాలి. ఒక వ్యక్తి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయోచ్చు. పోటీ చేసే గ్రామ పంచాయితీలో ఓటరుగా నమోదై ఉండాలి. సర్పంచ్‌గాని, వార్డు సభ్యుడిగాగాని పోటీ చేసే వ్యక్తికి 1995 మే 31 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే అర్హత ఉండదు.

ఉప సర్పంచ్ ఎన్నిక జరిగేదిలా

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ పదవికి చాలా ప్రాధాన్యత ఉంది. సర్పంచ్‌ని అయితే ఓటర్లు నేరుగా ఓటు వేసి ఎన్నుకుంటారు. ఉప సర్పంచ్‌ను అయితే వార్డు సభ్యులు ఎన్నుకుంటారు. ఎన్నికైన వార్డు సభ్యుల్లో ఒకరిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకుంటారు.

ఏడాదిలో ఆరుసార్లు గ్రామ సభలు

కొత్తగా ఎన్నికయ్యే పాలకవర్గాలు ప్రతి రెండు నెలలకోసారి గ్రామ సభలు నిర్వహించాలి. మొత్తంగా సంవత్సరంలో ఆరు నిర్వహించాలి. ఈ ఆరింటిలోను రెండు సభలు వృద్ధులు, మహిళలు, వికలాంగుల కోసం నిర్వహించాలి. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి నెల పాలకవర్గ సమావేశం నిర్వహించాలి. మూడు నెలలకోసారి అయిన ఈవోపీఆర్‌డి ప్రతి గ్రామ పంచాయితీని తనిఖీ చేయాలి.

పాలకవర్గానికి విశేషాధికారాలు

పాత పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ఇప్పటి వరకు నామమాత్రంగా ఉన్న పంచాయితీ పాలక వర్గానికి ప్రస్తుత చట్టంలో పూర్తి స్థాయి అధికారాలు కట్టబెట్టారు. సర్పంచ్‌కి పూర్తి కార్యనిర్వహణ అధికారాలు కల్పించారు. ఉప సర్పంచ్‌కు చెక్‌పవర్ కల్పించారు. అధికారాలతోపాటు విధులకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా పొందుపర్చారు.

కో-ఆప్షన్ సభ్యుల ఏర్పాటు

మండల పరిషత్, జిల్లా పరిషత్ తరహాలో గ్రామ పంచాయితీ వ్యవస్థలో కూడా ముగ్గురు కో ఆప్షన్ సభ్యులను నియమిస్తారు. గ్రామసమైఖ్య అధ్యక్షురాలిని, గ్రామ అభివృద్ధికి విరాళాలు ఇచ్చే దాతను, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని కో ఆప్షన్ సభ్యులుగా నియమించవచ్చు.

రెండుసార్లు ఒకే రిజర్వేషన్

గ్రామ పంచాయతీ వ్యవస్థలో ఈసారి నుంచి కొత్త విధానం అమలు కానుంది. జనాభ ప్రాతిపధికన ఒకే రిజర్వేషన్ వరుసగా రెండు ఎన్నికలకు వర్తింపచేయనున్నారు. 100శాతం గిరిజన జనాభా ఉంటే ఆ గ్రామం ఎస్టీ రిజర్వ్‌డ్‌గా మారింది.

లే అవుట్ అనుమతులు ఇలా

వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చడానికి, ఇంటి నిర్మాణ అనుమతుల కోసం వచ్చే దరఖాస్తులను అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటికి గ్రామ పంచాయితీలు వారం రోజుల్లో పంపాలి.

పంచాయతీ ట్రిబ్యూనల్ ఏర్పాటు

గ్రామ పంచాయతీ వివాదాల పరిష్కారానికి నూతన పంచాయితీరాజ్ చట్టం ద్వారా ట్రిబ్యూనల్ ఏర్పాటు కానుంది. ఏదేని కారణం చేత పాలక వర్గాన్ని దర్దు చేసినా, సర్పంచ్, ఉపసర్పంచ్‌ను తొలగించిన ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు ఇటువంటి అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రికి స్టే ఇచ్చే అధికారం ఉండగా ఇకపై ముగ్గురు సభ్యులతో కూడిన ట్రిబ్యూనల్ మాత్రమే నిర్ణయం తీసుకోనుంది.

గ్రామంకోసం భూమిని దానంచేసిన ఆదర్శ రైతు

- తన భూమి బీడుగా మారినా అందరికోసం త్యాగం
- దాత రుణం తీర్చుకుంటామంటున్న గ్రామస్తులు



గోరంట్ల, జనవరి 10, ప్రభాతవార్త: పలెల్లకు సాయం చేయడానికి మార్గం ఏదైతేనేమి ఏదో ఒక రూపంలో నమ్మిన జనానికి చేదోడు వాదోడుగా నిలవాలని అది మన గ్రామమైతేనేమి పొరుగూరు అయితేనేమి అన్న తరహాలో ఆది నుండి తన కుటుంబానికి అభిమానంగా వుండే ఊరి కోసం అపరభగీరథుని వల్ల తన వ్యవసాయ పొలాన్ని ఎండబెట్టుకుని పొరుగూరికి మంచినీరు ఇచ్చి ప్రజల గుండెల్లో అభిమానాన్ని సంపాదించుకుంటున్నారని పులేరుకు చెందిన టిడిపి నేత మఠం శ్రీనివాసులు, వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని టిడిపి నేత పులేరు వాసి మఠం శ్రీనివాసులు ఒకవైపు మంచి రైతుగాను మరోవైపు రాజకీయ నాయకు నిగా జీవనం సాగిస్తూ పంచాయతీ గ్రామాల ప్రజలతో మంచి సంబందాలు కొనసాగిస్తున్నారు. ఈ తరహాలో గత నాలుగేళ్లుగా తన సొంతూరికి సమీప గ్రామమైన కొత్తబయన్నపల్లిలో తీవ్ర నీటి కొరత వుండడంతో ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు ఆ గ్రామంలో దాదాపు 5 బోర్లు వేసినప్పటికి దాహార్తి తీరలేదు. దీంతో ఆ గ్రామస్తులు మఠం శ్రీనివాసులు కుటుంబ సాయాన్ని అర్థించారు. వారు అడిడిందే తడవుగా నిత్యం పచ్చని పొలాలతో కళకళలాడు భూమిని ఎండబెట్టుకుని సొంత ఖర్చులతో వ్యవసాయ పొలం నుండి గ్రామం వరకు పైపులను ఏర్పాటు చేసి గత నాలుగు సంవత్సరాలుగా గ్రామస్తుల దాహార్తి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామానికి చెందిన బోర్‌వెల్ ఈశ్వర, అశ్వర్థ, తిరుపాల్, శివప్ప, కిష్టప్ప, సాయిలత, ఇందిరమ్మ, లక్ష్మీనరసమ్మ, అశ్వని, సునీతమ్మ, నంజమ్మ తదితరులు దాత శ్రీనివాసులును అభినందిస్తున్నారు. అయితే శీనా గ్రామానికి నీరు వదలకపోతే సమస్య తీరక వలసలు వెళ్లే పరిస్థితి వచ్చేదని ఆయన దాతృత్వంలో తాగడానికి నీరు పశువులకు సైతం ఇవే ఉపయోగపడుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ట్యాంకర్లు అరకొరగా వస్తున్నాయని వచ్చిన నీటిని గ్రామ చివర వున్న పశువుల తొట్టిలో వదులుతుండడంతో తాగడానికి నిరుపయోగపడుతున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు.

సాయం చేయడంలో కలిగే తృప్తి మాటల్లో చెప్పలేం : దాత మఠం శ్రీనివాసులు

మన ప్రజలకు చేసే సహాయం వల్ల లభించే ఆత్మసంతృప్తి మాటల్లో చెప్పలేమని దాత మఠం శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు గత నాలుగు సంవత్సరాలుగా తన వ్యవసాయపొలాన్ని ఎండబెట్టుకుని గ్రామానికి నీరు వదులుతున్నానని మోటర్, పైపులు మరమ్మతులకు గురైన సొంత ఖర్చులతో చేయిస్తున్నాని ఇష్టమైన ప్రజల కోసం కష్టమైనా సంతోషంగా అనుభవిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

నీరు ఇస్తున్న దాతకు రుణపడి వుంటాం : మహిళా రైతు లక్ష్మీనరసమ్మ

బాధ్యత కలిగిన వారు బాధ్యతలు మరిచి మాఊరితో మంచి సంబంధాలు కలిగిన పొరుగూరు వ్యక్తి పులేరుమఠం శ్రీనివాసులు మా గ్రామ దాహార్తి తీర్చామని ఆయనకు ఆయన కుటుంబానికి మాఊరు వారు రుణపడి వుంటామని గ్రామానికి చెందిన మహిళా రైతు లక్ష్మీనరసమ్మ అభిప్రాయపడ్డారు.

నీటిదారను గుర్తించి కొత్తబోరు వేయాలి : మహిళా రైతు నాగమునెమ్మ

జుగామంలో ఎంపి నిధులు, పంచాయతీ నిధులతో ఐదు బోర్లు వేసినప్పటికి ఏ ఒక్క బోరులో నీరు రావడంలేదని దాతల సాయంతో వస్తున్న నీరే మాకు దిక్కయ్యాయని ఇప్పటికైనా అధికారులు , ప్రజాప్రతినిధులు నీటి దారను గుర్తించి కొత్తబోరు వేస్తే లభించే నీటితో కొంత మేరకు తాగునీటి సమస్య తీరుతుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని నాగమునెమ్మ కోరారు.

రాజాసింగ్‌ను అనర్హుడిగా ప్రకటించాలి: దాసోజు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: ప్రొటెం స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అనర్హునిగా ప్రకటించాలని ఏఐసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్, రాజాసింగ్ మత విద్వేషాలు రెచ్చగొట్టడంలో పోటీ పడుతున్నారని వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయనిక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ శాసనసభ్యుడిగా మైనార్టీకి చెందిన ప్రొటెం స్పీకర్ ముందు ప్రమాణ స్వీకారం చేయనని ఎమ్మెల్యే రాజాసింగ్ అనడాన్ని ఖండించారు. అసదుద్దీన్, రాజాసింగ్ ఇరువురు విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూనే పరస్పరం సహకరించుకుంటున్నారని విమర్శించారు. విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోని పక్షంలో వీరి ఆగడాలకు అడ్డుకట్ట ఉండదని పేర్కొన్నారు. గతంలో ఏ తప్పు చేయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల సభ్యత్వాలను రద్దు చేసిన టీఆర్ఎస్ పార్టీ ద్వేష పూరిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు: మల్లు రవి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తున్నదని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సవరణ చేసి ఈబీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని స్పష్టం చేశారు.

అందరి కన్ను అనంతపురం సీటుపైనే

- జనసేన, సిపిఐ, సిపిఎంలు అనంత సీటుకోసమే పట్టు
- పొత్తుల్లో ఎవరికి దక్కెనో.. ఏపార్టీకి సీటు దక్కేనో
- టిడిపి, వైఎస్సార్సీ అభ్యర్థులు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లేనా?

అనంతపురం, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా కేంద్రమైన అనంతపురం అర్బన్ అసెంబ్లీ సీటు పైన అన్నిపార్టీలు కన్నేశాయి. రాబోయే ఎన్నికల్లో జనసేన సీపీఐ, సీపీఎంతోనే పొత్తుపెట్టుకుని ఎన్నికల భరిలోకి దిగుతుందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇటీవల స్పష్టం చేయడంతో జనసేన, కామ్రెడ్లు కలిసి ఎన్నికల బరిలోకి దిగుతున్నారని చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో అనంతపురం అర్బన్ అసెంబ్లీ స్థానం పొత్తుల్లో భాగంగా ఏ పార్టీకి వస్తుంది.. ఎవరికి దక్కుతుందన్నది హాట్ టాపిక్‌గా మారింది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ లేదా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అనంతపురం స్థానం నుంచే పోటీ చేస్తారా.. లేక వేరే స్థానం ఎంపిక చేసుకుంటారా అన్నది ఆ పార్టీల్లో చర్చ సాగుతోంది. జనసేన అదినేత పవన్‌కళ్యాణ్ గతంలో అనంతపురం నుంచే పోటీ చేస్తారని అనంతపురంలో జరిగిన బహిరంగ సభలో స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో అనంతపురం వైపు పవన్‌కళ్యాణ్ రాకుండా కోస్తా జిల్లాలపైనే కన్నేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలపైన దృష్టి కేంద్రీకరించి ఆ ప్రాంతాల్లో పట్టుకోసం పవన్‌కళ్యాణ్ యత్నించారు. ఆ సమయంలో శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి పోటీ చేయాలని పవన్‌కళ్యాణ్ భావిస్తున్నట్లు జనసేన నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో అనంతపురమా.. ఇచ్చాపురమా.. లేక తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఒక నియోజకవర్గాన్ని పవన్ కళ్యాణ్ ఎంపిక చేసుకుంటారా అన్నది చర్చ సాగుతోంది. జనవరి ఆఖరిలో తానెక్కడి నుంచి పోటీ చేసేది స్పష్టత వస్తుందని ఇటీవల పవన్‌కళ్యాణ్ అనంతపురంలో విలేకర్ల సమావేశంలో పేర్కొన్న నేపథ్యం లో పవన్‌కళ్యాణ్ పోటీచేసే స్థానం సస్పెన్స్‌గా కొనసాగుతోంది. ఇదే సమయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాబోయే ఎన్నికల్లో అనంతపురం నుంచి పోటీ చేస్తారా.. లేక కర్నూలు జిల్లాలోని ఆలూరును ఎన్నుకుంటారా లేక విజయవాడ నగరంలో ఏదైనా అసెంబ్లీ సెగ్మెంట్‌ను ఎంపిక చేసుకుంటారా అన్నది తెలియాల్సి వుంది.

గతంలో అనంతపురం అర్బన్ అసెంబ్లీ స్థానం నుంచి సీపీఐ తరుపున టీడీపీలో పొత్తులో భాగంగా కె.రామకృష్ణ పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత అనంతపురం లోక్‌సభకు టీడీపీతోకలిసి పొత్తుల్లో భాగంగా సీపీఐ తరుపున కె.రామకృష్ణ పోటీ చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కె.రామకృష్ణ అనంతపురం జిల్లా నుంచే పోటీ చేసే అవకాశం వుందని, అనంతపురం అర్బన్, గుంతకల్లు స్థానాన్ని పొత్తులో భాగంగా తమకే కావాలని సీపీఐ గట్టిగా అడిగే అవకాశం వుందని కమ్యునిస్టుపార్టీ క్రియాశీలక కార్యకర్తలు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో అనంతపురం అర్బన్ స్థానాన్ని సీపీఐ దక్కించుకుంటుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే. అదే సమయంలో సీపీఎం కూడా అనంతపురం అర్బన్, శింగనమల స్థానాలు తమకే కావాలని పట్టుబట్టే అవకాశం వుంది. సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ గత ఎన్నికల్లో అనంతపురం అర్బన్ స్థానం నుంచి సీపీఎం తరుపున పోటీ చేసి గట్టిపోటీ ఇచ్చారు. ఈ పరిస్థితుల్లో సీపీఎంకు అనంతపురం ఇస్తారా.. లేదా అన్నది వేచి చూడాల్సిందే. ఇకపోతే ఎన్నికల బరిలోదిగి తమ సత్తా చాటాలని తమ ఖాతాలో అనంతపురం అర్బన్‌ను వేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్న జనసేన పార్టీ నాయకులు అనంతపురం అర్బన్ స్థానం విషయంలో గట్టిపట్టుపట్టే అవకాశం వుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన ఓట్లు అనంతపురం అర్బన్‌లో ఎక్కువగా వున్నందున ఆ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ముగ్గురు నాయకులు టికెట్ కోసం పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో అనంతపురం అర్బన్ స్థానం పొత్తుల్లో భాగంగా జనసేన పోటీ చేస్తుందా లేక కామ్రెడ్లకు వదిలిపెడుతుందా అన్నది పవన్‌కళ్యాణ్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి వుంది. కొందరు సీపీఐ నాయకుల్లోచర్చ జరుగుతున్న ప్రకారం పవన్‌కళ్యాణ్, కె.రామకృష్ణ మధ్య అంతర్గతంగా చర్చ సాగిందని ఆ చర్చలో అనంతపురం అర్బన్ నుంచి నువ్వేపోటీచెయ్.. నువ్వేపోటీ చెయ్ అని ఒకరికి ఒకరు సూచించుకున్నట్లు తెలిసింది. ఓ నిర్ణయానికంటూ ఎవరూ రాలేదని సమాచారం. ఈ పరిస్థితుల్లో అనంతపురం అర్బన్‌స్థానం జనసేన, కామ్రెడ్ల మధ్య ఎవరికి దక్కుతుంది. ఎవరు పోటీ చేస్తారన్నది చర్చ సాగుతోంది. ఇదిలా వుండగా వైసీపీ తరుపున అనంతపురం అర్బన్ సమన్వయ కర్త అనంత వెంకటరామిరెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లేనని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పేరు దాదాపు ఖరారైనట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వైసీపీ తరుపున మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, మహాలక్ష్మిశ్రీనివాస్, వైవి. శివారెడ్డి, మునిరత్నం శ్రీనివాస్ తదితరులు ఆశిస్తున్నారు. అనంత వెంకటరామిరెడ్డిని ఎంపి సీటు ఇస్తే తమకు అవకాశం ఇవ్వాలని వీరిలో కొందరు వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కోరినట్లు సమాచారం. అయితే అనంత వెంకటరామిరెడ్డి మాత్రం అనంతపురం అర్బన్ స్థానం నుంచి పోటీ చేయాలని ఆసక్తితో వున్నట్లు సమాచారం. టీడీపీ విషయానికొస్తే ప్రభాకర్ చౌదరి పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రను బరిలోకి దింపితే భాగుంటుందని టీడీపీలో కొందరు ముఖ్యనాయకులు ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అమిలినేని సురేంద్రబాబు పార్టీ అధినేత తనను బరిలోకి దింపితే పోటీ చేస్తానని నాకు తప్పనిసరిగా టికెట్టు ఇవ్వాల్సిందేనంటూ ఒత్తిడి పెట్టడానికి సురేంద్రబాబు తన సన్నిహితులతో చెబుతున్నట్లు తెలిసింది. అదే సమయంలో ముస్లిం మైనార్టీలు, బలిజ సామాజిక వర్గానికి చెందిన కొంత మంది నాయకులు టీడీపీ టికెట్టు కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టికెట్టు ఎవరికి వస్తుందోన్నది కొంత టెన్షన్ నెలొంది. అనంతపురం స్థానంలో గత ఎన్నికల వివరాలు పరిశీలిస్తే అనంతపురం అర్బన్ స్థానం నుంచి 2014 ఎన్నికల్లో వైసీపీ అబ్యర్థి గురునాథరెడ్డిపై టీడీపీ అభ్యర్థి వి.ప్రభాకర్ చౌదరి గెలుపొందారు. 1999 ఎన్నికల్లో దివంగతనేత బి.నారాయణరెడ్డి కాంగ్రెస్ తరుపున పోటీ చేసి అప్పటి టిడిపి అభ్యర్థి వి.ప్రభాకర్ చౌదరిని ఓడించారు. 1994 ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి కె.రామకృష్ణ టీడీపీ పొత్తుతో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి బి.నారాయణరెడ్డిని ఓడించారు. 1989 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కె.ఎం.సైపుల్లాపై కాంగ్రెస్ అభ్యర్థి బి.నారాయణరెడి గెలుపొందారు. 1985 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అంబటి నారాయణరెడ్డిపై టీడీపీ అభ్యర్థి ఎన్.రామకృష్ణ విజయం సాధించారు. 1983లో టీడీపీ అభ్యర్థి బి.నారాయణస్వామి, కాంగ్రెస్ అభ్యర్థి బిటిఎల్ఎన్ చౌదరిపై గెలుపొందారు. అనంతపురం అసెంబ్లీ స్థానంలోనే 1972లో అనంతవెంకటరెడ్డి (కాంగ్రెస్) కెఆర్. రావు(ఇండిపెండెంట్)పై విజయం సాధించగా.. 1969లో జరిగిన ఉప ఎన్నికల్లో అనంత వెంకటరెడ్డి (కాంగ్రెస్) ఐ.సదాశివన్ (సీపీఐ), 1967లో తరిమెల నాగిరెడ్డి(సీపీఎం) అనంతవెంకటరెడ్డి(కాంగ్రెస్)పై విజయం సాధించారు. 1962లో పి.ఆంథోన్‌రెడ్డి (కాంగ్రెస్) బి.గోపాలకృష్ణ(సీపీఐ), 1955లో పి. ఆంథోన్‌రెడ్డి (కాగ్రెస్) ఐ.సదాశివన్ (సీపీఐ), 1952లో తరిమెల నాగిరెడ్డి (సీపీఐ) నీలం సంజీవరెడ్డి (కాంగ్రెస్)పై విజయబావుట ఎగురవేశారు. ఎంతో చరిత్ర వున్న అనంతపురం స్థానంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ, టీడీపీతోపాటు కాంగ్రెస్, జనసేన, కామ్రెడ్లు పోటీ చేసే అవకాశం వుండటంతో రాజకీయ రసవత్తరంగా మారే అవకాశం వుంది.

సమస్యలు పరిష్కారించని సదస్సులెందుకు?

- శృంగదారలో జన్మభూమి బహిష్కరణ
- రహదారిపైనే వంటావార్పుతో గిరిజనులు నిరసన



శృంగధార వద్ద రోడ్డుపై చెట్లు వేసి ఆందోళన చేస్తున్న గిరిజనులు

కత్తిపూడి, జనవరి 10, ప్రభాతవార్త: సమస్యలు పరిష్కారించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామంటు చేసే ప్రకటనలు వినడానికి బాగానే ఉన్నా అచరణలో సాధ్యంకావడం లేదని, సమస్యలు పరిష్కారించని సదస్సులు ఎందుకని,గిరిజనులపైవివక్ష తగదంటూసబ్‌ప్లాన్ ప్రాంత గిరిజనులు అందోళనచేపట్టి,జన్మభూమి అడ్డుకున్నారు.రహదారిపైనే వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలంలోని ఉప ప్రణాళికా ప్రాంతంలోని పెద్ద మల్లాపురం, వేళంగి గ్రామాలలో ఆరో విడత జన్మభూమి నిర్వహించేందుకు గురువారం ఉదయం మండలస్థాయి అధికారులు గిరిజన గ్రామాలకు వెళుతుండగా పెద్ద మల్లాపురం పంచాయతీ పరిధిలో గల శృంగదారం గ్రామ ప్రారంభంలో చెట్లు నరికి రహదారిపై వేసి అధికారులను అడ్డుకున్నారు. ఏన్నో ఏళ్లుగా సమస్యలతో బాధపడుతున్న గిరిజనులకు సరైన సమయం రావడంతో అధికారులను అడ్డుకొనగా.. అధికారులు ఆందోళనకారులతో చర్చించినప్పటికీ గిరిజన యువత తమ అవేదన వ్యక్తం చేసారు. శంఖవరం నుండి వేళంగికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా తయారై ఏళ్ల గడుస్తోందని, నాలుగో విడత జన్మభూమి బహిష్కరించగా కల్లబొల్లి కబుర్లుచెప్పి సమావేశం నిర్వహించారని, ఐదో విడతలో రోడ్డు నిర్మాణానికి జిఒ తెచ్చామని, త్వంలోనే రోడ్డు నిర్మిస్తామని హామీలు ఇచ్చారని, నేటికీ సమస్య పరిష్కారం కాలేదని, కుల ధృవీకరణపత్రాలకోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నెలలు గడుస్తున్నా... పత్రాలు మంజూరుకాక గిరిజనులు విద్య, ఉపాధి లేక గ్రామాలలో నిరుద్యోగులుగా గడపాల్సి వస్తున్నదని, రెవెన్యూ అధికారులు గిరిజనులకు కులధృవీకరణపత్రాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఐటిడిఎ సబ్‌ప్లాన్ ఏజెన్సీ గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని, సమస్యలు పరిష్కారించే వరకూ గ్రామంలో ఏ అధికారినీ అడుగుపెట్టనీయమని అడ్డుకున్నారు. అన్నవరం ఎస్ఐ పార్ధసారథి ప్రత్యేక బలగాలతో సమావేశ ప్రాంతానికి వెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ గిరిజన యువత ఆందోళన విరమించ లేదు. గిరిజనులు రహదారి పైనే వంటా వార్పూ చేపట్టడంతోపాటు, భజనలు, దింసా నృత్యాలు, భజనలు చేసి తమ నిరసన తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ ఎదురుచూసిన అధికారులు చేసేది లేక వెనుదిరిగారు.

అధికార దాహంతో సిఎం కావాలని కలలుకంటున్న జగన్: మంత్రి ఆనంద్‌బాబు



వెలగపూడి సచివాలయం, జనవరి 10, ప్రభాతవార్త: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి అధికార దాహంతో సీఎం కావాలని కలలు కంటున్నారని సాంఘీక సంక్షేమ,గిరిజన సంక్షేమ,సాధికారిత శాఖల మంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు.సచివాలయంలో గురువారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్ నిన్న ముగించిన పాదయాత్ర అంతా బూటకంగా అభివర్ణించారు.అది పాదయాత్రకాదని,విహారయాత్ర అన్నారు. పాదయాత్రకు నిన్ని ముగింపు ఏమిటని,ప్రతి 5రోజులకు ముగింపేనని ఎద్దేవ చేశారు.ఆయన సరాసరి రోజుకు 8కిమీ మాత్రమే పాదయాత్ర చేశారన్నారు.మార్నింగ్ వాకింగ్, ఈవెనింగ్ వాకింగ్‌లా చేసి ఆ పాదయాత్ర వల్ల ప్రజలకు ఏమి ప్రయోజనం లేదని,ఆయన ఆరోగ్యానికి ఉపయోగపడిందన్నారు.కోడికత్తి పేరుతో మరో 19రోజులు విశ్రాంతి తీసుకున్నారన్నారు. పాదయాత్రంటే రాష్ట్రంలోని పరిస్థితులను తెలుసుకోవడం,సమస్యలపై ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి,ఆయా శాఖలకు పంపి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. అయితే ఆయన పాదయాత్రలో విజ్ఞప్తుల ఇచ్చినవారే లేరన్నారు. పాదయాత్రకు జగన్ కొత్త నిర్వచనం చెప్పారని విమర్శించారు. నోటి దురుసు, దూల వదిలించుకోవడానికి, చంద్రబాబునాయుడుని విమర్శించడానికేనన్నారు. పాదయాత్ర సమయంలో ఆయన ఎక్కడైనా రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయం గురించి మాట్లాడారా? ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించారా? అని ప్రశ్నించారు.కేంద్రం అడుగడుగునా దగా చేస్తోందన్నారు. సిబిఐ కేసులు ఉండడంవల్ల కేంద్రంలో ఎవరుంటే వారి కాళ్ల నాకుతుంటావ్ అని విమర్శించారు. ప్రజా సమస్యలను శాసనసభలో మాట్లాడకుండా ఏంవరగబెడదామనుకుంటున్నారని జగన్‌ని ఉద్దేశించి అడిగారు. ఇతని తండ్రి చేవెళ్ల నుంచి పాదయాత్ర చేసి, 23 జిల్లాల్లో ఏవిధంగా దోచుకోవాలో పరిశీలించారని, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే ఎలా దోచుకోవాలో తెలుసుకోవడానికి ఆయన పాదయాత్ర చేశారని విమర్శించారు. ఆయన తండ్రి సెజ్‌ల పేరుతో దోచుకున్నారని, ఆ తర్వాత జగన్ జైలుకు వెళుతూ అధికారులను కూడా వెంట తీసుకెళ్లారని చెప్పారు. 2009 ఎన్నికల్లో రూ.18 కోట్లు ఆస్థి ఉన్నట్లు ఆస్థుల వివరాలను తెలిపిన జగన్మోహనరెడ్డి 2010లో రూ.80 కోట్లు అడ్వాన్సు ట్యాక్స్ కట్టారని తెలిపారు. 2014 ఎన్నికల్లో తండ్రి చనిపోయారన్న సానుభూతితో ఆ సీట్లైనా వచ్చాయని, ఈసారి అవికూడా రావన్నారు. ఆయన గెలిస్తే 50 కుటుంబాలకు ఒక కార్యకర్తను రూ.5 వేలు జీతం ఇచ్చి పెడతానని చెబుతున్నారని, దోపిడిని వ్యవస్థీకృతం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని విమర్శించారు. 30 ఏండ్లు దోచుకోవడానికి ప్లాన్ వేశారన్నారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా రైతులను ఆదుకుంటానని చెబుతున్నారని, వారిని తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుందని మంత్రి స్పష్టంచేశారు. వారు ఈ నాలుగున్నర ఏళ్ళలోనే ఆనందంగా ఉన్నారని చెప్పారు. పట్టిసీమద్వారా డెల్టా ఆయకట్టు 12.5 లక్షల ఎకరాలకు నీరందించామని, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించామని చెప్పారు. మొక్కజొన్న, జొన్న, పసుపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి గిట్టుబాటు ధర కల్పించామని, కర్నూలులో ఉల్లి రైతులను ఆదుకున్నామని, మిర్చికి ధర లేకపోతే బోనస్ ఇచ్చి ఆదుకున్నామని వివరించారు. కేంద్రం సహకరించకపోయినా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనికి తీసుకెళుతున్నారని చెప్పారు. ప్రతిపక్షనేత జగన్‌మాత్రం అమరావతి నిర్మాణాన్ని పోలవరం ప్రాజెక్టుని అడ్డుకోవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కోడికత్తి కేసుని టెర్రరిస్టు కేసులా ఎన్ఐఎకి అప్పగించడం ఏంటని మంత్రి ప్రశ్నించారు.జగన్ పగటి కలలు కనడం మానుకోవాలని సలహా ఇచ్చారు.బిజేపి ద్రోహంచేసిందని, రాష్ట్రంపట్ల అవమానకరంగా వ్యవహరించిందన్నారు. కాంగ్రెస్‌తో కలిసింది తమ స్వార్థంకోసం కాదని, రాష్ట్రం కోసమని స్పష్టంచేశారు. తాము గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని కాంగ్రెస్ ప్రమాణం చేసిందని మంత్రి ఆనంద్‌బాబు తెలిపారు.

అసెంబ్లీ మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు



వెలగపూడి సచివాలయం, జనవరి 10, ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాల్లో భాగంగా అసెంబ్లీ మహిళా ఉద్యోగినులకు గురువారం ముగ్గులపోటీలు నిర్వహించారు. 30 మంది మహిళా ఉద్యోగినులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులను పరిశీలించిన ఎమ్మెల్సే శమంతకమణి పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఉద్యోగ సంఘాల నేతలు ముగ్గుల పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

కనుమనాడు తిరుమలలో పార్వేట ఉత్సవం

తిరుమల, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో 16న బుధవారం పార్వేట ఉత్సవం జరగనుంది. సంక్రాంతి పండుగ మరుసటిరోజు శ్రీనివాసుడు వేటకు వెళ్లడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని టిటిడి పాటిస్తూ కనుమపండుగరోజు ఆలయానికి కొంతదూరంలో వున్న పార్వేటమండపంకు వెళ్ళి అక్కడ వేటకు వెళతారు. అదేనేపథ్యంలో 16వతేదీ గోదాకల్యాణం జరగనుంది. గోదా పరిణయోత్సవం సందర్భంగా ఉదయం 9గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను పెద్దజియ్యంగారు మఠం నుంచి ఆలయ నాలుగుమాఢవీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకెళ్ళి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1గంటకు మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి పార్వేట మండపంకు చేరుకుంటారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు అనంతరం స్వామివారు తిరిగి ఆలయానికి చేరుకుంటారు. పార్వేట ఉత్సవం సందర్భంగా 16న బుధవారం ఆలయంలో నిర్వహించే తోమాల, అర్చన, సహస్ర కళశాభిషేకం, కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలను టిటిడి రద్దు చేసింది.

నవ్యాంధ్రప్రదేశ్‌కు రిక్తహస్తం చూపిన నరేంద్ర మోడీ: సుబ్రమణ్యం



శ్రీకాళహస్తి, జనవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రం విడిపోయిన తర్వాత నవాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాల్సిన కేంద్రప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో రిక్తహస్తం చూపించిందని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం బోనుపల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రతిష్టాత్మకంగా అధికారులను గ్రామాల్లోకి పంపుతున్నారని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇదోచక్కని వేదిక అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో కృషిచేస్తున్నారని ఇందులో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు పరిశ్రమలు వచ్చాయంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు మాజీ మంత్రి, ఎంఎల్ఏ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. దేశ ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్రమోడీ దిగజారి మాట్లాడడం ఆయనకు తగదన్నారు. కేంద్రం సహకరించకపోయినా అపరభగీరథుడుగా సిఎం శరవేగంగా ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నారన్నారు. కడపలో స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు అనంతపురంలోకియా మోటార్ల పరిశ్రమను ఏర్పాటు రాష్ట్రాభివృద్ధికి చిహ్నం అన్నారు. ఇక ప్రతిష్టాత్మక ంగా ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు చకచకా సాగుతున్నారు. ఇటీవలే ఈప్రాజెక్టు నిర్మాణం గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డుల్లో స్దానం సాదించిందన్నారు. కేంద్రం సహకరించకపోయినా రాష్ట్రం రెండంకెల అభివృద్ధి సాధిస్తోందన్నారు. నదుల అనుసంధానం చేయడం అభినందనీయం అని రాష్ట్రంలో ఉన్న నదులను అనుసంధానం చేసి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడం గొప్ప విషయమన్నారు. త్వరలోనే పులివెందులకు కూడా మంచినీటిని అందించిన ఘనత సిఎం సాధించనున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో చైనాను అధిగమిస్తోందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పారిశ్రామిక వేత్తల ద్వారా పరిశ్రమలు నెలకొల్పేందుకు సహకరిస్తున్నారన్నారు. ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం బాగుంటుందని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధచూపాలని కోరారు. కేంద్రం కేవలం రూ.3వేల కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని అయినా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు ఆగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి చంద్రబాబును సిఎంగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర మాజీ మంత్రి, ఎంఎల్ఏ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జలబృందమ్మ, ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ పి.గురవయ్యనాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక లోటున్నా.. అభివృద్ధి ఆగదు: మంత్రి కాలవ



చెక్కులను అందజేస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

బొమ్మనహాళ్, జనవరి 10, ప్రభాతవార్త: ఆర్థికలోటున్నా.. ఎట్టిపరిస్థితుల్లోనూ అభివృద్ధి ఆగదని రాష్ట్ర పౌరసంబంధాలు, గృహ నిర్మాణాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నానరు. గురువారం రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని బొమ్మనహాళ్‌లో 6వ విడతల జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. గత జన్మభూమిలో ప్రజల నుంచి అనేక అర్జీలను స్వీకరించామని ప్రస్తుతం రానురాను ఫిర్యాదులు భాగా తగ్గిపోయాయన్నారు. దీనికి కారణం గతంలో ప్రజలకు అవసరమైన సమస్యలు పరిష్కరించగలిగామన్నారు. 2014 సంవత్సరంలో ఈ గ్రామంలో 265 పింఛన్లు మంజూరుకాగా ప్రస్తుతం 494 పెన్షన్లు అలాగే అదనంగా అర్హులకు మంజూరు చేశామన్నారు. 455 మంది రైతులకు సుమారు రెండుకోట్లతో రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ గ్రామంలో సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు బళ్లారి రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధితోపాటు సామాజిక సమస్యలను తీరుస్తున్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగి జీతం వచ్చే విధంగా అర్హులైన వారికి ప్రతినెల కచ్చితంగా పెన్షన్లు అందుతున్నాయన్నారు. ఐదు సార్లు హెచ్ఎల్సీ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. సకాలంలో నీళ్లు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పనులుచేసే వారిని ప్రజలు ప్రోత్సహించాలని కావున సిఎం చంద్రబాబుని ఆశీర్వదించాలన్నారు. అనంతరం లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విచ్చి చెక్కులు, రెండు వికలాంగుల సంఘాలకు ఒక్కొక్కరికీ పదిహేనువేలు చొప్పున రివాల్వింగ్ ఫండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కాలవను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. నోడల్ అధికారి సెల్వరాజ్, తహశీల్దారు బాలకృష్ణ, ఎంపిడిఓ గంగన్న, ఏడీఏ జిల్లా నాయకులు చంద్రహాస్, బలరామిరెడ్డి, నాగరాజు, వెంకటస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పించుకు తిరుగుతున్న స్కూల్ బస్సులు

- అనుభవం లేని డ్రైవర్లు, సామర్థ్యం లేని బస్సులే దిక్కు
- డొక్కు బస్సులను నడుపుతున్న విద్యాసంస్థలు
- దండిగా డబ్బులు దండుకుంటున్న బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు

గుంటూరు, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి: డొక్కుబస్సులు, హారన్‌కన్నా భయంకరమైన మోత.. ఎక్కడో ఏదో విస్ఫోటనం సంభవించినంతగా శబ్దాలు.. ఇలాంటి బస్సులను నడుపుతూ ప్రవేటు పాఠశాలల యాజమాన్యం పసిపిల్లలను మానసిక వేదనకు గురి చేస్తున్నారు. అంతే కాదు ముక్కుపుటలాలదిరే వాసనను విరజిమ్ముతున్న పొగ గొట్టాలను కూడా మార్చటం లేదు. దీనివల్ల నిత్యం బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. పొరుగు రాష్ట్రాల్లో కనీసం 10 మీటర్లు నడపటానికి వీలులేని బస్సులను,అక్కడ నిషేధించిన వాటిని ఇక్కడ పాఠశాలల యాజమాన్యం కొనుగోలు చేసి బ్రేక్ ఇనిస్పెక్టర్లును కాకాపట్టి వాటి ఫిట్‌నెస్ సర్టిఫికేట్లను లంచాలచెల్లించి తీసుకుని మరీ నడుపుతున్నారు. ఇప్పుడు జిల్లావ్యాప్తంగా ప్రవేటు బస్సుల యాజమాన్యం నిర్వహిస్తున్న తంతు కూడా ఇదే. కొన్ని బస్సుల ప్రక్కనుంచి వెళ్లాంటే అవి వదిలే పొగ ధాటికి ప్రక్కజనం ఇబ్బందులుపడుతున్నారు. పాఠశాలల యాజమాన్యం నిర్లక్ష్యమో.. అధికారుల అలసత్వమో కారణం ఏదైనా తరుచూప్రైవేటు పాఠశాలల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. దీని వల్ల ఎంతోమంది తల్లులకు గర్భశోకం మిగులుతోంది. గతంలో అనేక ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలే ఇందుకు నిదర్శనం. గతంలో తెలంగాణ జిల్లాలో కాపలా లేని రైల్వేగేటు వద్ద పట్టాలపై నిలిచిపోయిన బస్సును రైలు ఢీకొట్టడంతో ఎన్నో పసి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరెంతో మంది చిన్నారులు క్షతగాత్రులయ్యారు. ఇలాంటి ప్రమాదాలకు సామర్థ్యంలేని బస్సులు, సహనం పాటించని డ్రైవర్లు, ఒక కారణమని తెలుస్తోంది. ప్రమాదం నేపథ్యంలో జిల్లాలోని పాఠశాలల బస్సులను పరిశీలిస్తే ఇక్కడకూడా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘించి పాఠశాలలను నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఇంతజరుగుతున్నా రవాణా శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు.ఎక్కడైనా పాఠశాల బస్సులకు భారీ ప్రమాదం సంభవించి పిల్లలు ప్రాణాలు కోల్పోతేనేతప్ప వారు పట్టించుకోవటం లేదు. అలాంటప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా బస్సులను తనిఖీ చేసి అందిన కాడికి డబ్బులు దండుకుని చేతులు దులుపుకుంటున్నారు. ఈనిర్లక్ష్యమే చిన్నారుల పాలిటి శాపంలామారి వారిప్రాణాలను కబలిస్తోంది. ఎన్నో ఆశలతో పిల్లలను బడులకు పంపించే తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేస్తూ పాఠశాలల యాజమాన్యాలు డొక్కు బస్సులు,అనుభవం లేని డ్రైవర్లు, వృద్ధాప్యంలో ఉన్న డ్రైవర్లను వినియోగించి పసి ప్రాణాలను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెడుతున్న వైనం కనిపిస్తోంది. ప్రతి ఏటా మే 15వ తేదీ నుంచి 30 వరకు అన్ని విద్యాసంస్థల బస్సులకు ఫిట్‌నెస్ నిర్వహించాలి. మన జిల్లావ్యాప్తంగా పరిశీలించినట్లుయితే గత ఏడాది జూన్‌లో ఇలాంటి పరీక్షలను నిర్వహించారు. చాలా పాఠశాలల యాజమాన్యాలు సామర్థ్య పరీక్షలను పట్టించుకోలేదు. అధికారులు కూడా మామూళ్లు దండుకుని ఇలాంటి వారి వ్యవహారంలో చూసి చూడనట్లు వ్యహరిస్తున్నారు. జిల్లాలోని పలు పట్టణాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యధేచ్ఛగా పరిమితికి మించి చిన్నారులను బస్సుల్లో ఎక్కించుకుని రహదార్లపై తిరగేస్తున్నారు. ముఖ్యంగా ప్రతిరోజు ఉదయం7గంటల నుంచి 8గంటల మధ్య పరిశీలిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల్లోని వెళ్లే బస్సుల్లో లెక్కకు మించి చిన్నారులు ఉంటున్నారు. ఇంత దారుణం జరుగుతున్నా ఏ ఒక్క బస్సుకూ అధికారులు జరిమాని విధించిన దాఖలాలు లేవు. జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే దాదాపు 5వేల వరకు పాఠశాలలు ఉన్నాయి. అందులో దాదాపు 5లక్షలకుపైగా చిన్నారులు చదువుతున్నారు. వారు నిత్యం ఇంటి నుంచి పాఠశాలలకు బస్సుల్లో,ఆటోల్లో,జీపుల్లో, ఇతర వాహనాల్లో వెళ్తుంటారు. ఇక ప్రైవేటు పాఠశాలల వారు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులను బడులకు రప్పించేందుకు బస్సులను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు ఫీజులు అధికమైనా చిన్నారుల సౌకర్యంకోసం అందులోనే పంపుతున్నారు. కానితరుచూ అవేప్రమాదాలకు గురవుతూ కడుపుకోత మిగుల్చుతున్నాయి. అధికారుల అంచనాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు 1200 పాఠశాలల బస్సుల్లో సగానికిపైగా బస్సులు అడ్డగోలుగా సామర్థ్యపరీక్షలకు రాకుండానే తిరగుతున్నట్లు చెబుతున్నారు.

నిబంధనలు ఇవే

వాహనం కండీషన్‌లో ఉండాలి. ఇంజన్‌ను ప్రతి రెండు, మూడు నెలలకొకసారి సర్వీసింగ్ చేయించాలి. కాని చాలా చోట్ల రోడ్డుపై ఆగిపోతున్న పాఠశాలల బస్సులను విద్యార్థులే నెడుతూ కనిపిస్తూ ఉంటారు.ఏడాదికొక సారి సరీ ్వసింగ్ నిర్వహిస్తున్న పరిస్థితులు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా సురక్షితమైన డ్రైవర్లను నియమించాలి. వారి వయస్సు 21నుంచి 58ఏళ్ల లోపు ఉండాలి. కాని మన జిల్లాలో అనేక పాఠశాలల్లో తక్కువ వయస్సు ఉన్న డ్రైవర్లు, వృద్ధడ్రైవర్లు బస్సులు నడుపుతున్నారు. వారికి డ్రైవింగ్ లైసెన్సులు ఉండాలి.కొంత మంది డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా బస్సులు నడుపుతున్నారు. వాహనాలునడుపుతూ సెల్‌ఫోన్‌మాట్లాడటం నేరం.. కాని ఇది నేడు బస్సులు నడిపే డ్రైవర్లకు ఫ్యాషన్‌గా మారింది.పలువురు డ్రైవర్లు బస్సులు నడుపుతూ సెల్ మాట్లాడుతున్నార. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. బస్సుల్లో సీట్లు,అగ్నిమాపక యంత్రం, గ్రిల్స్,ఫుట్‌బోర్డు, అత్యవసర ద్వారం, సైడ్‌అద్దాలు, రేడియం, స్టిక్కర్లు,డ్రైవర్లకు వైద్య పరీక్షల ధృవపత్రాలు, టైర్లు, గేర్లు, యంత్ర పరికరాలు, సక్రమంగా ఉండాలి. కాని ఇలాంటివి అనేక బస్సుల్లో కనిపించవు. కేవలం డొల్లతనమే కనిపిస్తోంది. బస్సుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదు. ఇద్దరు కూర్చున్న సీట్లలో ముగ్గురు, నలుగురు పిల్లలను కూర్చోబెడుతున్నారు. దీన్ని గురించి చాలామంది తల్లిదండ్రులు ఫిర్యాదులు చేసిన పాఠశాల యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి.

తల్లి దండ్రులదీ బాధ్యతే

విద్యా సంస్థల్లో పిల్లలను చేరవేసేందుకు ఉపయోగిస్తున్న బస్సులపై అధికార యంత్రాంగమే కాదు తల్లిదండ్రులు కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది.తమ పిల్లల భద్రత విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాల్సిందే. లేకుంటే రెప్పపాటు కాలంలో జరగరాని నష్టం జరిగిపోయే ప్రమాదం ఉంది. పిల్లలు పాఠశాలకు వెళ్లి ఎలా చదువుతున్నారన్న విషయంతో పాటు వారు ప్రయాణిస్తున్న వాహనం పరిస్థితి ఎలా ఉందన్న విషయం కూడా పిల్లల నుంచి సమాచారం తీసుకొని ఏమైనా ఇబ్బందులు ఉంటే యాజమాన్యానికి ఫిర్యాదులు చేయాల్సిన బాధ్యత ఉంది. చిన్న పిల్లలు ప్రయాణించే వాహనాలకు కిటికీల వద్ద ఆడ్డంగా రాడ్లు అమర్చాలి. బస్సు ప్లాట్‌ఫారం ఎత్తు భూమికి 325 ఎంఎంకి మించి ఉండకూడదు.పుస్తకాల బ్యాగులు సురక్షితంగా పెట్టుకునేందుకు కావాల్సిన ర్యాక్‌లు అమర్చాలి.డ్రైవర్ ఎవరు ఉన్నారు..ఎంత కాలం నుంచి అతను వాహనం నడుపుతున్నాడు అనే వివరాలు కూడా పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు పరిశీలించాలి. అప్పుడప్పుడు వాహనాల్లో తల్లిదండ్రులు కూఆ ప్రయాణిస్తే చోదకుడి నైజం తెలుసుంది. అలాగే అతన్ని విధుల్లోకి తీసుకుంటున్నప్పుడే మద్యం,సిగరెట్,తాగటం లాంటి దురలవాట్లు ఉన్నాయా లేదా అన్నది చూసుకోవాలి.అతని ఆరోగ్య,మానసిక పరిస్థితి ఎలా ఉందన్నది కూడా తెలుసుకోవాలి.ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చని రవాణాశాఖాధికారులు సూచిస్తున్నారు.

తొలివిడతలో ముగిసిన నామినేషన్‌ల పర్వం

అధికార టిఆర్‌ఎస్ పార్టీకి అందివచ్చిన అవకాశం

ఉమ్మడి ఖమ్మంలో వేడెక్కుతున్న రాజకీయం

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల సాక్షిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరోసారి రాజకీయం వేడెక్కింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయాలు సాధించి, పట్టు నిలుపుకునేందుకు ఓవైపు అధికార టిఆర్‌ఎస్, మరోవైపు ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో రెండోసారి కూడా రికార్డుస్థాయిలో అత్యధికంగా మెజారిటీ సాధించిన టిఆర్‌ఎస్, తమకు ఓటమిని రుచి చూపించిన ఖమ్మం జిల్లాలో పూర్వ వైభవాన్ని సాధించుకునేందుకు వ్యూహాత్మకంగా కదులుతోంది. ప్రతిపక్షాలు అధికార పార్టీ ప్రభావాన్ని తట్టుకొని పల్లెల్లో పట్టు నిలుపుకునేందుకు తంటాలు పడుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని స్థాయిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు టిఆర్‌ఎస్‌ను కాస్త ఆవేదనకు గురి చేశాయని చెప్పవచ్చు. అన్ని జిల్లాల్లో అద్భుతమైన విజయాలు సాధించినా ఇక్కడ మాత్రం అత్తెసరు మార్కులే రావడం ఆ పార్టీ అధినాయకత్వానికి మింగుడు పడటం లేదు. అధికారపార్టీ నేరుగా గెలిచిన ఒకేఒక్క అసెంబ్లీ స్థానం ఖమ్మం మాత్రమే. వైరా ఎమ్మెల్యే కూడా గులాబీ తీర్థం పుచ్చుకున్నప్పటికీ ఆ బలం తమ ఖాతాలో వేసుకునేందుకు టిఆర్‌ఎస్ అధినాయకత్వం నైతికంగా ఆలోచించుకోవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రాజకీయంగా విభిన్నమైన పరిస్థితులు ఉండే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాజా 'గ్రామపంచాయతీ ఎన్నికలు' కూడా అధికారపార్టీకి పరీక్షగానే మారాయి. స్థానిక పరిస్థితులకనుగుణంగా గ్రామస్థాయిలో పట్టు పెంచుకునేందుకు టిఆర్‌ఎస్ పార్టీకి ఇదే చివరి అవకాశంగా కనిపిస్తోంది. మరో ఐదు నెలల్లోనే పార్లమెంట్ ఎన్నికలు కూడా ఉండటంతో అప్పటికల్లా ప్రతిపక్షాలను బలహీనపరిచి పార్టీ ప్రతిష్టను పెంచుకునేందుకు గ్రామపంచాయతీ ఎన్నికల రూపంలో వచ్చిన అవకాశాన్ని అధికార టిఆర్‌ఎస్ ఎంతవరకు సద్వినియోగం చేసుకోగలుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ జిల్లాలో గతంలో కృత్రిమంగా పెరిగిన పార్టీ బలాన్ని నమ్ముకొని నష్టపోయిన టిఆర్‌ఎస్, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తమ అసలు బలాన్ని స్పష్టంగా తెలుసుకోగలిగింది. దీని ప్రకారం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడిన ప్రజల్లో తెలంగాణవాదాన్ని రగిలించి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీని ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించింది. అందుకే ప్రతిపక్ష 'ఇలాకా'గా మారిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తిరిగి పట్టు బిగించేందుకు అధికారపార్టీ గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కోల్పోయిన ప్రతిష్టను తిరిగి సాధించుకునేందుకు తాజా గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు టిఆర్‌ఎస్ వ్యూహాత్మకంగా ముందుకు కదులుతోంది. అధికారపార్టీ హోదాలో రాష్ట్రంపై పూర్తిస్థాయిలో పట్టు బిగించడం టిఆర్‌ఎస్‌కు ఈ విషయంలో కలిసివస్తోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని స్థాయిలో తమకు వ్యతిరేకంగా, ప్రతిపక్షాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈసారి చారిత్రాత్మక విజయాలు సాధిస్తేనే రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగపడుతుందనేది నిర్వివాదాంశం. ఈ అంశం ఆధారంగానే వ్యూహారచన చేసిన తెరాస అధినాయకత్వం ఇప్పటికే గ్రామపంచాయతీ ఎన్నికల విషయంలో తమ పార్టీ కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయో? లేదో? ఆ పార్టీ నాయకులు ప్రతిపక్ష ఎమ్మెల్యేల కోటలను బద్దలు కొట్టేందుకు ప్రయత్నాలు చేశారు. ఇందుకోసం ఇటీవలి 'బతుకమ్మ చీరెల పంపిణీ' కార్యక్రమాలను వేదిక చేసుకున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కారుకు రిపేరు చేసే బాధ్యతను స్వయంగా భుజానికెత్తుకున్న యువనేత సారథ్యంలోనే టిఆర్‌ఎస్ శ్రేణులు వరుస ఎన్నికలను ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్షలు, పరిస్థితుల విశ్లేషణ, దిద్దుబాటు చర్యల బాధ్యత తానే తీసుకున్న యువనేత కేటీఆర్ లోపాలను సరిదిద్దుతూ పల్లెస్థాయిలో పార్టీ శ్రేణులను ముందుకు నడిపిస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో సర్పంచులు, పంచాయతీ పాలకవర్గాలలో ఏకగ్రీవాలను పరిశీలిస్తే ఎక్కువగా టిఆర్‌ఎస్ నాయకులే ఉన్నారని తెలుస్తోంది. పార్టీరహితంగా జరుగుతున్న ఎన్నికలైనప్పటికీ, అధికారపార్టీ ముద్రతో కుర్చీ ఎక్కేందుకు ఎక్కువమంది ఆరాటపడుతున్నారు. అవకాశాలు లభించనివారు కొందరు మాత్రమే పోటీపడుతున్నప్పటికీ, ఎన్నికల తర్వాత వారిలో అత్యధికులు అధికారపార్టీ వైపు చూసేందుకు వ్యూహాత్మకంగా రంగం సిద్ధం చేసుకుంటుండటం విచిత్రంగా మారింది. గ్రామపంచాయతీ ఎన్నికలలో తమకు అధికారపార్టీ మద్ధతు లభించకపోవడం వల్లనే తాము ప్రతిపక్షాల మద్ధతు తీసుకున్నామని చెప్పవచ్చని, గ్రామంలో అభివృద్ధి పనుల కోసమే తాము అధికారపార్టీలో చేరుతున్నామని చెప్పుకునేందుకు అవకాశాలుండటంతో అనేకమంది అంతర్గతంగా ఇదే మార్గంలో ఉన్నారని సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఇటీవలివరకు పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటూ వచ్చిన పార్టీ నాయకులు పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధినాయకత్వం చేసిన హెచ్చరికలతో కాస్త చల్లబడ్డారు. తాజా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడి పార్టీకి విజయాలు సాధించి పెట్టిన వారికే రాజకీయ భవిష్యత్తు ఉంటుందనే హెచ్చరికలు ఈ ఫిర్యాదులు, ఆరోపణల పర్వం నిలిచిపోయేందుకు కారణమయ్యాయి. ప్రస్తుతం ఐక్యంగా ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తున్న తెరాస నాయకులు, కార్యకర్తలు తమ తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎలాగైనా ఫలితాలు సాధించాలనే తపనతో పనిచేస్తున్నారు.

నిస్తేజంగా ప్రతిపక్షాల కేడర్

ఓవైపు అధికారపక్షం క్యాడర్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కదనోత్సాహం కనిపిస్తుండగా, ప్రతిపక్షాల నాయకులలో మాత్రం నిస్తేజం కొనసాగుతోంది. ఈ అంశం కూడా అధికారపార్టీకి పూర్తిగా కలిసి వస్తోంది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో శ్రమించినా, తమ పార్టీలు అధికారంలోకి రాకపోవడంతో అంతా వ్యక్తిగతంగా తమ భవిష్యత్తుపై వ్యూహాలు మార్చుకుంటున్నారు. అందుకే క్షేత్ర స్థాయిలో ప్రతిపక్షాల కార్యకర్తలు అధికారపార్టీ వైపు ఆకర్షితుల వుతున్నారు. రాష్ట్రంలో తమ పార్టీల పరాజయాల ప్రభావంతో డీలా పడిన ప్రతిపక్ష శాసనసభ్యులు కూడా ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏమేరకు ప్రభావం చూపగలుగుతారనేది ఆసక్తికరంగా మారింది. తమ తమ అధినాయత్వాల్లోని ప్రముఖులు కూడా ఓటమి పాలై నిరుత్సాహంగా, నిస్తేజంగా ఉండటంతో తమంతటతామే క్యాడర్‌ను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై పడింది.

ఏసిబికి చిక్కిన జిల్లా పరిశ్రమల శాఖ జిఎం



పట్టుకున్న డబ్బును చూపుతున్న ఎసిబి అధికారులు

ప్రభాతవార్తప్రతినిది-మహబూబాబాద్: ఎసిబి అధికారులకు మహబూబాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనజర్ వీరేశం.. బాధితుడి నుండి నేరుగా లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా దొరికాడు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ముత్యాలతండా శివారు తేఖ్యతండాకు చెందిన దరావత్ భగ్నకు ప్రభుత్వం సబ్సిడీ పథకం కింద హార్వెస్టర్ (వరికోత మిషన్) యంత్రాన్ని మంజూరు చేసింది. ఈ కోత మిసన్ విలువ రూ. 16లక్షల90వేలు కాగా ఇందులో 35 శాతం సబ్సిడీ ఉంది. ప్రభుత్వం సబ్సిడీ కింద రూ. 5,63,171 మేరకు చెక్కును ఇవ్వగా అ చెక్కును సబ్సిడీ పొందిన భగ్నకు జిల్లా పరిశ్రమశాఖ అధికారి దాన్ని ఇవ్వాల్సి ఉండగా తనకు రూ. 12 వేల లంచం ఇస్తేనే చెక్కు ఇస్తానని మొండికేయడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు గురువారం పరిశ్రమల శాఖ అధికారి కార్యాలయంలో అధికారికే రూ. 10వేలు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఈ దాడుల్లో ఎసిబి డిఎస్‌పి భద్రయ్య, ఇన్‌స్పెక్టర్లు క్రాంతికుమార్, సతీష్, పులి వెంకట్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్పంచ్‌కు 455 మంది అభ్యర్థులు

బుజ్జగింపులు.. బెదిరింపులు ప్రారంభం

సర్పంచ్ స్థానాలకు పోటాపోటీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 10, ప్రభాతవార్త: గ్రామాల్లో సర్పంచ్ పదవికి గౌరవం...ప్రతిష్టతో పాటు అధిపత్యం చెలాయించే అవకాశం ఉండడంతో డిమాండ్ అధికంగా ఉంది. రిజర్వుడ్ స్థానాల్లో పోటి పెద్దగా లేకపోయినా జనరల్ స్థానాలలో ఈ పదవిని ఆశిస్తున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికలు ఇటీవలనే ముగియడంతో పార్టీరహితంగా జరుగుతున్నప్పటకి ఈ ఎన్నికల్లో సైతం మొన్నటి పలితాలు మాదిరిగానే ఉంటాయని బావిస్తున్నారు. టిఆర్‌ఎస్ పార్టీ తరపున గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు అధిక సంఖ్యలో బరిలో ఉంటున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలిదశలో ఎన్నికలు జరుగునున్న గ్రామాలలో సర ్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్‌ల పర్వం ముగిసింది. జిల్లాలో మొదటి విడతలో బోయినపల్లి, వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి మండలాల పరిధిలోని గ్రామాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 80 గ్రామ పంచాయితీలకు గాను 455 మంది అభ్యర్థులు నామినేషన్‌లుదాఖలు చేశారు. 722 వార్డు స్థానాలకు గాను 1454 మంది వార్డు స్థానాల కోసం నామినేషన్‌లు వేశారు. నామినేషన్‌ల దాఖలు ఘట్టం ముగియంతో బుజ్జగింపులు...బెదిరింపుల ప్రక్రియకు తెరలేచినట్లయింది. తొలిదశలో ఐదు మండలాలలోని 80 గ్రామాలలో నామినేషన్‌లు దాఖలు చేసే ప్రక్రియ ముగియడంతో ఉపసంహరణలపై అభ్యర్థులు ద ృష్టి సారించారు.

ఆశాజీవులు అధికం కావడంతో అభ్యర్థిత్వాల ఖరారు కోసం నాయకులు చేసిన కసరత్తులు కొలిక్కి రావడం లేదు. పార్టీ రహిత ఎన్నికలు కావడంతో బి పాం ఇవ్వడం లాంటిది ఏమి లేకపోవడం పార్టీ కాదన్న పంచాయితీలో పోటి చేసే వీలు ఉండడంతో పదవులు ఆశిస్తున్న వారంత నామినేషన్‌లు దాఖలు చేశారు. ఒకే పార్టికి సంబందించిన నాయకులు ఒకరికి మించి పోటీలో ఉంటే గెలుపు కష్టమవుతుందని భావించి పోటీ దారులను విరమించపజేసేందుకు బతిమిలాటలు, బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఉపసర్పంచ్ పదవులు ఆశచూపి, మరికొని ్న చోట్ల డబ్బులు ఇస్తామని చెబుతూ నామినేషన్‌లు ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. కొంత మంది డబ్బులకు అంగీకరిస్తుండగా మరికొందరు ఎన్ని రకాలుగా చెప్పినా ఏమి ఇస్తామన్నా ససేమిరా అంటున్నారు. నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు దగ్గర పడుతుండడంతో పోటీదారులను విరమింపజేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సొంత పార్టీల నేతలను ఉపసంహరించే ప్రయత్నాలతోపాటు చాలచోట్ల ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను పోటీ నుంచి తప్పించేందుకు బెదిరింపులకు దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. నామినేషన్‌ల దాఖలు గడువు ముగియడంతో సక్రమంగా ఉన్న వారి జాబితాను తయారు చేసే పనిలో ఎన్నికల అధికారులు నిమగ్నమయ్యారు. నామినేషన్‌ల దాఖలుపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 11న సాయంత్రం వరకు తెలుపాలి. నామినేషన్‌ల అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12న సాయంత్రం ఐదు గంటల్లోగా పరిష్కరించాలి. నామినేషన్‌ల ఉపసంహరణ ఈ నెల మద్యాహ్నం మూడు గంటలు దాటకుండ చేసుకోవాలి. ఇదే రోజు మద్యాహ్నం మూడు తరువాత పోటిలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఈ ఐదు మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 21న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. ఆ తరువాత ఓట్ల లెక్కింపు, పలితాల ప్రకటన, ఉపసర్పంచ్‌ను ఎన్నుకోవడం ఉంటుంది. మొదటి విడతలో జరిగే గ్రామ పంచాయితి ఎన్నిలకు జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కూడ పకడ్బందీ చర్యలు చేపట్టారు.

దారి తప్పిన రిజర్వేషన్ల లక్ష్యం

బిసిల వాటా ఏది: జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

విద్యానగర్, జనవరి 10, ప్రభాతవార్త: సామాజిక హోదా పెంచాలన్న లక్ష్యంతో ప్రతిపాధించిన రిజర్వేషన్ల సిద్దాంతం దారితప్పిందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. 15 శాతం జనాభా ఉండి, 80 శాతం పదవులు అనుభవించిన అగ్రకులాలకు మళ్లీ పదిశాతం కోటాపెట్టడం సరికాదన్నారు. విద్యానరగర్‌లోని బిసి భవన్‌లో గురువారం 14 బిసి సంఘాల సమావేశం జరిగింది. అగ్రకుల పేదల రిజర్వేషన్లు, రాజ్యాంగ సవరణ, భవిష్యత్ పరిణామాలు వంటి అంశాలపై ఇందులో చర్చిం చారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రెండు రోజుల్లోనే కీలమైన రాజ్యంగ సవరణ బిల్లు పాస్‌కావడం పార్లమెంట్ చరిత్రలో తొలిసారిగా జరిగిందన్నారు.

అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం రాజ్యాంగ మౌలిక విలువలకు విరుద్ధమని, ఇది ఎంతమాత్రం పేదరిక నిర్మూలన పథకం కాదన్నారు.

సామాజిక వివక్షతను రూపుమాపేందుకు ప్రత్యేకించిన రిజర్వేషన్లు కాస్త రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఓట్ల వర్షంగా మారిందన్నారు. అగ్రకుల పేదలకు వాటా ఇచ్చేందుకు సరైన ప్రాతిపదిక లేదని ఆర్థికంగా కోటా మంచిదికాదన్నారు. రాజకీయ, విద్యా,ఉద్యోగ రంగాల్లో ప్రాతినిధ్యం లేని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగ ం చెబుతుందని, మరి అగ్రకులాలు ఇవేమి అనుభవించడంలేదా అని కృష్ణయ్య ప్రశ్నించారు.

15 శాతం జనాభాతో 80 శాతం పదవులను అగ్రకులాలు పొందుతున్నాయని, 50 శాతం జనాభా ఉన్నప్పటికి 71 ఏళ్లలో బిసిల ప్రాతినిధ్యం 20 శాతానికి మించకపోవడాన్ని పార్టీలు ఎలా సమర్థిస్తాయని నిలదీశారు. బిసిల కోసం ఒక్కసారి కూడా రాజ్యాంగ సవరణచేయని పార్టీల తీరును ఎండగడుతూ భారీ ఉద్యమానికి బడుగులు సిద్ధం కావాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, కోట్ల శ్రీనివాస , బర్క కృష్ణయాదవ్, టిఆర్ చందర్, జైపాల్, మదుసూధన్‌లతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంస్కరణల్లో తెలంగాణ జైళ్ల శాఖకు

దేశంలోనే మొదటి స్థానం

ప్రతి గ్రామంలో 'మై నేషన్ అవుట్‌లెట్' ఏర్పాటే లక్ష్యం

వార్షిక సమావేశంలో జైళ్ల శాఖ డిజి వికెసింగ్ వెల్లడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్

సైదాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: సంస్కరణల్లో తెలంగాణ జైళ్ల శాఖ దేశంలోనే ఉన్నత స్థానంలో ఉందని డిజి వి.కె.సింగ్ అన్నారు. సికాలో జరిగిన వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా జైళ్ల శాఖలో అమలవుతున్న సంస్కరణలు సత్పలితాలు ఇస్తున్నాయని అన్నారు. పెట్రోలు బంకులతో కలిపి గత ఏడాది జైళ్ల శాఖ టర్నోవర్ రూ.495,85,77,508 ఉండగా లాభం రూ.16,72,22,623గా ఉందన్నారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పరిశ్రమల వల్ల గత ఏడాది రూ.17 కోట్ల లాభం రావడం జరిగిందన్నారు. తెలంగాణాలో 2014లో 56 మంది ఖైదీలు మరణిస్తే గత ఏడాది ఎనిమిది మంది మాత్రమే మరణించారని అన్నారు. తెలంగాణా జైళ్ల శాఖ అవినీతి రహిత శాఖగా ఉందన్నారు. గత అయిదు సంవత్సరాలుగా 1,32,000 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మై నేషన్ అవుట్‌లెట్ ఏర్పాటు లక్ష ్యంగా పనిచేస్తున్నామని అన్నారు. దేశ విదేశాలకు చెందిన ఎంతో మంది ప్రముఖులు ఇక్కడి జైళ్లను సందర్శించి ప్రశంసించడం జరిగిందన్నారు. బంగారు తెలంగాణా సాధించాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా తెలంగాణా జైళ్లను కూడా బంగారు జైళ్లుగా మార్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని జైళ్లలో మొత్తం 7133 మంది ఖైదీలకు ఆశ్రయం కల్పించడానికి అవకాశం ఉందని అయితే తాము చేపడుతున్న సంస్కరణ వల్ల ఖైదీల సంఖ్య తగ్గిపోయి ప్రస్తుతం 5608 మంది ఖైదీలు మాత్రమే ఉన్నారని అన్నారు. పిడి యాక్ట్ ఉన్న ఖైదీలు 299 మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఖైదీలకు జైళ్ల శాఖ నిర్వాహణలోని పెట్రోలు బంకులు, పరిశ్రమల్లో ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. ఉన్నతి కార్యక్రమం ద్వారా ఖైదీలలో మానసికంగా మార్పును తీసుకువస్తున్నామని దీని వల్ల తిరిగి జైళ్లకు వచ్చే వారి సంఖ్య చాలా వరకు తగ్గుతుందని అన్నారు. మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో ఖైదీలకు రుణాలను అందిస్తున్నామని, గత మూడు సంవత్సరాలలో రూ.50లక్షలకు పైగా రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మరెక్కడ లేని విధంగా ఖైదీలకు ఉదయం అల్పాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. జైళ్ల శాఖలో ఎక్కడైనా అవినీతి ఉందని నిరూపిస్తే రూ.10వేల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. జైళ్ల శాఖ పనితీరు గురించి థర్డ్ పార్టీ కాల్ సెంటర్ ద్వారా 5623 మంది విడుదలైన ఖైదీల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తే కేవలం 77 మంది మాత్రమే చిన్నపాటి ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. 60 సంవత ్సరాలు పైబడిన మహిళలకు మంచాలను ఏర్పాటు చేస్తున్నట్లు డిజి పేర్కొన్నారు. ఆనందాశ్రమం పనితీరు చాలా బాగుందన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా జైళ్ల శాఖ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ ్యల ఆరోగ్యం, సంక్షేమం, విద్యపట్ల దృష్టి సారిసా ్తమని అన్నారు. ఈ ఏడాది 100 పెట్రోలు బంకులు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. తెలంగాణా జైళ్ల శాఖలో అమలవుతున్న సంస్కరణలను ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నల్సార్ యూనివర్సిటీ జైళ్ల శాఖ పనితీరుపై సర్వే నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసిదన్నారు. తాము కూడా టాటా సహకారంతో సర్వే చేయిస్తున్నామని, నివేదిక హోంశాఖకు చేరుతుందన్నారు. ఖైదీల క్షమాభిక్ష గురించి విలేకరులు అడుగగా అది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఐజి నర్సింహ, డిఐజి సైదయ్యలు పాల్గొన్నారు.

'వర్గీకరణ'పై బిజెపి ఎందుకు మాట్లాడదు?: విహెచ్

హైదరాబాద్, జనవరి 10,, ప్రభాతవార్త: ఎస్సీ, బీసీలను కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మోసం చేస్తున్నదని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను కేవలం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగపడే వారిగా చేసిందని ఆరోపించారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అగ్రవర్ణాలలో పేదలు ఉన్నారనీ, వారికి రిజర్వేషన్ పెంచి 10 శాతాన్ని అమలు చేస్తున్న కేంద్రం ఓబీసీల రిజర్వేషన్లను హడావుడిగా అమలు చేసిందని విమర్శించారు.

బీసీలకు పెట్టిన క్రిమిలేయర్ బీజేపీ ఇప్పటి వరకూ ఎత్తివేయలేదనీ, ఎస్సీ, బీసీలను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నదని విమర్శించారు. క్రిమిలేయర్ ఎత్తి వేయడానికి ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ కూడా గ్రామ పంచా యతీ ఎన్నికలలో ఓబీసీ వారికి అనుకూలంగా రిజర్వేషన్లను మార్చారనీ, పార్లమెంటు ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు వెనుకబడిన సామాజిక వర్గాలకు అన్యా యం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశం మొత్తం కాంగ్రెస్ వైపే చూస్తోంది : మల్లు రవి

దేశంలో రైతులంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. రాబోయే ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసేందుకు రైతులంతా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గురువారం ఆయనిక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రాహుల్ రైతుల పక్షపాతి అనీ, రుణ మాఫీ అంశంపై ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చారని పేర్కొన్నారు.

రాజస్థాన్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రైతులకు రూ. రెండు లక్షల రుణ మాఫీని అమలు చేశా రనీ, ఇది మాట నిలబడే పార్టీకి నిదర్శనమని చెప్పారు. తెలంగాణ రైతులకు రుణమాఫీ విషయంలో టీఆర్ఎస్ నాలుగు దఫాలుగా అమలు చేసిందని విమర్శించారు.

అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకేసారి రుణ మాఫీని అమలు చేసిందని వెల్లడించారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు.

పోరుకు సిద్ధమైన పల్లెలు

- 186 పంచాయతీలకు గానూ 1,609 నామినేషన్లు దాఖలు
- 7 గ్రామాల్లో దాఖలైన ఒకేఒక్క నామినేషన్
- సిద్ధిపేటలో మకాంవేసి ఏకగ్రీవాలవైపు

అడుగులు వేయిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు



సిద్ధిపేట గ్రామ పంచాయతీ భవనం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని సిద్దిపేట డివిజన్ పరిధిలోని 9 మండలాలలో 186 గ్రామ పంచాయతీలకు, 1712 వార్డులకు మొదటి విడతలో ఈనెల 21న ఎన్నికలు జరగునున్నాయి. పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం బుధవారం ముగియడంతో పల్లెలు పోరుకు సిద్దమవుతున్నాయి. పల్లె పోరులో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ప్రచారాన్ని జోరుగా సాగించడానికి సర్వం సిద్దం చేసుకుంటున్నారు. ఇప్పటీకే పల్లెలో రాజకీయాలు వెడెక్కగా నామినేషన్ల పర్వం ముగియడంతో మరింత వెడెక్కనున్నాయి. ఒ పక్క నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ప్రచారం నిర్వహించడానికి సిద్దమవుతుండగా మరో పక్క తమకు అనుకూలంగా ఉండే వారిని బరిలో నుంచి తప్పించడానికి బుజ్జగింపులు చేస్తున్నారు. ఇటు బుజ్జగింపులు అటు ప్రచారంతో పల్లెల్లో పంచాయతీ పోరు ప్రారంభమైంది. డివిజన్‌లోని 9 మండలాలలోని 186 గ్రామ పంచాయతీలకు గానూ 1,609 మంది సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. కాగా 1712 వార్డులకు గానూ 5,223 మంది అభ్యరు ్థలు నామినేషన్లు దాఖలు చేశారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని 24 గ్రామలకు గానూ సర్ప ంచ్ పదవికి 225 మంది, సిద్దిపేట అర్బన్ పరిధిలోని 12 గ్రామాలకు గానూ 107, చిన్నకోడూరులోని 25 గ్రామాలకు 239, నంగునూర్‌లోని 24 గ్రామాలకు గానూ 160, దుబ్బాకలో 30 గ్రామాలకు గానూ 241, మిర్‌దొడ్డిలో 20 గ్రామాలకు గానూ 262, తొగుటలో 22 గ్రామాలకూ గానూ 149, చేర్యాలలో 18 గ్రామాలకు గానూ 154, కొమురవెల్లిలో 11 గ్రామాలకు గానూ 72 మంది సర్ప ంచ్ పదవి కోసం నామినేషన్లు దాఖలు చేశారు. కాగా ఆయా గ్రామాల్లోని 1712 వార్డులకు గానూ 5223 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇది ఇలా ఉండగా ఈనెల 13న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉండడంతో తమకు అనుకూలంగా ఉండే అభ్యరు ్థలను బరిలో నుంచి తప్పించడానికి మరి కొంత మంది అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. ఎంత మంది బరిలో ఉంటారో ఎంత మంది తప్పుకుంటారో ఈనెల 13 వరకు వేచి చూడాల్సిందే!.

7 గ్రామాల్లో ఒకే ఒక్క నామినేషన్ దాఖలు

పంచాయతీ పోరులో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం పరిదిలోని ఇబ్రహీంపూర్, సీతారాంపల్లి, గ్రామాల్లో ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయింది. నంగునూర్ మండలం జెరిపోతుల తండా, తొగుట మండలం కాన్గల్, కొమురవెల్లి మండలం రసూలాబాద్, మిర్‌దొడ్డి మండలం బేగంపేట, దుబ్బాక మండలం వెంకటగిరి తండాలలో సర్పంచ్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయింది. దీంతో ఆయా గ్రామాలు ఏకగ్రీవం కానున్నాయి.

సిద్దిపేటలోనే మకాం వేసి బుజ్జగిస్తున్న మాజీ మంత్రి హారీష్‌రావు

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూర్ మండలాలలో సర్పంచ్ పదవి కోసం ఆశవహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేటలోనే మకాం వేసి గ్రామాల్లో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులను బరిలో నుంచి తప్పించి ఏకగ్రీవాలు చేయడానికి ప్రయతా ్నలు ప్రారంభించినట్లు తెలుస్తుంది.

ఎన్నికల బరిలోకి దిగి వృదగా ఖర్చు చేసుకొని ఇబ్బందుల పాలుకావొద్దని ఏకగ్రీవం చేసుకుంటే సర్కారు నుంచి రూ. 10 లక్షల నజారాన వస్తుందని విన ్నవిస్తున్నట్లు సమాచారం. సిద్దిపేట నియోజకవర్గంలో చాల గ్రామాలను ఏకగ్రీవం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలుద్దామని బుజ్జగింపులు చేస్తున్నట్లు తెలుస్తుంది. పల్లెలు మాత్రం ఏకగ్రీవల వైపు మొగ్గు చూపుతుండగా మేజర్ గ్రామ పంచాయతీలు మాత్రం పల్లె పోరుకు సిద్దమవుతు న్నాయి. మేజర్ గ్రామ పంచాయతీలలో నామినేషన్లు వేసిన అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకోవడానికి ససేమిరా అంటున్నారు.

17 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తాం: దత్తాత్రేయ

పలువురు కేంద్ర మంత్రులను కలిసిన

బిజెపి రాష్ట్ర అగ్రనేతలు లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, ఇతరులు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందని కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ స్పష్టం చేశారు. తెలంగాణకు గ్రాంట్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లు ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఇబిసి బిల్లు రాజ్యాంగ సవరణ చారిత్రాత్మకమైందని దత్తాత్రేయ వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్రమోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని, న్యాయపరమైన చిక్కులు లేకుండా బిల్లును రూపొందించారని ఆయన తెలిపారు. రాజ్యసభలో విధిలేని పరిస్థితుల్లో కాంగ్రెస్, టిడిపి ఇబిసి బిల్లుకు మద్దతు ఇచ్చాయని దత్తాత్రేయ పేర్కొన్నారు.
బిజెపి రాష్ట్ర అగ్రనేతలు దత్తాత్రేయ.. లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, ఇతర నాయకుల బృందం గురువారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలోని పెండింగ్ సమస్యలు, అనుమతులపై చర్చించారు. ప్రధానంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రాష్ట్రానికి అనేక ఎన్‌హెచ్‌లను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు. అనంతరం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కలిసి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 8 నుంచి 12 వరకు ఉచిత విద్య అవకాశాన్ని పొడిగించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతమున్న 391 కేజీవిబిల్లో 74 వేల మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారనీ, వీటి సంఖ్యను 572 వరకు పొడిగించాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు వరంగల్ జిల్లా ములుగులో మంజూరు చేసిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని కోరారు. తర్వాత కేంద్ర రైల్వే శాఖ మంత్రి రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రస్తుతం నడుస్తున్న పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర బిజెపి నేతలు కోరారు.



కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కలిసిన బిజెపి నాయకులు దత్తాత్రేయ, కె.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి తదితరులు

ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు కోరుతున్న పెద్దపల్లి-కరీంనగర-నిజామాబాద్ లైన్‌కు శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు. ఈ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కోరారు. అలాగే మౌలాలి-సతన్‌నగర్, సికింద్రాబాద్-మేడ్చల్, సికింద్రాబాద్-ఘాట్‌కేసర్, ఫాలక్ నుమా-శంషాబాద్, ఘట్‌కేసర్-రాయగిరి వరకు ఎంఎంటిఎస్ ఫేస్2 కింద పొడిగించాలని వారు రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. దత్తాత్రేయ, లక్ష్మణ్, కిషన్‌రెడ్డిలతో పాటు.. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు డా.ఎస్. మల్లారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, వెదిరే శ్రీరాం, మనోహార్ రెడ్డి, అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, తదితరులు ఉన్నారు.

21 నుంచి ఎర్రవల్లిలో సహస్ర చండీయాగం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి/హైద రాబాద్, జనవరి10: టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ నెల 21 నుంచి 25 వరకు ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో మహారుద్ర సహిత సహస్ర చండీయాగం చేయనున్నారని తెలుస్తోంది. శృంగేరి పీఠాధిపతి భారతీ తీర్థస్వామి ఆశీర్వచన అనుమతితో ఈ క్రతువును నిర్వహిస్తున్నారు. ఇటీవల విశాఖ వెళ్లిన సిఎం కెసిఆర్ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి సలహాలు,సూచనలు కూడా తీసుకున్నారు. యాగంలో 200 మంది రుత్వికులు పాల్గొంటారు. సందర్శకులు, భక్తులను అనుమతించే విషయమై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. యాగం ఏర్పాట్లను శృంగేరి పీఠం పండితులు పర్యవేక్షిస్తున్నారు. 2015లో ఆయుత చండీ యాగం, రాజశ్యామల యాగాన్ని సిఎం నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఎమ్మెల్యేల ప్రోద్బలంతో ఏకగ్రీవాలు

చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ వాచ్ సూచన

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: ఏకగ్రీవ ఎన్నికలు జరగడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయని, శాసనసభ్యులతో పాటు ఆయా వర్గాలు చేస్తున్న ప్రలోబాల వల్లనే గ్రామ పంచాయితీ ఎన్నికలు ఏకగ్రీవం జరుగుతున్నాయని ఎలక్షన్ వాచ్ వెల్లడించింది. ఒక ఎంఎల్‌ఏ 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం ఎన్నికల ప్రవర్తన నిమయావళికి విరుద్ధమని, గ్రామాభివృద్ధి భారీ మొత్తం ప్రోత్సాహకరంగా ఇస్తామని, స్వయంగా ఎంఎల్‌ఏ చెప్పిన విషయాన్ని తమ దృష్టికి వచ్చాయని ఎలక్షన్ వాచ్ వివరించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వారు వివరాలు అందించారు. ఎలక్షన్ వాచ్ కో ఆర్డినేటర్లు ఎం.పద్మనాభరెడ్డి, చెలికాని రావు తదితరులు గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డిని కలిసి తమ సంస్థకు అందించిన సమాచారాన్ని అందించారు.పంచాయితీ ఎన్నికలు స్వేచ్ఛ ప్రశాంత వాతవరణంలో జరిగేందుకు సహకరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీలు, కులాల పరంగా ఉన్న సంక్షేమ సంఘాలు తదితర సంస్థలు గ్రామాల్లో సర్పంచ్ పదవికి బహిరంగ వేలం వేస్తూ, ఎక్కువ పాటపాడిన వ్యక్తిని మాత్రమే నామినేషన్ వేసేందుకు అవకాశం ఇచ్చేలా, నిర్ణయాలు తీసుకుంటున్నారని ఇది నామినేషన్ల ఉపసంహరణ కొనసాగుతాయని, ఈ మేరకు తగిన పరిశీలన చేయాలని నాగిరెడ్డిని కోరారు. ఏకగ్రీవ ఎన్నికలు ఈ పద్ధతిలో జరిగిన అన్ని గ్రామాలకు సంబంధించి కూడా నిలుపుదల చేయడంతోపాటు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను ఆయా ప్రాంతాలలో ఉన్న రిటర్నింగ్ అధికారు లకు, ఎలక్షన్ అధికారులకు, జిల్లా కలెక్టర్‌లకు విన్నవించడంతోపాటు ఎన్నికల పరిశీలకులకు అందిస్తామన్నారు.

అన్నిటా వెనుకబడిన ముస్లింలు

విచారణ కమిటీ చైర్మన్

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: తెలం గాణ రాష్ట్రంలోని ముస్లింలు అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నారని ముస్లింల స్థితిగతులపై వేసిన విచారణ కమిషన్ చైర్మన్ జి సుధీర్ అన్నారు. మైనార్టీ సమస్యలు, వారి అభివృద్ధి అనే అంశంపై హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిహెచ్‌ఆర్‌డి)లో గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సుధీర్ మాట్లాడుతూ ముస్లింల స్థితిగతులపై రాష్ట్ర వ్యాప్తగా సర్వే నిర్వహించగా ఆర్థికంగా వెనుకబడి ఉండడంతోపాటు, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో వీరి ప్రాతినిధ్యం కిందిస్థాయిలో ఉందన్నారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ముస్లింల సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు. ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో అభివృద్ధి అవకాశాలు, శిక్షణ, సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు వంటి వాటిపై సచార్, కుందు కమిటీలకు నివేదికలను సమర్పించినట్లు ఆయన తెలియచేశారు. కాగా రిజర్వేషన్లు విత్తరించడానికి షెల్యూల్డ్ కులాల్లోకి ముస్లింల్లోని కొన్ని వర్గాలను చేర్చాలనే దానిపై కమిషన్ విస్తృమైన అధ్యయనాలు చేసిందని కమిషన్ సభ్యులు ఎంఎ బారి చెప్పారు. ముస్లింలలో చిన్న వ్యాపారులకు ఆర్థిక అవసరాలను తీర్చాల్సిన అవసరం ఉందన్నారు.
మరో సభ్యుడు ప్రొఫెసర్ అమీర్ ఉల్లాఖాన్ మాట్లాడుతూ ఉపకార వేతనాల విషయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అమలు పరచబడిన వ్యవస్థను ముస్లిం విద్యార్థులకు వర్తింప చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల్లో ముస్లింల మహిళా లబ్దిదారుల సంఖ్యను పెంచే అవసరాన్ని గుర్తించాలని వెల్లడించారు.
ఉర్దూ భాష ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలను భర్తీ చేయడంతోపాటు, ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభు త్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బిపి ఆచా ర్య, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ అబ్దుల్ సబ్నా తదితరులు పాల్గొన్నారు.

టికెట్ల తనిఖీకి హెచ్‌హెచ్‌టిలు అందజేత

సికింద్రాబాద్ (మెట్టుగూడ) జనవరి 10, ప్రభాత ౼వార్త: ప్రధానమంత్రి డిజిటల్ ఇండియా మిషన ్‌లో భాగంగా దక్షణ మధ్య రైల్వే మరొక మైలు రాయిని అధిగమించింది. ఈ క్రమంలో భాగంగా రైల్వే మంత్రి పియూష్ గోయల్ మార్గదర్శకా లను అనుసరించి దక్షిణ మధ్యరైల్వే అధునిక టెక్నాలజీ గల హ్యాండ్‌హెల్డ్ టర్మినల్స్‌లను రైలు ప్రయాణంలో టికెట్ల తనిఖీకి ఉపయోగిం చడానికి శ్రీకారం చుట్టింది. ఈ హెచ్‌హెచ్‌టిలు రిజర్డ్ ప్రయాణికుల వివరాలను తనిఖీ చేయడానికి, ఎప్పటికప్పుడు ఖాళీ బెర్తుల వివరాలు తెలుసుకొనుటకు, వివిద స్టేషన్ల మధ్య ఖాళీ బెర్తులను కేటాయించడానికి పూర్తి పా ౼ దర్శకత విధానంతో తనిఖీ సిబ్బందికి ఉపయోగ పడుతాయి. భారతీయ రైల్వేలో ఈ హెచ్‌హెచ్‌టిలు 51 రాజధాని, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయోగాత్మకంగా ముందసు_గా అమలు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులో భాగంగా దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని సదరు రైల్లలో పి చేసే తనిఖీ సిబ్బందికి 40 హెచ్‌హెచ్‌టిలు అందజేయడం జరిగింది. టికెక్ తనిఖీ వ్యవస్థ రూపాంతరం చెందే దిశగా, కదిలే రైళ్లలో ఎప్పటికప్పుడు ఖాళి బెర్తుల వివరాలు తెలుసుకొనుటకు, ప్రయాణికుల సౌకర్యాల కల్పనలో గుణాత్మకమైన మార్పు తీసుకురాగల ఈ హెచ్‌హెచ్‌టి పవరికరాలను ప్రప్రథమంగా డిఆర్‌ఎం అమిత్‌వరదాన్ గురువారం టిసీలకు అందజేశారు.



రైల్వే టిసికి హ్యాండ్‌హెల్డ్ టర్మినల్‌ను అందజేస్తున్న డిఆర్‌ఎం

హ్యాండ్ హెల్డ్ టర్మినల్ యొక్క ఉపయోగాలు
1.టికెట్ తనిఖీ సిబ్బంది ప్రయాణికుల బెర్తు వివరాలను సులభంగా నమోదు చేసుకోవవచ్చు, దీంతో ఖాళిల వివరాలు సులభంగా తెలుసుకొనవచ్చు. ప్రయాణ సమయంలో సైతం ఖాళీ బెర్తులు కేటాయించడం వల్ల ప్రయాణికులు లబ్ది పొందవచ్చు
2. ప్రయాణికులు ఎప్పటికప్పుడు మార్గ మద్యలో ఉన్న స్టేషన్లలో ఖాళీ బెర్తు వివరాలు తెలుసుకోవడంతో పాటు తదుపరి స్టేషన్లలో అవసరమున్న ప్రయాణికుల బెర్తులు కేటాయించవచ్చు.
3. ఈ విధానం వల్ల బెర్తుల కేటాయింపులో ఖాళి బెర్తుల విషయంలో పూర్తి పారదర్శకత ఏర్పడుతుంది.
4. అవసరం అయిన ప్రయాణికుల క్లాస్ బదిలీ చేయడానికి ఉపయోగపడుతుంది.
5. అహారం బెడ్‌రోల్స్ సప్లై వివరాలు ఖచ్చితంగా తెలుసుకొనవచ్చు
6.రిజర్వేషన్ సాఫ్ట్‌వేర్‌కి అనుసందానించడం వల్ల ప్రయాణికులకు రీఫండ్ విధానం త్వరిత గతిన చేపట్టవచ్చు.
7. కోచ్‌లల్లోని తనికి సిబ్బందికి త్వరిత, సులభంగా అర్‌ఏసిని క్లియర్ చేయడానికి ఉపయోగపడుతుంది. 8. కోచ్‌లలోని ప్రయాణికులకు ఏదైన అత్యవరసమున్నచో తనికి సిబ్బంది స్టేషన్ సిబ్బందికి సమాచారం చేరవేయుటకు తోడ్పడుతుంది.
9. హెచ్‌హెచ్‌టిల ఉపయోగించడం వల్ల కాగిత రహిత విధానంతో పరా ్యవరణ పరిరక్షణకు తోడ్పడుతుంది.


రద్దీ దృష్ట్యా సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

సికింద్రాబాద్ (మెట్టెగూడ) జనవరి 10, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని 31 జనసదరన్ ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు దక్షిణ మధ ్యరైల్వే అధికారులు ఓ ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. ఇందుకు సంభంధించి అయా రైళ్ల వివరాలను ప్రకటించారు. సికింద్రాబాద్-తిరుపతి, తిరుపతి-కాకినాడ, విజయవాడ, విజయనగరం, వరకు ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అదేవిదంగా సికింద్రాబాద్-విజయవాడ, హైదరాబాద్-సికింద్రాబాద్, విజయవాడల మీదుగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతారు. ఈ రైళ్లలో అన్ రిజర్వుడ్ కోచ్‌లుంటాయని, ప్రత్యేక రుసుములు చెల్లించకుండా సాధారణ టికెట్ల రేట్లతోనే ప్రయాణం చేయవచ్చని పేర్కొంది. ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుంచి రాత్రి 11.30 గంటలకు ఈ నెల 11,12,13,15,16,17,18,18 తేదీల్లో బయలు దేరి విజయ వాడకు చేరుకుంటాయి. నల్లగొండ, మిర్యాలగూడ స్టేషన్లలో అగుతాయి. విజయవాడ నుంచి తిరిగి సికింద్రాబాద్‌కు ఈ నెల 12,13,14,1617,18,19,20 తేదీల్లో నడువనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

వృద్ధాశ్రమం ప్రభుత్వానికి విరాళం

కెటిఆర్‌ను కలిసిన యదాద్రి జిల్లా వృద్ధ దంపతులు

వృద్ధాశ్రమాన్ని కొనసాగేలా సమాకరిస్తాం: కెటిఆర్



గురువారం తెలంగాణభవన్‌లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను వృద్ధ దంపతులు సత్యనారాయణరెడ్డి, జానకమ్మ

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించిన వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పేందుకు ఆశ్రమ నిర్మాతలు మేరెడ్డి సత్యనారాయణరెడ్డి, జానకమ్మ దంపతులు సిద్ధమయ్యారు. ఈ మేరకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను గురువారం తెలంగాణభవన్‌లో కలిసి వారు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ దంపతుల దాతృత్వాన్ని, సేవా దృక్పాథాన్ని కేటిఆర్ కొనియాడారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వృద్ధాశ్రమం కొనసాగేలా సహకారం అందిస్తామని ఆయన వారికి హామి ఇచ్చారు. కాగా ఎకరంన్నర భూమిలో దాదాపు 6 వేల చ.అ.భవనాన్ని సొంత ఖర్చులతో నిర్మించామని, ఆనారోగ్యం రీత్యా భవనంతోపాటు పూర్తి ఆశ్రమాన్ని ప్రభుత్వానికి విరాళంగా ఇవ్వడం ద్వారా వృద్ధులకు సేవలు కొనసాగేలా చూడాలని కేటిఆర్‌ను వారు కోరారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీతా మహేందర్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్‌తో మాట్లాడుతానని ఆయన భరోసా ఇచ్చారు. మీరు ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించేలా ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చూస్తామని ఆ దంపతులకు కేటిఆర్ హామి ఇచ్చారు. వెంటనే కలెక్టర్ అనితారామచంద్రన్‌తో కేటిఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ దంపతుల దాతృత్వాన్ని, సేవా దృక్పాథాన్ని కేటిఆర్ కొనియాడారు.

ఇదే స్పీడుతో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించండి:

ఎంపి కవిత

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: ఇబిసి బిల్లును అత్యంత వేగంగా పార్లమెంటులో ఆమోదం పొందినంత స్పీడ్‌గానే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదించండని టిఆర్ఎస్ ఎంపీ కవిత కోరారు. ఈబిసి బిల్లును ఎంత వేగంగా పాస్ చేశారో..అంతే స్పీడ్‌తో మహిళా రిజర్వేషన్ బిల్లునూ ఆమోదిస్తే..దేశం నిజంగానే ప్రగతి సాధిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటులో ఆమోదం దకా ్కలంటే దానికి బలమైన రాజకీయ సంకల్పం ఉండాలని కవిత తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో గతంలో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారనీ, అయితే ఆ బిల్లు రాజ్యాసభలో ఇంకా పెండింగ్‌లోనే ఉందని ఆమె గుర్తు చేశారు. కాగా ఈబిసి బిల్లును ప్రవేశపెట్టిన రోజు అన్ని అడ్డ ంకులు నుంచి స్పీడ్‌గా క్లీయర్ అయింది. లోక్‌సభ, రాజ్యసభల్లోనూ ఆ బిల్లు చాలా వేగంగా ఆమోదం పొందింది.

తెలుగు రాష్ట్రాల పాలనా పరిస్థితులపై కేంద్రానికి నివేదిక

ఢిల్లీ పర్యటనలో గవర్నర్ బిజీ, రాష్ట్రపతి, ప్రధానమంత్రి,హోమ్‌మంత్రితో భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ్హైదరాబాద్, జనవరి10: రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వెళ్లిన తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. ఏపి,తెలంగాణల్లోని తాజా పరిస్థితులను ప్రధానితో గవర్నర్ చర్చించినట్లు సమాచారం. అరగంటకు పైగా వారి సమావేశం జరిగింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోమ్ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోనూ గవర ్నర్ సమావేశం అయ్యారు.
తర్వాత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశం అయ్యారు. కాగా, ప్రధానితో, రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమైన రెండు రాష్ట్రాల రాజకీయ,పరిపాలన పరిస్థితులపై నివేదిక ఇచ్చారు. అంతేకాకుండా తెలుగు రాష్ట్రాల్లోని తాజా పరిస్థితులపై రాజ్‌నాథ్‌తో గవర్నర్ చర్చించినట్లు సమాచారం. తెలంగాణలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ ఢిల్లీ ప్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని నరేంద్రమోడీని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరారు. ఇక ప్రతి నెలా అన్ని రాష్ట్రాల గవర్నర్లు,ప్రధాన మంత్రి,కేంద్ర మంత్రులను కలవడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ పర్యటన నుంచి ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకుంటారు.

పంచాయితీ ఎన్నికల వేలంపై కఠిన చర్యలు తీసుకుంటాం

డిజిపికి ఎస్ఇసి లేఖ

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పంచాయితీ ఎన్నికలలో సర్పంచ్ పదవుల వేలంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు ఎన్నికల వేలంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. పదవులను వేలం వేసినా, అక్రమాలకు పాల్పడినా, ప్రభావితం చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారుల ప్రకటించారు. అందులో భాగంగానే పదవుల వేలం వేసిన వారిపై చర్య లు తీసుకోవాలని డిజిపి మహేందర్‌రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి లేఖ రాసారు. వికారాబాద్ జిల్లా బోజ్యానాయక్ తండాలో సర్పంచ్ పదవిని వేలం వేసిన సంఘటనను లేఖలో పేర్కొన్నారు. ఇతర జిల్లాల్లోనే ఇదే తరహా సం ఘటనలు జరుగాయని, జరుగుతున్నాయని ఈ విష యంలో కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో స్థానికంగా ఉండే పోలీసులకు ఆదేశాలు జారీచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

స్కూళ్లకు నేటి నుంచి.. కాలేజీలకు 14, 15 తేదీల్లో సంక్రాతి సెలువులు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లకు శుక్రవారం (11 నుండి), 17 వరకు..జూనియర్, డిగ్రీ కాలేజీలకు ఈనెల 14, 15 తేదీల్లో సంక్రాంతి సెలవులను విద్యాశాఖ ప్రకటించింది. స్కూళ్లు ఈనెల 18న, డిగ్రీ, జూనియర్ కాలేజీలు 16న తిరిగి పునర్ ప్రారంభం అవుతాయని ఆశాఖ అధికారులు ప్రకటించారు.

టిఎస్‌డిడిసిఎఫ్ పర్సన్స్ ఇన్‌ఛార్జ్‌ల పొడిగింపు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర డెయిరీ డవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ (టిఎస్‌డిడిసిఎఫ్) పర్సన్స్ ఇన్ ఛార్జ్ కమిటీ సభ్యుల కాలపరిమితిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకుపశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా గురువారం దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ పెంచిన ఉత్తర్వులు 2018 అక్టోబర్ 25వ తేదీ నుండి అమల్లోకి వస్తాయి. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ పర్సన్స్ ఇన్ ఛార్జ్ కమిటీ సభ్యులు కొనసాగనున్నారు.

ఆర్టీసి పురోగతిపై ప్రత్యేక దృష్టి

- వెయ్యి కొత్త బస్సుల కొనుగోలు!
- మెట్రో, ఆర్టీసి, ఎంఎంటిఎస్ జాయింట్ పాస్‌పై పరిశీలన
- సమీక్షా సమావేశంలో ఆర్టీసి ఇన్‌చార్జి ఎండి సునీల్‌శర్మ

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త : టిఎస్ ఆర్టీసీ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించడమే కాక, ప్రయాణీకులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించే దిశలో పలు నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు సంస్థ ఇంఛార్జీ ఎండి, టిఆర్అండ్‌బి ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ ప్రకటించారు. సంస్థ ఈడిలు, రీజినల్ మేనేజర్లు, ఉన్నతా ధికారులతో గురువారం బస్‌భవన్‌లో ఎండి సమీక్షా సమావేశం నిర్వహించారు. నవంబర్-2019 వరకు లాభాల్లో ఉన్న డిపోలు, డివిజన్లు, రీజియన్ల వివరాలతోపాటు, డిసెంబరు 2018 వరకు నిర్దేశించుకున్న టార్గెట్లతో పాటు నెలవారి ఆదాయం 2019 జనవరి నుంచి మార్చి 2019 వరకు ఆదాయం పెంపుకోసం ఎలాంటి వ్యూహాలను అనుసరించాలన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు 1000 కొత్త బస్సులను త్వరలో కొనుగోలు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. మెట్రో, ఆర్టీసీ, ఎంఎంటిఎస్ జాయింట్ పాస్‌పై పరిశీలన చేస్తున్నామని..త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని ఎండి తెలిపారు. రాష్ట్ర మంతటా ఆర్టీసీ స్థలాల్లోని దుకాణాలపై 10% రెంట్ పెంచాలని ఆదేశించామన్నారు. విద్యార్థులకు,ఉద్యోగులకు బస్‌పాస్‌ల సంఖ్య మరింత పెంచాలని తెలిపారు. ఆర్టీసీ లాభాల బాట పట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించామన్నారు. డిపోల వారీగా ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి నష్టాను అధిగమించడం వంటి వాటిపై సమాలోచనలు చేయడమేకాక సంస్థ ఆర్థిక పరిపుష్టి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఎండి అధికారులతో చర్చించారు. ఈ సమీక్షా సమావేశానికి హాజరుకాని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసూక్త విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే అధికారులందరూ ప్రయత్నించినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆయన చెప్పారు. టిక్కటేతర ఆదాయం సమకూర్చుకోవడం, ప్రత్యేక రోజుల్లో గాని ప్రత్యేక సర్వీసుల ద్వారా ప్రయాణీకులకు సేవలు అందిస్తూ రాబడి పెంచుకోవడానికి గల అవకాశాలను కూడా పరిశీలించాలన్నారు. ప్రయాణీకులకు సరైన రవాణా సదుపాయాలను కల్పించడమేకాక సంస్థ పురోగతి కోసం నిర్మాణాత్మక కార్యచరణను అమలు పరిచే దిశలో అధికారులను ఎండి ఆదేశించారు. నవంబర్ 2018 నాటికి సర్వీసుల బ్రేక్‌డౌన్‌స వివరాలను తెలుసుకోవడంతోపాటు రాబోయే రోజుల్లో జీరో బ్రేక్‌డౌన్స్ లక్ష్యం దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కాలం తీరిక బస్సులను స్క్రాప్ ద్వారా అమ్మేయడమేకాకుండా ప్రయాణీకుల అవసరాల మేరకు బస్సులను సమకూర్చుకోవడంపై ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతోందని ఎండి వెల్లడించారు.
కమిర్షియల్ రాబడిని పెంచుకోవడానికి ప్రయత్నించాలని ఎండి సునీల్‌శర్మ అధికారులకు సూచించారు. ప్రయాణీకులకు మరింత సురక్షిత ప్రయాణం అందించడం కోసం సంస్థ ఇప్పటికే నిర్దిష్ట. నిర్మాణాత ్మకమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. బస్టాండ్‌ల్లోనూ ప్రయాణీకుల సదుపాయలు, వసతి కల్పన విషయంలో ప్రత్యేకదృష్టి సారించామని ఆయన చెప్పారు.
ప్రయాణీకులకు మెరుగైన రవణా కోసం టిఎస్ఆర్టీసీ ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందన్నారు. ఖర్చును తగ్గించుకుని ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఈడిలు రవీందర్, పురుషోత్తం, కొమురయ్య, వినోద్, తదితర అధికారులు పాల్గొన్నారు.



గురువారం సంస్థ ఈడిలు, రీజినల్ మేనేజర్లు, ఉన్నతాధికారులతో బస్‌భవన్‌లో ఎండి సమీక్షా సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేయండి

కాంగ్రెస్ వార్‌రూంలో పిసిసి అధ్యక్షుల సమావేశం

తెలంగాణ నుంచి హాజరైన గూడూరు, చిన్నారెడ్డి

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ అధిష్టానం అన్ని రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను సిద్ధం చేయాలని సూచించింది. ఈమేరకు గురువారం ఢిల్లీలోని వార్ రూంలో కాంగ్రెస్ అధిష్టానం అన్ని రాష్ట్రాల పిసిసిలతో సమావేశం నిర్వహించింది. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నందున ఆయన పక్షాన టీ పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేవం అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణలో పొత్తుల విషయం కూడా చర్చకు వచ్చిందని చెప్పారు. ఎన్నికల కోసం అభ్యర్థులను సిద్ధం చేయాలనే సూచనలు వచ్చాయన్నారు. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగుతున్నదనీ, సాధ్యమైనంత వరకు అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అధిష్టానం సూచించినట్లు వెల్లడించారు. టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వివరాలు, వారి బయోడేటాను అందించాలని ఆదేశించిందన్నారు. అలాగే, రాష్ట్రంలో అన్ని లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలు, మేనిఫెస్టోలో రూపొందించాల్సిన అంశాలను కూడా సాధ్యమైనంత త్వరగా నివేదిక రూపంలో అందించాలని అధిష్టానం ఆదేశించినట్లు చెప్పారు. మోడీ వ్యతిరేక విధానాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించాలనీ, అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు అయ్యేలా స్థానిక నేతలు కృషి చేయాలని సూచించారు. అలాగే, తెలంగాణలో పొత్తుల విషయం కూడా చర్చకు వచ్చిందని చెప్పారు. ఇప్పటికే తెలంగాణలోని లోక్‌సభ స్థానాలకు సంబంధించిన సమీక్షా సమావేశాలు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా నియోజకవర్గాలలో ఎందుకు పార్టీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది ? అందుకు దారితీసిన కారణాలు ఏమిటి ? కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలహీనతలు ఏమిటి ? వాటిని అధిగమించాలి ? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాగా, ఇటీవలి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఘోరంగా ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలలో సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలలో విజయం సాధించాలని భావిస్తోంది.

మేరీకోమ్ ప్రపంచ నం.1



ఏఐబిఏ ర్యాంకింగ్స్ విడుదల

న్యూఢిల్లీ: ప్రముఖ బాక్సర్ మేరీ కోమ్‌కు అరుదైన ఘనత లభించింది. ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ తాజాగా ప్రకటించిన ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మేరీ మొదటి స్థానంలో నిలిచింది. గతేడాది నవంబర్‌లో ఢిల్లీ వేదికగా జరిగిన ఏఐబిఏ మహిళా ప్రపంచ బాకి స్సంగ్ ఛాంపియన్‌షిప్‌లో 48కేజీల విభాగంలో మేరీ స్వర్ణం సాధించింది. ప్రపంచ బాక్సింగ్స్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మేరీ...ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఆరుసార్లు టైటిళ్లు నెగ్గింది. దీంతో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 48కేజీల విభాగంలో 1700పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రపంచ ఛాంపియన్ షిప్ చరిత్రలో అత్యంత విజయవంతమైన బాక్సర్ మేరీకోమ్ కావడం విశేషం.
గతేడాది నవంబర్‌లో జరిగిన 48కేజీల కేటగిరీలో ఆమె ఛాంపియన్‌గా నిలిచింది. అయితే 2020లో జరగబోయే ఒలింపిక్స్‌లో పాల్గొనాలని భావిస్తున్న మేరీ 51కేజీల విభాగంలో పోటీపడుతుంది. ఒలింపిక్స్‌లో 48కేజీల విభాగాన్ని చేర్చని విషయం తెలిసిందే. 2018మేరీకోమ్‌కు ఎన్నో మధురాను భూతులను మిగిల్చింది. గతేడాది జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన కోమ్...స్ట్రాంజ్జా మెమోరియల్ పోటీల్లో రజత పతకాన్ని నెగ్గింది. ఏఐబిఏ ప్రకటించిన ర్యాంకింగ్సలో మేరీతో పాటు మరికొందరు మహిళా బాక్సర్లు సైతం ఉత్తమ ర్యాంకులు సంపాదించుకున్నారు. 51కేజీల విభాగంలో పింకీ జంగ్రా ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఆసియా క్రీడల్లో రజతం సాధించిన మనీషా మౌన్ 54కేజీల విభాగంలో ఎనిమిదో స్థానాన్ని కైవసం చేసుకుంది. 57కేజీల విభాగంలో సోనియా లాథర్ రెండో స్థానంలో నిలిచింది. మరో బాక్సర్ సిమ్రంజిత్ కౌర్ 64కేజీల విభాగంలో నాలుగో స్థానానికి చేరింది. మాజీ ప్రపంచ ఛాంపియన్ ఎల్ సరితాదేవి 16వ స్థానానికి చేరింది. ఇండియా ఓపెన్‌ఓల ర్ణాన్ని ముద్దాడిన లవ్లీనా 69కేజీల విభాగంలో ఐదో స్థానంలో నిలిచింది.



ఆసీస్‌తో టీమిండియా స్వదేశీ షెడ్యూల్...

న్యూఢిల్లీ: సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో భారత్ మరో సమరానికి సిద్ధమవనుంది. వచ్చే నెలలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరగనున్న భారత క్రికెట్ జట్టు ద్వైపాక్షిక సిరీస్ షెడ్యూల్ అధికారికంగా ఖరారైంది. ఈ సిరీస్‌లో భారత్-ఆస్ట్రేలియాల మధ్య రెండు టీ20ల సిరీస్‌తో పాటు ఐదు వన్డేల సిరీస్ జరగనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తాజాగా ప్రకటించింది. ఫిబ్రవరి 24వ తేదీన బెంగుళూరులో జరిగే తొలి టీ20తో సిరీస్ ఆరంభం కానుండగా, ఆపై 27వ తేదీన విశాకపట్నంలో రెండో టీ20 జరగనుంది. మార్చి 2వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదు వన్డేల సిరీస్ జరగనుంది. మార్చి 2న తొలి వన్డే హైదరాబాద్‌లో, 5వ తేదీన నాగ్‌పూర్‌లో రెండో వన్డే, 8వ తేదీన రాంచీలో మూడో వన్డే, 10వ తేదీన మొహాలీలో నాల్గో వన్డే, 13వ తేదీన ఢిల్లీలో ఐదో వన్డేలు జరగనున్నాయి. ముందుగా ఇరు జట్ల మధ్య వన్డే సిరీస్ జరిగే అవకాశం ఉందని భావించినప్పటికీ, టీ20లతో సిరీస్‌ను ఆరంభించారు. భారత కాలమానం ప్రకారం టీ20 మ్యాచ్‌లు రాత్రి 7గం.లకు, వన్డే మ్యాచ్‌లు మధ్యాహ్నం 1.30గం.లకు ప్రారంభమవుతాయి. 2017లో భారత్‌లో చివరిసారి ఆసీస్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ ద్వైపాక్షిక సిరీస్‌లో ఐదు వన్డేల సిరీస్‌తో పాటు, మూడు టీ20ల సిరీస్ జరిగింది. ఐదు వన్డేల సిరీస్‌ను భారత్‌తో 4-1తో గెలవగా, టీ20 సిరీస్ 1-1తో సమం అయ్యింది.

షెడ్యూల్ ఇలా...

- ఫిబ్రవరి 24న మొదటి టీ20 మ్యాచ్ బెంగుళూరు వేదికగా జరగనుంది.
- ఫిబ్రవరి 27న రెండవ టీ20 మ్యాచ్ విశాఖపట్నం వేదికగా జరగనుంది.
- మార్చి 2న మొదటి వన్డే మ్యాచ్ హైదరాబాద్‌లో జరగనుంది.
- మార్చి 5న రెండో వన్డే మ్యాచ్ నాగ్‌పూర్ వేదికగా జరగనుంది.
- మార్చి 8న మూడవ వన్డే మ్యాచ్ రాంచీలో జరగనుంది.
- మార్చి 10న నాలుగో వన్డే మ్యాచ్ మొహాలీ వేదికగా జరగనుంది.
- మార్చి 13న చివరి వన్డే ఢిల్లీలో జరగనుంది.

కోహ్లీ ఆటతీరు నాకెంతో ఇష్టం: మెక్‌గ్రాత్



సిడ్నీ: టీమిండియా సారథి విరాట్ కోహ్లీపై ఆసీస్ మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆసీస్‌తో జరిగిన నాలుగో టెస్టు మూడోరోజు ఆటలో భాగంగా టీమిండియా ఆటగాళ్లు మెక్‌గ్రాత్ ఫౌండేషన్‌కు సహాయం చేసేందుకు గులాబీరంగు గ్లౌజులు, క్యాప్‌లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఈ ఫౌండేషన్‌కు నిధులు సేకరణకు గాను ఆరోజును 'పింక్ డే' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోహ్లీసేన కూడా మద్దతు తెలిపింది. దీంతో కోహ్లీకి మెక్‌గ్రాత్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ...గులాబీ రంగు టోపీలు, గ్లౌజులు ధరించి వచ్చిన విరాట్ కోహ్లీకి, అతడి జట్టుకు ధన్యవాదాలు. మీవల్లే మేం నిర్వహించిన పింక్‌డేకి నిజమైన కళ వచ్చింది. మీరు అద్భుతమైన సందేశాన్నిచ్చారు. కోహ్లీకి ప్రత్యేక ధన్యవాదాలు ఇక ఆట విషయానికొస్తే కోహ్లీ ఆటతీరు నాకెంతో ఇష్టం. అతడు దూకుడుగానే ఉంటాడు. కోహ్లీలో ఎంతో మానవత్వం ఉంది. జట్టును సారథిలా కాకుండా సాటి మనిషిలా నడిపించే వాడే నిజమైన సారథి. కోహ్లీలో అలాంటి ప్రత్యేకతను నేను చూశాను. మైదానంలోనే కాదు బయట కూడా కోహ్లీ వ్యక్తిత్వాన్ని నేను గమనించాను. గొప్పదనానికి కోహ్లీ ప్రతీక. కోహ్లీ మైదానంలో ఎలా ఉంటాడో బయిట కూడా అలాగే ఉంటాడు. నిజానికి అలా ఉండటం చాలా కష్టం. కానీ సారథనేవాడు. అలానే ఉండాలి. నాకు ప్రత్యేకంగా అతనంటే ఎంతో అభిమానం ఉందని చెప్పుకొచ్చాడు.



2 వన్డేల నిషేధం విధించండి

నోరు జారిన పాండ్యా, రాహుల్‌పై సిఓఎ

న్యూఢిల్లీ: బాలీవుడ్ దర్శక-నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన భారత క్రికెటర్లు హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌పై బిసిసిఐ పాలకుల కమిటీ ఛైర్మన్ వినోద్ రాయ్ కఠిన చర్యలకు సిఫారసు చేశారు. ఈ ఇద్దరిపై రెండు వన్డేల నిషేధం విధించాలని ఆయన ప్రతిపాదించారు. అయితే కమిటీలో మరో సభ్యురాలైన డయానా ఎడుల్జీ మాత్రం ఈ అంశాన్ని బిసిసిఐ లీగల్ సెల్‌కు పంపించారు. 'కాఫీ విత్ కరణ్' టాక్‌షోలో హార్థిక్ పాండ్యా చేసిన ఈ వ్యాఖ్యలు మహిళలను కించపరచడమే కాకుండా, భారత సంస్కృతిని దిగజార్చేలా ఉన్నాయంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఇద్దరికీ బిసిసిఐ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై 24గంటల్లో వివరణ ఇవ్వాలని బోర్డు ఆదేశించింది. పాండ్యా క్షమాపణ కూడా చెప్పాడు. అయితే అతని వివరణకు తనకు సంతృప్తినివ్వ లేదని, అందుకే రెండు వన్డేల నిషేధానికి సిఫారసు చేసినట్లు వినోద్ రాయ్ వెల్లడించారు. డయానా కూడా దీనికి ఒకే చెబితే...ఆ ఇద్దరు ఆటగాళ్లను నిషేధిస్తామని ఆయన అన్నారు. ఆఇద్దరినీ 2వన్డేలకు నిషేధించవచ్చో లేదో తెలుసుకోవడానికి డయానా ఈ అంశాన్ని లీగల్‌సెల్‌కు రిఫర్ చేశారు. ఆమె అంగీకారం తర్వాత తుది నిర్ణయం తీసుకుంటాం. నా వరకు పాండ్యా చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఏమాత్రం ఆమోదయోగ్యం కానివి అని వినోద్ రాయ్ వివరించారు. కాగా, పాండ్యా ఇప్పటికే ట్విట్టర్ ద్వారా క్షమాపణ కోరిన సంగతి తెలిసిందే. మరోవైపు కెఎల్ రాహుల్ మాత్రం స్పందించలేదు. అయితే, నెటిజన్ల ఆగ్రహం చూస్తుంటే ఈ వివాదం ఇప్పట్లో సర్దుమణిగేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో సిఓఏ ఈ ఇద్దరిపై తీసుకో వాల్సిన తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌పై రెండు వన్డేల నిషేధం విధించాలని బిసిసిఐ పాలకుల కమిటీ సూచించింది. హార్థిక్ పాండ్యా క్షమాపణలు చెప్పడంపై బిసిసిఐ పాలకుల కమిటీ సభ్యురాలు డయానా ఎడుల్జి స్పందించారు.

ఒక్క బంతికి ఆరు పరుగులు...



ముంబయి: క్రికెట్ చరిత్రలో ఆఖరి బంతికి ఆరు కొట్టి గెలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గతేడాది నిదహాస్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియా బ్యాట్స్‌మెన్ దినేశ్ కార్తీక్ ఆఖరి బంతికి సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్నందించిన సంగతి గుర్తుండే ఉంటుంది. కాగా, రెండు రోజుల క్రితం జరిగిన ఓ క్లబ్ క్రికెట్ మ్యాచ్‌లో ఆఖరి బంతికి సిక్స్ అవసరమైంది. కానీ, సిక్స్ కొట్టకుండానే ఆరు పరుగులు రావడం ఇప్పుడు వార్తల్లో నిలిచింది. వివరాల్లోకి వెళితే...ఆదర్శ్ క్రికెట్ క్లబ్ (మహారాష్ట్ర) నిర్వహించిన క్రికెట్ పోటీల్లో భాగంగా స్థానిక జట్లైన దేశాయ్-జుని డోంబివ్లి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. 76 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దేశాయ్ ఒక్క బంతికి 6 పరుగులు కావాల్సి వచ్చింది. ఇది ఐదు ఓవర్ల మ్యాచ్ కాగా, దేశాయ్ 4.5ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. అయితే, ఒకే బంతికి ఆరు పరుగులు కావాల్సి ఉండటంతో ఇరు జట్ల మధ్య తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలోనే మొదటి బాల్ పడింది. అది కాస్త వైడ్. ఇంకో బంతి పడింది అది కూడా వైడ్....ఇలా ఆరు వైడ్లు పడటంతో ఆఖరు బంతి కూడా ఆడకుండానే ఆరు పరుగులు దేశాయ్ జట్టు ఖాతాలో చేరాయి. మరో బంతి మిగిలుండగానే జుని జట్టుపై దేశాయ్ జట్టు అనూహ్యంగా విజయం సాధించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

అర్సెనల్ వ్యూహాత్మక నిర్ణయం

లోన్స్ మేనేజర్‌గా బెన్ క్నాపర్...



ప్రభాతవార్త క్రీడా ప్రతినిధి: ప్రపంచ అత్యుత్తమ ఫుట్‌బాల్ క్లబ్‌లలో ఒకటైన అర్సెనల్ ఫుట్‌బాల్ క్లబ్ గురించి ఓ ఆసక్తికర వార్త అంతర్జాలంలో హల్‌చల్ చేస్తోంది. తమ క్లబ్‌కు విశ్లేషకుడిగా వ్యవహరిస్తున్న బెన్ క్యాపర్‌కు లోన్స్ మేనేజర్' పగ్గాలను అప్పగించే యోచనలో అర్సెనల్ క్లబ్ యాజమాన్యం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. క్రీడా విశ్లేషకుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న క్నాపర్ 2010లో అర్సెనల్ ఫుట్‌బాల్ క్లబ్‌లో అనలిస్ట్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ ఇంగ్లీష్‌మెన్ అప్పటి నుంచి ఇప్పటివరకు క్లబ్ మేనేజర్ రాల్ శాన్లిహై, అకాడమీ చీఫ్ పెర్ మెర్తెసేకర్‌లతో కలిసి ఆటగాళ్ల నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు లోన్‌పై సరైన క్లబ్స్‌ను ఎంపిక చేసుకునే విషయంలో వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఫుట్‌బాల్ లండన్ రిపోర్ట్ చేసిన కథనం ప్రకారం....క్నాపర్ తన కొత్త బాధ్యతలను ఫిబ్రవరి 1, 2019 నుంచి స్వీకరించబోతున్నారు. ఇందుకు సంబంధించిన బదిలీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. ఫుట్‌బాల్ ప్రపంచంలో ఆటగాళ్ల కోసం రూపొందించబడిన లోన్ సిస్టమ్, యువ ఆటగాళ్లకు ఓ వరమనే చెప్పుకోవాలి. ప్రతిభకు పెద్దపీట వేసే ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆటగాళ్లు వివిధ క్లబ్స్ తరుపున కొంతకాలం ఆడుతూ రకరకాల వాతావరణాల్లో తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకునే వీలుంటుంది. ఆటగాళ్ల నైపుణ్యాలను అంచనా వేయడంలో క్నాపర్‌ది అందవేసిన చేయి కావడంతో అతడికే క్లబ్‌లోన్ మేజర్ పగ్గాలను అర్చెనల్ కట్టబెట్టినట్లు స్పష్టంగా తెలుస్తుంది. సహచర ఫుట్‌బాల్ క్లబ్‌లలో ఒకటైన బౌర్నిమౌత్ ఇప్పటికే తమ క్లబ్‌కు లోన్స్ మేనేజర్‌ను నియమించేసుకుంది. మాజీ మిడ్ ఫీల్డర్ అయిన కార్ల్‌ఫ్లెచర్‌కు లోన్ ప్లేయర్-మేనేజర్ పగ్గాలను అప్పగించింది. ఇదే సమయంలో చెల్సియా ఫుట్‌బాల్ క్లబ్, ఇద్దరూ మాజీ ఆటగాళ్లైన టోర్ అంద్రీ ఫ్లో, పాలో ఫెరీరాలను లోన్స్ మేనేజర్ స్థానాన్ని కట్టబెట్టింది. ఈ క్లబ్‌కు చెందిన 39మంది ఆటగాళ్ల లోన్‌పై బయి ఉన్న ంగతి తెలిసిందే. ప్రస్తుతానికి అర్సెనల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన ఏడుగురు ఆటగాళ్లు లోన్‌పై బయిట క్లబ్‌లలో ఆడుతున్నారు. వారిలో ఇంగ్లీష్ అటాకర్ రిచ్ నిల్సన్ (హోపెన్‌హెయిన్), కొలంబియన్ కీపర్ డేవిడ్ ఓస్పినా (నపోలి), నైజీరియన్ మిడ్ ఫీల్డర్ కిల్చి న్వకాలి (పోర్టో బి), ఇంగ్లీష్ డిఫెండర్ కాలమ్ ఛాంబర్స్ (ఫుల్హాం), 24 సంవత్సరాల యువ కీపర్ మాట్ మకే (ప్లెమౌత్), జపాన్ స్ట్రైకర్ టకుమాలు ఉన్నాడు. వీరిని కొత్త లోన్ మేనేజర్ అయిన క్నాపర్ పర్యవేక్షించనున్నారు. దీంతో పాటు అకాడమీ నుంచి లోన్‌పై బయిటకు వెళ్లే ఆటగాళ్లపై దృష్టిసారిస్తారు. అర్సెనల్ ఫుట్‌బాల్ క్లబ్ ఈలోన్ సిస్టమ్‌తో మిక్సడ్ ఫలితాలను సొంతం చేసుకుంటోంది. ఈ ప్రయోగాత్మక విధానం ద్వారా హెక్టర్ బెలిరిన్, ఫ్రాన్సిస్ కోక్యులిన్ వంటి ఆటగాళ్లు మొదటి టీమ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. క్నాపర్‌ను లోన్స్ మేనేజర్‌గా నియమించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలను రాబట్టవచ్చని అర్సెనల్ క్లబ్ భావిస్తోంది.

లయన్ కోసమే సిద్ధమయ్యా: మయాంక్



సిడ్నీ: ఇటీవల ఆస్ట్రేలయాతో ముగిసిన టెస్టు సిరీస్ ద్వారా ఈ ఫార్మట్‌లో అరంగేట్రం చేసిన టీమిండియా ఓపెనర్ మయాంక్ అగర్వాల్ తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న సంగతి తెలిసిందే. మెల్‌బోర్న్‌లో జరిగిన మూడో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి (76, 42) 118 పరుగులు చేసి విదేశీ గడ్డపై అరంగేట్రం మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత్ ఆటగాడిగా నిలిచిన మయాంక్...నాల్గో టెస్టులోనూ ఆకట్టుకున్నాడు. ఆసీస్‌తో చివరిదైన నాల్గో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మయాంక్ అగర్వాల్ (112 బంతుల్లో 7ఫోర్లు, 2సిక్సర్లతో 77పరుగులు) చక్కటి ఆరంబాన్ని అందించాడు. ఫలితంగా తొలి మూడు ఇన్నింగ్స్‌ల్లో రెండు అర్థ శతకాలు సాధించిన మూడో భారత ఓపెనర్‌గా నిలిచాడు. ఓపెనర్ పృథ్వీషా గాయం కారణంగా టెస్టు సిరీస్‌కు దూరం కావడంతో మయాంక్‌ను అదృష్టం వరించింది. అయితే ఆసీస్ స్పిన్నర్ లయన్ కోసం ప్రత్యేకంగా సిద్ధమైన విషయాన్ని మయాంక్ తాజాగా స్పష్టం చేశాడు. తొలి రెండు టెస్టుల్లో 16వికెట్లు సాధించి మంచి ఊపు మీదున్న లయన్ అడ్డుకోవడంపైనే ఎక్కువ దృష్టి సారించినట్లు పేర్కొన్నాడు. మెల్‌బోర్న్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో కోచ్ రవిశాస్త్రి సర్ నావద్దకు వచ్చారు. నా అరంగేట్రంపై ఒక స్పష్టత ఇచ్చారు శాస్త్రి సర్. ఆ సమయంలో నేను కాస్త ఆందోళనకు లోనయ్యా. ఆ సీన్‌ను వాస్తవంలో తలుచుకుంటే ఏదో తెలియని ఫీలింగ్...ఒకవైపు ఆనందం...మరొకవైపు కాస్త భయం. ఆసమయంలో నేను లయన్ కోసం ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించుకోవాలనుకున్నా. బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ సర్, కెఎల్ రాహుల్‌లు లయన్ బౌలింగ్‌ను ఎలా ఆడాలనే దానిపై చర్చిస్తున్నారు. అందులో నేను భాగస్వామ్యం అయ్యా. మేమంతా లయన్ బంతిని సంధించే విధానంపై సుదీర్ఘంగా చర్చించా. ప్రాక్టీస్ సెషన్‌లో అదే పనిగా లయన్‌ను ఎదుర్కోవడంపై చెక్ చేసుకున్నా. అదే ప్రణాళికను మ్యాచ్‌లో కూడా అవలంబించి సక్సెక్ అయ్యా. ఒక స్టార్ స్పిన్నర్‌ను కచ్చితమైన ఎదుర్కొని విజయవంతం కావడం చాలా సంతోషం అనిపించిందని మయాంక్ అగర్వాల్ తెలిపాడు.




ప్రపంచకప్ జట్టుపై స్పష్టత: రోహిత్

న్యూఢిల్లీ: ఇంగ్లాండ్ వేదికగా ఈ ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో ఆడనున్న జట్టుపై ఇప్పటికే స్పష్టత వచే్చసిందని భారత ఓపెనర్ రోహిత్ శర్మ వెల్లడించాడు. ఆస్ట్రేలియాతో శనివారం నుంచి మూడు వన్డేల సిరీస్ మొదలు కానుండగా... గురువారం మీడియాతో వైస్ కెప్టెన్ హోదాలో రోహిత్ మాట్లాడాడు. మే చివరి వారంలో ప్రపంచకప్ ఆరంభం కానుండగా....అప్పటిలోపు భారత జట్టు ఆస్ట్రేలియాతో మూడు వన్డేలు, న్యూజిలాండ్‌తో ఐదు వన్డేలు, మూడు టీ20లు, మళ్లీ ఫిబ్రవరి 24 నుంచి మార్చి 13వరకు భారత్ గడ్డపై రెండు టీ20లు, ఐదు వన్డేలను ఆడనుంది. ఈ నేపథ్యంలో ప్రపంచకప్ జట్టుపై పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చేస్తుందన్న రోహిత్...పేలవ ఫామ్ కారణంగా ఆటగాళ్లు చోటు కోల్పోయే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు. ప్రపంచకప్‌లోపు భారత జట్టు 13 వన్డేలు ఆడనుంది. ఈ మ్యాచుల్లో ఆడే జట్టే కొంచెం అటూ ఇటుగా ప్రపంచకప్‌లో ఆడే అవకాశం ఉంటుంది. గత ఏడాదికాలంగా భారత జట్టు చాలా మ్యాచ్‌లు ఆడింది. కాబట్టి...గాయాల బెడద మామూలే.

భారత్‌తో వన్డే సిరీస్‌కు 1980నాటి జెర్సీలతో ఆస్ట్రేలియా...



సిడ్నీ: శనివారం నుంచి భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంబం కానుంది. ఈ వన్డే సిరీస్‌లో ఆతిథ్య జట్టు పాత కాలపు జెర్సీలతో బరిలోకి దిగనుంది. సిడ్నీలో జరగనున్న తొలి వన్డేలో 1986లో అప్పటి అలెన్ బోర్డర్ జట్టు వేసుకున్న గ్రీన్, గోల్డ్ రంగుల జెర్సీలతో ఆస్ట్రేలియా జట్టు కనిపించనుంది. అలెన్ బోర్డర్ జట్టు గ్రీన్, గోల్డ్ రంగుల జెర్సీ వేసుకున్న సమయంలో, ప్రస్తుత జట్టులో ఉన్న ఆసీస్ బౌలర్ పీటర్ సిడ్జిల్ వయసు ఏడాది మా త్రమేనని క్రికెట్ ఆస్ట్రేలియా ఈ సందర్భంగా గుర్తు చేసింది. ఈ వేసవి కాలంలో రెట్రో కిట్స్‌తో బరిలోకి దిగడం కోసం తానెంతో ఆతృతగా ఉన్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పీటర్ సిడ్డిల్ అన్నాడు. ఇలా ఒకనాటి జెర్సీలతో తాము ఇండియాతో సిరీస్ ఆడబోతున్నామని తెలిసి ఎంతో ఉత్సాహంగా అనిపించిందని, ఎప్పుడెప్పుడు ఆ జెర్సీలు వేసుకోవాలా అని జట్టులోని మిగతా సభ్యులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పీటర్ సిడ్డిల్ చెప్పడం విశేషం. కాగా, పీటర్ సిడ్డిల్ ఆస్ట్రేలియా తరుపున చివరగా 2010లో వన్డే మా ్యచ్ ఆడాడు.అయితే, ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తుండటంతో ఆసీస్ సెలెక్టర్లు టీమిండియాతో మూడు వన్డేల సిరీస్ కోసం పీటల్ సిడ్డిల్‌ను ఎంపిక చేశారు. జనవరి 12న సిడ్నీలో ఇండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి వన్డే జరగనుంది. ఆ తర్వాత అడిలైడ్‌లో రెండో వన్డే, మెల్‌బోర్న్‌లో మూడో వన్డే జరగనుంది.



ఆసీస్‌కు ఎదురుదెబ్బ...

తొలి వన్డేకు మిచెల్ మార్ష్ దూరం

సిడ్నీ: భారత్‌లో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌లో తలపడే ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. శనివారం సిడ్నీ వేదికగా జరిగే తొలి వన్డేకు ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ దూరమయ్యాడు. జీర్ణాశయ సంబందిత రోగంతో బాధపడుతున్న మార్ష్ కొన్ని రోజులుగా ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. దాంతో మిచెల్ మార్ష్ తొలి వన్డేలో పాల్గొనడం లేదని ఆసీస్ కోచ్ జస్టిస్ లాంగర్ తెలిపాడు. మిగతా రెండు వన్డేలకు మార్ష్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నాడు. మిచెల్ మార్ష్ తేరుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున అతని స్థానంలో ఆస్టాన్ టర్నర్‌ను జట్టులోకి తీసుకున్నట్లు వెల్లడించాడు. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ అయిన టర్నర్...పార్ట్ టైమ్ ఆఫ్ స్పిన్నర్ కావడంతో అతన్ని ఎంపిక చేసినట్లు కోచ్ తెలిపాడు. మరొకవైపు ఆస్టన్ వికెట్ల మధ్య పరుగెత్తడంతో అథ్లెట్‌కు తలపిస్తాడన్నాడు. బిగ్‌బాష్ లీగ్ (బిబిఎల్)లో ఆస్టన్ టర్నర్ పెర్త్ స్కూర్చర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

క్యాచ్ మిస్...రక్తసిక్తమైన ఫీల్డర్ ముఖం...



న్యూఢిల్లీ: ఐపిఎల్ తరహాలో ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో గురువారం ఫీల్డర్ బెన్ కటింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. బ్రిస్బేన్ హీట్ జట్టు తరుపున మ్యాచ్ ఆడుతున్న బెన్ కటింగ్ క్యాచ్ అందుకోవడంలో తడబడగా...బంతి వేగంగా వచ్చి అతని ముఖంపై పడింది. దీంతో...ముక్కుకి తీవ్రగాయమవగా...పెద్ద ఎత్తున వచ్చిన రక్తంతో అతని ముఖం తడిసిపోయింది. అయితే...చికిత్స అనంతరం మళ్లీ బెన్ కటింగ్ ఫీల్డింగ్ కోసం మైదానంలోకి రావడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కి ఆడుతూ బెన్ కటింగ్ వెలుగులోకి వచ్చాడు. ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు డెత్ ఓవర్లలో అతను కొట్టిన భారీ సిక్సర్లు 2016లో హైదరాబాద్ జట్టు టైటిల్ గెలవడంతో క్రియాశీలకంగా పనిచేశాయి. తాజాగా బిగ్‌బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్‌కి ఆడుతున్న ఈ ఆల్‌రౌండర్...గురువారం మెల్‌బోర్న్ రేనిగేడ్స్‌పై మ్యాచ్ ఆడుతూ గాయపడ్డాడు. 145పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా రెనిగేడ్స్ టీమ్...ఆరంభం నుంచే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఓపెనర్ మార్కస్ హారిస్ తొలి ఓవర్‌లోనే సిక్స్ కొట్టేందుకు ట్రై చేశాడు. కానీ...బ్యాట్ ఎడ్జ్ తాకిన బంతి కవర్స్‌లో గాల్లోకి లేచింది. సాధారణంగా చాలా ఎత్తుగా వెళ్లిన బంతుల్ని సైతం అలవకోగా పట్టడంలో కటింగ్‌కి మంచి పేరుంది. కానీ...గురువారం తడబడి గాయపడ్డాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.